11-07Pg1exHMNWJQE.qxd:11-07Pg1exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
11-7-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 160 పేజీలు: 12 వెల: 6.50

బీహార్ ఓటరు జాబితా సవరణకు సుప్రీం ఓకే

బ్రెజిల్ సహా 8 దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు

9లో

## నాణ్యమైన విద్య

### విప్లవాత్మక మార్పులతో

### కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులు

### టీచర్లతోపాటు తల్లిదండ్రులకూ కీలకపాత్ర

### గురుపూర్ణిమ సందర్భంగా 61 వేల స్కూళ్లలో పేరెంట్, టీచర్ మీట్

### కొత్తచెరువులో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ. 2 కోట్లు: సిఎం చంద్రబాబు



గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. చిత్రంలో మంత్రి లోకేష్

**శ్రీ సత్య సాయి జిల్లా, జులై 10, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత ఆధునిక కాలానికి అనుగుణంగా విప్లవాత్మకమైన మార్పులతో నాణ్యమైన విద్యను అందించడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలాలను తీర్చి దిద్దుతామన్నారు. గురుపౌర్ణమి రోజున రాష్ట్ర వ్యాప్తంగా 61 వేల పాఠశాలల్లో 2.28 కోట్ల మందితో ఈ సమావేశం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలలు ఆధునిక దేవాలయాలని, జ్ఞానాన్ని అందించే పుణ్యక్షేత్రాలనీ >>2

## విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి



సిద్దూ రూపొందించిన మోటారు సైకిల్ తొక్కుతున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

### తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలి: డిప్యూటీ సిఎం పవన్

### సిద్దూ సైకిల్ తొక్కిన ఉపముఖ్యమంత్రి

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వృద్ధిచేయడం తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో సాధ్యమగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెగా పిటిఎం 2.0 పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశాల సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఆ మేరకు ఆయన కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పిల్లలను బడికి పంపడంతో తల్లిదండ్రుల బాధ్యత ఆగిపోదన్నారు. వారి అధ్యయనం, నడవడిక ఇతరంశాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనతో పాటు, వారి వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించాలన్నారు. విద్యా ర్థుల తల్లిదండ్రులు., ఉపాధ్యాయులు ఈ అంశాలపై చర్చించాలన్నారు. తద్వారా విద్యార్థి ఆసక్తిని గుర్తించి ఆ దిశలో ప్రోత్సహించవచ్చు నన్నారు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణం దిశలో ఆసక్తి పెంచాలన్నారు. ప్రతి విద్యార్థిలో క్రియేటివిటీ ఉంటుంది. అది గుర్తించి వారికి అండగా నిలవాలన్నారు.

**బ్యాటరీ సైకిల్‌ను రూపొందించిన సిద్ధూని అభినందించి, రూ.లక్ష ప్రోత్సాహకం అందజేత**

అతి తక్కువ ఖర్చుత బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం >>2

## జనగణనకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. 2027 మార్చి 1 నుంచి ఎపి వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు ఈరోజు (గురువారం) జిఎడి ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్. రావత్ ఆదేశాలు జారీచేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఎపి వ్యాప్తంగాకూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.

## జగన్ పర్యటన షరతుల ఉల్లంఘనపై 3 కేసులు

**చిత్తూరు, జులై 10 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో మామిడి రైతులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంలో పోలీసులు విధించిన షరతులను ఉల్లంఘించడంతో బంగారుపాళ్యం పోలీసులు గురువారం మూడు కేసులు నమోదు చేశారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వచ్చి మామిడి రైతులను పరామర్శించడానికి ప్రభుత్వం మొదట అనుమతి ఇవ్వలేదు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకపోవడంతో వైఎస్ జగన్ నేరుగా రోడ్డు మార్గంలో బంగారు పాళ్యం రావడానికి సిద్ధం కావడంతో చివరి నిముషంలో జిల్లా అధికార యంత్రాంగం బంగారు పాళ్యం మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో అనుమతి ఇచ్చారు. అలాగే వైఎస్ జగన్ బంగారుపాళ్యం కొత్తపల్లిలో హెలిప్యాడ్‌లో దిగినపుడు కేవలం 30మంది వైఎస్సార్సీ నాయకులు మాత్రమే హాజరై >>2

## రజత్ భార్గవ్‌కు సిట్ నోటీసులు

### మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ, జులై10, ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసు కీలక మలుపు తిరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి రజత్ భార్గవకి సిట్ అధికారులు నోటీసు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు విజయవాడ లోని సిట్ కార్యాలయానికి విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి వైకాపా మద్యం ముఠా ముడుపులు కొల్లగొట్టేందుకు వీలుగా అడ్డగోలు విధాన నిర్ణయాలు తీసుకొని, ఉత్తర్వులు ఇచ్చి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని రజత్ భార్గవ్‌పై అభియోగాలున్నాయి. 'అప్పటి వైఎస్సార్సీ ఎంపీ వి. విజయసాయి రెడ్డి సిఫార్సుల మేరకు ఎపి స్టేట్ బేవరేజెస్ కార్పొరే >>2

## కరవు నివారణకు శాశ్వత చర్యలు

### వచ్చే పదేళ్లకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయండి

### వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### కేంద్రంనుంచి పూర్తి సహకారం: కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్




సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చిత్రంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**పుట్టపర్తి, జులై 10 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులకు ఎక్కడ ఎలాంటి లోపాలు ఉన్నాయనేది క్షుణ్ణంగా తెలుసని, వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎలా అధిగమించవచ్చు అనేది కార్యాచరణ ప్రణాళిక తయారు చేసి కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో కరువుకు శాశ్వత పరిష్కారం ఏ విధంగా తీసుకురావచ్చు అనేదానిపై దృష్టి పెట్టాలని కేంద్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి పట్టణం, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో దక్షిణ ఆంధ్ర ప్రదేశ్‌లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పొలాల్లో రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగిన ముఖాముఖి సమావేశంలో కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రితోపాటు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూలు జాయింట్ కలెక్టర్ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశంఅన్నారు. వ్యవసాయ అనుబంధరంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచన చేయాలని, అలాగే కేంద్రంతో కూడా కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది ఆలోచించాలన్నారు. అధికారులు ఆయా జిల్లాల యంత్రాంగంతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. తమ ఆధ్వర్యంలో రూరల్ డెవలప్‌మెంట్, ఎన్ఆర్ఇజిఎస్, వాటర్ షెడ్, తదితర వాటి కింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చు, ఇతర శాఖలకు సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తాము అందించడం జరుగుతుందన్నారు. ఇప్పుడు ఏం చేయాలి, రేపు, భవిష్యత్తులో ఏం చేయాలి, వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనేదానిపై కార్యచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు.

ఈ విషయం అధికారులు అంతా కలిసికట్టుగా కూర్చుని తగిన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఏమైనా ఆలోచనలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ మోడల్ తయారుచేసి కరువు నివారణకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర >>2

## మళ్లీ విచారణకు హాజరుకండి

### విజయసాయికి సిట్ నోటీసులు

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపులో కేసులో మరోసారి విచారణకు రావాలని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి సిట్ అధికారులు 179 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ ప్రకారం నోటీసులు జారీ చేశారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10గంటలకు విజయవాడ సిపి రెండవ అంతస్తులో ఉన్న సిట్ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రాజ్ కెసిరెడ్డిని అరెస్ట్ చేసినతర్వాత ఈకేసులో విజయసాయి రెడ్డినికూడా ఎఫ్ఐఆర్‌లో నిందితు డిగా సిట్ చేర్చింది. గతంలో కాకినాడ పోర్టు వాటాల కేసులో సిఐడి విచారణకు హాజరైన సమయంలో మొదటిసారి మద్యం ముడుపుల కుంభకోణంపై నోరు విప్పారు. కుంభకోణం కీలక పాత్రధారి, సూత్రధారి, కర్త, కర్మ, క్రియ కెసిరెడ్డి రాజశేఖరరెడ్డి అని మీడియా ముందు బహిరంగంగా విజయసాయి రెడ్డిచెప్పారు. మద్యం నూతన పాలసీకి సంబంధించి మొదటి సమావేశం హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలోని తన నివాసంలో, రెండవ సమావేశం తాడేపల్లి లోని తన నివాసంలో జరిగిందని విజయసాయి రెడ్డి మీడియాకుతెలిపారు. అప్పటికి విజయ సాయిరెడ్డిని కేసులో నిందితుడిగా చేర్చలేదు. ప్రస్తుతం విజయసాయిరెడ్డిని రెండోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసు లివ్వటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ధాన్యం బకాయిలు రూ. 659.39 కోట్లు జమ



గురువారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల

### 100% సొమ్మును రైతు ఖాతాల్లో జమచేశాం

### నాడు మనిషిని తొక్కించారు.. నేడు మామిడి కాయలు తొక్కించారు

### రైతు పక్షాన ప్రశ్నించే మనస్తత్వం ఉంటే చర్చకు రండి : మంత్రి నాదెండ్ల

**గుంటూరు, ప్రభాతవార్త ప్రతినిధి, జులై 10:** రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఖరీఫ్, రబీ 2024-25 సీజన్లో 2,01,934 రైతుల వద్ద నుండి 4575. 32కోట్ల విలువగల 19,84,098 మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనుగోలు చేయటమైందని రాష్ట్ర పౌర సరఫరాల మంత్రినాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తెనాలిలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా ధాన్యము కొనుగోలు చేసిన 24గంటల నుంచి 48గంటలలోపే నగదు రైతుల యొక్క ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు బకాయిలనిమిత్తం ది.10-07-2025న రూ.659.39 కోట్లరూపాయలను30,403 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో మొదటిసారి 2024-2025 మొత్తము ఇప్పటివరకు 4575.32 కోట్ల రూపాయలను 2,01,934 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. 100 శాతం సొమ్మును రైతుల ఖాతాలలో జమ చేశామన్నారు. గడిచిన రబీకాలంలో 2021-22 లో 2,29,248 రైతుల నుంచి 26,23,535 కోట్ల రూపాయల విలువ గల 5,099.62 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడంజరిగిందని చెబుతూ, రబీ 2022-23 కాలంలో 1,58,784 రైతుల నుంచి 2,884.04 కోట్ల రూపాయల విలువ గల 14,12,881 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగింది. రబీ 2023-24లో1,32,859 రైతులనుంచి 2,763. 86 కోట్ల రూపాయలు విలువగల 12,64,845 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ఖరీఫ్ సీజన్లో 2024-25: 5,65, 662 మంది రైతుల నుండి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల వరిని సేకరించారు, దీనివిలువ రూ.8282. 27 కోట్లు.24 గంటలనుంచి 48 గంటల్లోపు 5,65,662 మందిరైతులకు మొత్తం రూ.8282. 27 కోట్లు రూపాయలు చెల్లించడం జరిగింది. మొత్తం 24.31 లక్షల మెట్రిక్ టన్నుల బియ్య మును స్వీకరించడం జరిగిందని మంత్రి నాదెండ్ల స్పష్టం చేశారు.

**రైతు పక్షాన నిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే...చర్చకు రండి:** ఒక పార్టీ అధినేత చిల్లర మనస్తత్వంతో గతంలో మనిషిని తొక్కించారని, చిత్తూరు జిల్లా పర్యటనలో ఐదు ట్రాక్టర్లతో రెడీ చేసుకున్న పంటను దొంగ చాటుగా తీసుకువచ్చి రోడ్డుపై మామిడి కాయలు పోసి కేవలం ఫోటోలు కోసం వీడియోలు కోసం రైతు పండించిన పంటను ట్రాక్టర్లతో తొక్కేయడం దుర్మార్గం అన్నారు. రాజకీయాల్లో ప్రశ్నించే మనస్తత్వంఉంటే, రైతుపక్షాననిజాయితీగా ప్రశ్నించే తత్వం ఉంటే చర్చకురండి అని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోశాంతిభద్రతల విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు.

## దేశానికే ఆదర్శంగా శ్రీకాకుళం

### ప్రజలు జిల్లానుంచి వలసపోకుండా చర్యలు



గురువారం గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి రామ్మోహన్ నాయుడు

### అభివృద్ధి కార్యక్రమాల కోసం పెట్టుబడిదారులు ముందుకు రావాలి

### మెగా పేరెంట్, టీచర్‌డే సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, జులై 10 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లాను దేశానికే, ప్రపంచానికే ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. వలసల జిల్లాగా పేరుపడ్డ శ్రీకాకుళం నుంచి ఇకపై ఎవరూ బయటకు వెళ్లకుండా ఇక్కడే పని చేసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం గార జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ టీచర్ డే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనసందర్భంగా ఆయన ఈవ్యాఖ్యలు చేశారు. 'శ్రీకాకుళంజిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. పెట్టుబడిదారులు ఆనందంగా ముందుకు రావాలంటే మన దగ్గర నైపుణ్యం ఉన్న మానవ వనరులు అవసరం. పెద్ద అవకాశాలను దక్కించుకోవాలంటే ఉన్నత చదువులు అవసరం' అని రామ్మోహన్ నాయుడు అన్నారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలున్నా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

**నాన్న చదువుకున్న బడికి రావడం ఆనందం:** 'మా నాన్న, స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు ఇదే పాఠశాలలో చదువుకున్నారు. నేను ఇక్కడికి రావడానికి ఇదే ప్రధాన కారణం' అని రామ్మోహన్ నాయుడు భావోద్వేగంగా చెప్పారు. విద్యార్థుల అభ్యున్నతికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన >>2

## నిండుకుండలా 'తుంగభద్ర'

### ఎగువ కాలువకు నీటి విడుదల



**అనంతపురం, జులై 10(ప్రభాత వార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు తుంగభద్ర జలాశయం నిండుకుండలా ఉంది. జలాశయంలో 105 టిఎంసిల నీటి నిల్వగాను ఇప్పటికే 75.93 టిఎంసిల నీరు ఉంది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు వస్తున్నాడంతో తుంగభద్ర జలాశయంలోకి తుంగ, భద్ర ఉపనదుల నుంచి మీరు ఎక్కువగా వస్తోంది. గురువారం రోజు తుంగభద్ర జలాశయంలోకి 46,955 క్యూసెక్కుల నీరు వస్తుండగా అంతే నీటిని అంటే 45,500 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇందులో భాగంగా తుంగభద్ర జలాశయం నుంచి ఎగువ కాలువ (హెచ్చెల్సీ)కి నీటిని తుంగభద్ర బోర్డు అధికారులు గురువారం విడుదల చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అధికారులు నీటిని విడుదల చేశారు. తుంగభద్ర బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి, ఎస్ఇ నారాయణ నాయక్, హెచ్చెల్సీ ఇఇ చంద్రశేఖర్ డ్యాంలో స్విచ్ ఆన్ చేసి తుంగభద్ర ఎగువ >>2



గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం సమావేశంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

# నాణ్యమైన విద్య

>> పాఠశాలను రక్షించుకునే బాధ్యత మనందరిదీ అన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో ఉపాధ్యాయులే కాదు తల్లితండ్రులు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి పిల్లవాడికి తల్లి మొదటి గురువు అని ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్‌ను తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద పూర్తిచేసేలా బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని మెరుగైన సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. ఎవరైనా గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలను ప్రోత్సహించినా, తమ పొలాల్లో గంజాయి సాగు చేసిన వారి ఆస్తులను జప్తు చేస్తానని హెచ్చరించారు. వారికి ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించకుండా రద్దు పరుస్తానని హెచ్చరించారు. తాను ఆడబిడ్డల పక్షపాతినని వారి సంక్షేమం కోసం డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసింది తనని గుర్తు చేశారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని భవిష్యత్తులో కూడా వారి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పిల్లల తల్లిదండ్రులు మొత్తం బాధ్యతను ఉపాధ్యాయులపైన నెట్టకుండా ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో వారి విద్యపై ఆరా తీయడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. లోకేష్ పాఠశాలలో ఉన్నప్పుడు పేరెంట్స్ మీటింగ్‌కు నేను ఎప్పుడూ వెళ్లలేకపోయానని, నా సతీమణి భువనేశ్వరి ఏ సమావేశాన్నీ విడిచిపెట్టకుండా వెళ్లి లోకేష్‌ను స్టాండ్ ఫర్డ్ యూనివర్సిటీ వరకూ చదివించటంలో శ్రద్ధ పెట్టారన్నారు. కుటుంబంలో ఉన్న ప్రతీ పిల్లవాడినీ చదివించాలనీ, తల్లిపైన పిల్లలకు గౌరవభక్తులు పెరగాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని ప్రతి ఒక్క విద్యార్థికి వర్తింపజేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నో వేకెన్సీ బోర్డు పెట్టే స్థితికి తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను లోకేష్ ఏరికోరి తీసుకున్నారు. మొదటి దఫా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను 44 వేల పైచిలుకు పాఠశాలల్లో నిర్వహించామనీ, ఈసారి ప్రైవేటు స్కూళ్లలోనూ వీటిని నిర్వహించాలని ఆదేశించామన్నారు. మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0కు 2.28 కోట్ల మంది హాజరయ్యారనీ, గిన్నీస్ రికార్డు సాధించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. తల్లిపేరిట ప్రతీ విద్యార్థి ఒక మొక్క నాటేలా చర్యలుతీసుకున్నాం. వారికి గ్రీన్ పాస్ పోర్టు కూడా ఇచ్చామన్నారు.తల్లితండ్రులు లీప్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలనీ సూచించారు. పాఠశాలల్లోకి రాజకీయాలు రాకూడదన్న ఉద్దేశంతో విద్యార్థులకు ఇచ్చిన కిట్లపై ఎలాంటి వ్యక్తుల ఫోటోలు పెట్టలేదనీ, రూ.980 కోట్లు వీటి కోసం వ్యయం చేయడం జరిగిందన్నారు. తాను చదువుకున్న రోజుల్లో రానుపోను 12 కిలోమీటర్ల మేర నడిచేవాడినని, ప్రస్తుతం అలాంటి దుస్థితి లేదన్నారు. నాణ్యమైన సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నట్లు తెలియజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేలా చాగంటి కోటేశ్వరరావును విద్యాశాఖ సలహాదారుగా నియమించినట్లు తెలియజేశారు. మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం, రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ లాంటి వ్యక్తులు మనకు స్ఫూర్తి కావాలనారు. గతంలో 12 సార్లు డిఎస్సీలు నిర్వహించి 1.66 లక్షల ఉపాధ్యాయులను నియమించామని, గత ప్రభుత్వం ఒక్క డిఎస్సీ కూడా చేపట్టలేదనారు. విద్య వ్యవస్థ కూడా కొంటుపడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక మెగా డిఎస్సీ నిర్వహించి 16,347 మంది ఉపాధ్యాయులను ఆగస్టులోపు నియమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాం. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేలా షైనింగ్ స్టార్స్ అని అవార్డులు ఇస్తున్నామని, షైనింగ్ స్టార్స్ ఉన్న విద్యార్థుల అందరికీ నచ్చిన కాలేజీల్లో చదువుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కొత్తచెరువులో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేస్తానన్నారు. పిల్లల కొరకు ఒక ఎకరం భూమి సంపాదించే కంటే వారిని బాగా చదివిస్తే ఊహించని విధంగా వారి జీవితాల్లో మార్పు వస్తుందనారు.భవిష్యత్ అంతా నాలెడ్జ్ ఎకానమీదే. దానికి అనుగుణంగా మన విద్యార్థులను తీర్చిదిద్దాలనారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని బాగా చదివించాలని వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే.పార్థసారథి, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, విద్య శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశి ధర్, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్న, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం గోపాల్, విద్యార్థిని, విద్యార్థులు వాటి తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యవసాయ క్షేత్రంలో రైతులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్, మంత్రి అచ్చెన్నాయుడు

# కరవు నివారణకు శాశ్వత చర్యలు

>> ప్రభుత్వం కూడా కరువు నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని, కేంద్రం కూడా ఇందుకు సహకారం అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యాన శాఖ పరిధిలో పరిస్థితుల గురించి తెలియజేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు, రాష్ట్ర హార్టికల్చర్ అండ్ సిరికల్చర్ కమిషనర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి, వివిధ పంటల సాగు వివరాలు, ఇరిగేషన్ అంశాల గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల్ఖండ్ రీజియన్ మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని, సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ఇక్కడ జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ సూచించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. "ప్రకృతి వ్యవసాయంలో ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ. ఇది దేశానికి ఆదర్శంగా మారుతుంది" అని మంత్రి గారు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి, తక్కువ భూమిలోనూ అధిక లాభాన్ని సాధించవచ్చుని, దీనివల్ల చిన్న రైతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు.మహిళా సంఘాల సోదరీమణులు ఇప్పుడు స్వయం సమర్థులవుతున్నారు. తాను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన "లాడ్లీ బహనా యోజన'ను గుర్తు చేస్తూ, మహిళల సాధికారతకు నేను ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి, అనంతపురం.. ఉమ్మడి జిల్లాలకు చెందిన 53,746 ఎస్ హెచ్ జి సభ్యులకు రూ.437.09 కోట్ల బ్యాంకు లింకేజ్ చెక్కును అందించారు అంతకు ముందు పెడబల్లి గ్రామంలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన మిశ్రమ పంటను పరిశీలించారు. అలాగే వర్షాభావం వల్ల ఎండిన పంటలపై ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను తిలకించారు. ముందుగా ఎస్ హెచ్ జి మహిళల ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్,భారత ప్రభుత్వ రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ పేర్ని దేవి, రాష్ట్ర సేర్ప్ సీ.ఈ.ఓ వి.కరుణ,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు అగ్రికల్చర్, మార్కెటింగ్, సహకార సంస్థ చైర్మన్ టి. విజయ్ కుమార్,డిఆర్డీఏ పీడి నర్సయ్య, రైతులు, మహిళా సంఘ సభ్యులు, రాయలసీమ జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖను సవాలుగా స్వీకరించా

## మంగళగిరిలో ఓడి గెలిచా..

### డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనం

### విలువలతో కూడిన విద్యకోసమే సలహాదారులుగా చాగంటి

### ప్రతి తరగతికి టీచర్ ఉండేలా చర్యలు: మంత్రి లోకేష్



గురువారం కొత్తచెరువులో జరిగిన మెగా పిటిఎం కార్యక్రమంలో తండ్రి చంద్రబాబుకు పాదాభివందనం చేస్తున్న మంత్రి లోకేష్

**కొత్తచెరువు, జులై 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే తాను అతి క్లిష్టమైన విద్యాశాఖను సవాలుగా ఎంచుకున్నట్లు రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన మెగా పిటిఎం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ, తాను ఎప్పుడూ సవాళ్లను స్వీకరిస్తానని గతంలో ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించినప్పుడు రాష్ట్రంలోనే గత 37 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ విజయం సాధించలేని మంగళగిరి నియోజకవర్గంలో పట్టుబట్టి పోటీ చేశానని తొలిసారి ఓడిపోయినప్పటికీ, రెండవ సారి అత్యధిక మెజారిటీతో గెలుపొంది చూపించానని తెలియజేశారు. ముఖ్యమంత్రి సూచనమేరకు డొక్కా సీతమ్మ పేరుతో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పౌష్టికాహారం కోసం అన్నిప్రభుత్వ పాఠశాలలకు రాగి జావను ఉచితంగా అందిస్తున్న భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్ట్‌ను అభినందించారు. విలువలతో కూడిన విద్య ఎంతో అవసరమని, ఈ విషయం తనకు ముఖ్యమంత్రి చెప్పగానే క్యాబినెట్ ర్యాంకుతో చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారుగా నియమించడం జరిగిందన్నారు. అయితే ప్రభుత్వం నుంచి అందించే ఎటువంటి సౌకర్యాలు తనకు అవసరం లేదని, విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కోటేశ్వరరావు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్య సాధన కోసం ముందుకు సాగాలని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవడం సమంజసం కాదన్నారు. ఫెయిల్యూర్ అనేది మనలో కసి పట్టుదలను పెంచాలి గాని, అధైర్య పడకూడదన్నారు. తాను విద్యాశాఖ మంత్రిగా అద్భుతమైన సంస్కరణలతో విద్యాశాఖలోసమూల మార్పులు చేస్తానన్నారు. విద్యా వ్యవస్థలో రాజకీయాలు వద్దని ఫలితాలపై దృష్టి పెట్టాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు జూనియర్ కళాశాలలో ఒక్కరోజే 2.5 కోట్లమందితో మెగా పిటిఎం నిర్వహించడం ఒక రికార్డు అన్నారు. మన పిల్లల్లో అద్భుతమైన శక్తి ఉందని దారి చూపిస్తే ప్రపంచాన్ని శాసిస్తారన్నారు.

పిల్లలను ప్రయోజకులుగా మార్చే బాధ్యతను తాను తీసుకుంటాన న్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల లోకి పదివేల కోట్లు జమచేశామన్నారు. బ్యాగ్ బరువు తగ్గిం చేందుకు సెమిస్టర్ వారీగా పుస్తకాలను రూపొం దించామని. సమగ్ర అభ్యాసం, విద్యా నైపుణ్యా లను పెంచడమే లక్ష్యంగా చేసుకుని లీప్ (లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) పేరుతో ఆంధ్ర మోడల్ స్కూల్ ఎడ్యుకేషన్‌ను ప్రవేశపెట్టామన్నారు. లక్షమంది ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌తో పాటు నీట్, జెఇఇ శిక్షణను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల వైపు మళ్లకుండా డ్రగ్స్ వద్దు బ్రో పేరుతో పెద్దఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

# సత్యసాయి ట్రస్ట్ సేవలు అమోఘం

## కేంద్రమంత్రి శివరాజ్ సింగ్

**పుట్టపర్తి రూరల్ జులై 10 ప్రభాతవార్త :** సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్‌చేస్తున్న సేవలు అమోఘం అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలో నిర్వహించే గురుపూర్ణిమ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సత్య సాయి మహాసమాధిని దర్శించుకున్నారు. వేడుకలలో భాగంగా ప్రశాంతి భజన బృందం గురువందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జూన్ 15న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన సాయి గాయత్రి జపం గిన్నిస్ బుక్ రికార్డు రావడంతో సత్యసాయి సమాధి చెంత ప్రధానం చేశారు. అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్‌ద్వారాఅందిస్తున్న త్రాగునీరు,విద్య, వైద్యం అమోఘమని పేర్కొన్నారు. గురువుకు అందరు సమానమేనని పేద ధనిక భేదాలు ఉండవు అన్నారు. ప్రశాంతి నిలయం నిస్వార్థమైన సేవకు, శాంతికి ప్రపంచానికే కేంద్ర బిందువు అని కొనియాడారు. సత్యసాయి బాబా లాంటి కారణజన్ములు మనదేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని పేర్కొన్నారు. పుట్టపర్తిని దర్శించడం జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# దేశానికే ఆదర్శంగా శ్రీకాకుళం

>> పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తామని, సౌర వ్యవస్థ, ప్రయోగశాలలు, ఆట స్థలాలను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తు ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే కీలకం. అలాంటి రంగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు లోకేష్ బాబు చాలా ప్రతిష్టాత్మకంగా భావించి విద్యాశాఖ మంత్రి పదవిని తీసుకున్నారు. పిల్లలు బాగుంటే దేశం బాగుంటుంది. వారే భవిష్యత్తుకు పెట్టుబడి. గత పాలకులు మాత్రం పాఠశాల గోడలపై, పిల్లల పుస్తకాలపై, బ్యాగులపై తమ ఫోటోలు ముద్రించుకొని ఆదర్శాలను తుంగలో తొక్కారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. గురుపౌర్ణమి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

**మెగా పేరెంట్ టీచర్ డే భవిష్యత్తుకు బాట:**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్ డే ముఖ్య లక్ష్యం పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే అన్నారు. పిల్లలకి తల్లిదండ్రులు ఇచ్చే అతిపెద్ద ఆస్తి చదువే. మంచి చదువు కంటే పెద్ద ఆస్తి మరేమీ లేదు. ఆర్థిక పరిస్థితి చదువుకు అడ్డంకి కాదు. పి4 మార్గదర్శి లాంటి ఎన్నో స్కీములు ఉన్నాయి. ప్రభుత్వం చదువుకు ప్రోత్సాహం ఇస్తోంది. మంచి నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం ఇస్తున్నాం. చదువు కోసం పుస్తకాలు, బూట్లు ఇస్తున్నామని కలెక్టర్ వివరించారు. తల్లిదండ్రులు పాఠశాల సమావేశాలకు హాజరు కావాల్సిన ఆవశ్యకతను కలెక్టర్ తన స్వంత అనుభవంతో వివరించారు. 'నాకు మూడున్నర ఏళ్ళ పాప ఉంది. ఇంట్లో మాటలు వినదు. తినదు. పేరెంట్ టీచర్ మీటింగ్‌కు వెళ్తే, అక్కడ అన్ని రకాలు తింటుందని, చాలా బాగా చదువుతుందని చెప్పారు. నేను స్కూలుకు పేరెంట్ టీచర్ మీటింగ్ కోసం వెళ్ళడం ద్వారానే తెలుసుకోగలిగాను. ప్రతి తల్లి తండ్రి అలాగే ఇలాంటి సమావేశాలకు హాజరు కావాలి' అని ఆయన కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చిన్నప్పటినుంచే తర్ఫీదు ఇవ్వాలని, సెల్ ఫోన్‌లో పిల్లలు ఏం చేస్తున్నారో చూడగలగాలని, ఫోన్‌కు దూరంగా ఉంచి బయట ఆటలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని సూచించారు.

# సిట్ నోటీసులు

>> షన్ లిమిటెడ్ లోని (ఎపిఎస్‌బిసిఎల్) అత్యంత కీలకమైన ఎంఐఎస్ సెక్షన్‌లో ఏ.అనూష అనే మహిళను డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా రజత్ భార్గవ ప్రత్యేక మెమో దా ్వరా నియమించారు. ఆమె వైకాపా ముఠా ప్రతినిధిగా పనిచేసేవారు. ఎప్పటికప్పుడు మద్యం విక్రయాల డేటాను వాట్సప్ ద్వారా రాజ్ కెసిరెడ్డి(ఎ-1) ముఠాలో కీలక సభ్యుడైన సైప్ అహ్మద్‌కు పంపించేవారు. ఆ సమాచారం ఆధారంగా డిస్టలరీలకు వెళ్ళిన ఆర్డర్ల మొత్తం తెలుసుకొని, ముడుపులు ఎంత వసూలు చేయాలనే దానిపై సైప్ అహ్మద్ లెక్కలేసి రాజ్ కెసిరెడ్డికి పంపించేవారు. ఆయన ముప్పిడి అవినాష్‌రెడ్డి,బూనేటి చాణక్య ద్వారా ముడుపుల సొమ్ము వసూలు చేసి బిగ్‌బాస్‌కు చేర్చేవారు'అని సిట్ ఇప్పటికే దర్యాప్తులో గుర్తించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన కుట్ర,దాని అమలులో రజత్ భార్గవ ప్రమేయంపై సిట్‌కు ఇప్పటికే కొన్ని కీలక ఆధారాలు లభించాయి. అరెస్టైన నిందితుల రిమాండు రిపోర్టుల్లోనూ రజత్ భార్గవ పేరును సిట్ ప్రస్తావించింది.

# ఉల్లంఘనపై 3 కేసులు

>> ఆయనకు స్వాగతం చెప్పాలని, అలాగే బంగారుపాళ్యం మామిడి మార్కెట్ యార్డులో 500 మంది మామిడి రైతులకు మాత్రమే అనుమతి వుంటుందని వీరిని మాత్రమే వైఎస్ జగన్ పరామర్శించాలని పోలీసులు షరతులు విధించారు. వైఎస్ జగన్ బంగారుపాళ్యం మార్కెట్ యార్డు పర్యటన నిర్వాహకులు పోలీసులు జారీ చేసిన నిబంధనలు ఉల్లంఘించారని స్థానిక విఆర్ఓ వెంకటరత్నం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీసులు పర్యటన నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. అలాగే జగన్ పర్యటన సందర్భంగా వైఎస్ జగన్ కాన్వాయ్ ఎదుట బెంగళూరు-చెన్నై జాతీయ రహదారి తిమ్మోజిపల్లి గ్రామ సమీపంలో తుంబపాళ్యం గ్రామానికి చెందిన రైతు దేవేంద్ర ఐదు ట్రాక్టర్ల మామిడి కాయలను రోడ్డుపై పారవేసి ఆ కాయలను ట్రాక్టర్లతో తొక్కించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించారని బంగారుపాళ్యం పోలీసులు దేవేంద్రతో పాటు ఐదు మంది ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేశారు.

# విద్యార్థులలో సృజనాత్మకత పెంచాలి

>> జిల్లాకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి రాజాపు సిద్దూని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్దూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకుని అతన్ని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడారు. సిద్దూ ఆవిష్కరించిన సూకిల్‌ని స్వయంగా నడిపారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్దూ రూపొందించిన గ్రాసరీ గురూవాట్సప్ సర్వీస్ బ్రోచర్‌చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదునుపెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకరం అందించారు. ఆ సైకిల్‌పై సిద్దూని కూర్చోబెట్టుకొని నడిపారు. విజయనగరం జిల్లా జాడవారి కొత్తవలస గ్రామానికి చెందిన సిద్దూ సుదూరంలో ఉన్న కాలేజీకి వెళ్లేందుకు స్వయంగా ఒక ఎలక్ట్రిక్ సైకిల్ తయారు చేశాడు. మూడు గంటల బ్యాటరీ ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్లు ప్రయాణించగల ఈ సైకిల్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇక సిద్దూ రూపొందించిన సైకిల్‌పై అతన్ని ఎక్కించుకుని పవన్ కొద్దిసేపు ఆ సైకిల్‌ను నడిపారు.

**మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న మా కుమారుల్ని రక్షించండి...**

ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ గండబోయిన సూర్యకుమారి అనే మహిళ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌నికలిసి వినతిపత్రం సమర్పించారు. విజయనగరానికి చెందిన ఆమో -మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని వేడుకున్నారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన హామీ ఇచ్చారు.

# 100 యేళ్ల వయసులోనూ నవయువకుడే!

## తన ఆరోగ్యసూత్రాలు వివరించిన మలేసియా మాజీ పిఎం మహతీర్‌మహ్మద్

**సింగపూర్‌సిటీ, జులై 10:** వందేళ్ల వయసులోనూ పూర్తి ఆరోగ్యంతో, స్పష్టమైన ఆలోచనలతో, చురుకుదనంతో కనిపిస్తున్నారు మలేసియాను ఎక్కువ కాలం పాలించిన మాజీ ప్రధాని డాక్టర్ మహతీర్ మహమ్మద్ జులై 10న అంటే గురువారం 100వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ వయసులో కూడా ఆయనలోని జ్ఞాపకశక్తి, వాక్పటిమ ఏమాత్రం తగ్గలేదు. తన సుదీర్ఘ, ఆరోగ్యవంతమైన జీవితం వెనుక ఎలాంటి మాయాజాలం లేదని, కేవలం క్రమశిక్షణతో కూడిన జీవనశైలే కారణమని ఆయన వెల్లడించారు. ది స్ట్రెయిట్స్ టైమ్స్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహతీర్ మహమ్మద్ తన ఆరోగ్య సూత్రాలను పంచుకున్నారు. ఆయన చెప్పిన విషయాలు ఎంతో ఆచరణీయంగా ఉన్నాయి. శరీరాన్ని ఎప్పుడూ చురుకుగా ఉంచాలి. ఖాళీగా కూర్చోవడం ఆరోగ్యానికి హానికరమని ఆయన తెలిపారు. దీనికోసం జిమ్‌లలో కఠినమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేదని, రోజూవారీ పనుల్లో చురుకుగా ఉండటం, నడవడం వంటివి చేస్తే సరిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు.శరీరంతో పాటు మెదడుకు కూడా పదును పెట్టడం చాలా ముఖ్యమని మహతీర్ వివరించారు. మీరు మెదడును ఉపయోగించకపోతే, అది క్రమంగా క్షీణిస్తుంది, విషయాలు మరచిపోవడం మొదలవుతుంది. అందుకే నేను నిరంతరం చదువుతాను, రాస్తాను, ఇతరులతో మాట్లాడతాను, ఉపన్యాసాలు ఇస్తానని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల నుంచి తప్పుకున్నాక కూడా ఆయన ప్రజా జీవితానికి దూరం కాలేదు. నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమవ్వడమే ఆయన మానసిక ఆరోగ్యానికి కారణం.

ఆహారపు అలవాట్ల గురించి మాట్లాడుతూ, మితంగా తినడమే తన సూత్రమని మహతీర్ చెప్పారు. ధూమపానం, మద్యపానం వంటి దురలవాట్లకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉన్నారు. విపరీతమైన డైటింగ్ పద్ధతులను పాటించకుండా, సమతుల్యమైన, సాదాసీదా భోజనాన్ని ఇష్టపడతారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, వాటిని ప్రశాంతంగా ఎదుర్కోవడం కూడా తన ఆరోగ్యానికి దోహదపడిందని ఆయన పరోక్షంగా తెలిపారు.

## వారం - వర్జ్యం

11-07-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
పాడ్యమి రా.2.07
పూర్వాషాఢ ఉ.5.56
వర్జ్యం : మ.2.09-3.48
దు.ఉ.8.19-9.11, 2) 12.40-1.32
రాహుకాలం - ఉ.10.30-12.00

## వారఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై, నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సంఘంలో ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**వృషభం :** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూ లలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారా లలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. సేవా కార్యక్రమాలలో చురుకగా పాల్గొంటారు.

**కర్కాటకం:** భూవివాదాలు పరిష్కారమై నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రయాణాలలో నూతనపరిచయాలు పెరుగుతాయి.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య :** ఎంతో కాలంగా వేధిస్తున్న రుణాల నుండి బయటపడతారు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**వృశ్చికం:** రాజకీయ, పారిశ్రామిక, కళారంగాల వారికి విశేషంగా రాణిస్తుంది.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. సోదరులతో ఏర్పడిన మాటపట్టింపులు కొంతవరకు తీరుతాయి.

**మకరం:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వృత్తి వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**మీనం :** సోదరుల నుండి ముఖ్య విష యాలు అందుకొంటారు. అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరుణాచలాన్ని మించిన సింహాచలం అప్పన్న గిరి ప్రదక్షిణం

## 10 లక్షలకు మించిన భక్తులు



గురువారం సింహాచలం అప్పన్నను దర్శించుకుంటున్న భక్తులు

**సింహాచలం ప్రభాతవార్త జులై 10:** ఆషాడం పౌర్ణమి రోజు స్వామి వారికి నాలుగో విడత చందనం తెల్లవారు జామున సమర్పించారు. వైశాఖ మాసం తృతీయ చందనోత్సవం రోజు తొలి విడత చందన సమర్పణ, వైశాఖమాసం పౌర్ణమి రెండో విడత జ్యేష్ట పౌర్ణమి మూడో విడత ఆషాడపౌర్ణమి నాలుగో విడత మూడు మడుగుల చందనాన్ని సమర్పించారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులు స్వామివారి దర్శనానికి సింహగిరి చేరడంతో సింహగిరి భక్తులతో కిటకిటలాడింది. సుమారుగా 70,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని అంచనా వేశారు.అప్పన్న గిరి ప్రదక్షిణ చేస్తే భూప్రదక్షిణ చేసినంత పుణ్యం ...చూడదానికి మన రెండుకళ్లు సరిపోవు.అడుగులో అడుగేస్తూ.. హరి నామ స్మరణతో. అప్పన్నని కొలుస్తూ... భక్తులకి అలసటంటే తెలియకుండా 32 కిలోమీటర్ల గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. ఉభయ రాష్ట్ర భక్తులు పాల్గొనే అతి పెద్ద ఆలయ ప్రదక్షిణ సింహాద్రి అప్పన్న గిరి ప్రదక్షిణ. 32 కిలోమీటర్ల కొండ చుట్టూ 32 స్వామి వారి నరసింహ క్షేత్రాలనుస్మరిస్తూ నరసింహ స్వామి వారి మూల మంత్ర 32 బీజ అక్షరాలను వల్లిసూ ్త..లక్షల అడుగులో అడుగులు వేస్తూ సంతోషం సరదాలతో మురిసి మెరిసి ఎగసి పడే భక్తుల కోలాహలంతో కలసి కదులుతూ ఒక రాత్రంతా ప్రకృతితో మమేకమై చీకటిలోచేసే ఆత్మ పరిశీలనా ప్రయాణం ఈ ఆధ్యాత్మిక గిరి ప్రదక్షిణం. ఈ వేడుకకు సింహాచలం.దేవస్థానం ఇఒ త్రినాథ్ రావు స్వీయ నేతృత్వంలో.. ఈ సంవత్సరం అధిక సంఖ్యలో భక్తులు సుమారుగా 12 లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.

# నిండుకుండలా 'తుంగభద్ర'

>> కాలువ (హెచ్చెల్సీ)కి నీరు విడుదల చేశారు. అంతక ముందు బోర్డు అధికారులు డ్యాంపై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాంప్రదాయంగా వాయానం వదిలారు. అనంతరం బోర్డు సెక్రెటరీ ఓ.ఆర్.కే రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర ఎగువ కాలువకు తొలిత 100 క్యూసెక్కుల నీరు వదిలి తరువాత ప్రతి రెండు గంటలొకసారి నీరు విడుదల పెంచుతామని తెలిపారు. కాలువలో 500 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్లు తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక కోటా రెండు కలిపి కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఖరీఫ్ పంటల సాగుకు ఈ నెల 10 తేదీ నుంచి నవంబర్ 30 వరకూ దాదాపు 1,300 క్యూసెక్కులు వదులుతున్నట్లు తెలిపారు. తుంగభద్ర జలాశయంకు ఎన్నడులేని విధంగా జూలై మొదటి వారంలోనే డ్యాంలో నీరు పూర్తిస్థాయిలో నదికి నీటిని విడుదల చేశామన్నారు. తుంగభద్ర జలాశయం గరిష్ట నీటి నిల్వ సామర్థం 100 టిఎంసిల కాగా ప్రస్తుతం 80 టిఎంసిలకు కుదించిన్నట్లు తెలిపారు. ప్రస్తుతం డ్యాం పై భాగంలో వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో ఇన్ఫ్లో గణనీయంగా డ్యాంలోకి వస్తుందని తెలిపారు. రైతులు పంటలు సాగు విషయంలో నీరు వృథా చేయకుండా వాడుకోవాలని చెప్పారు. 12వ తేదీ సాయంత్రం 6 గంటకల్లా ఆంధ్ర సరిహద్దులోని 105 కిలోమీటర్లు తుంగభద్ర జలాలు చేరుతాయని అధికారులు తెలిపారు. నీరు విడుదల పూజా కార్యక్రమంలో టిబి డ్యాం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

11-07Pg3exHMNWJQER.qxd:11-07Pg3exHMNWJQER.qxd 01/01/01 7:57 AM Page 1



# ఉద్యాన ఉత్పత్తుల్లో ఎపి నం1:గవర్నర్ నజీర్


ప్రసంగిస్తున్న గవర్నర్

**గన్నవరం, జులై 10, ప్రభాతవార్త :** గత కొన్ని దశాబ్దాలుగా మన రాష్ట్రం ఉద్యాన ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతిని సాధించిందని, 15.9లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 275.13 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలోనే ఐదవస్థానంలో నిలిచిందని రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యన విశ్వ విద్యాలయం 6వస్నాతకోత్సవ కార్యక్రమాన్ని కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో గురువారం ఉదయం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్‌హోదాలో గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరై బ్యాచిలర్ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్, పిహెచ్‌డి పూర్తిచేసిన విద్యార్ధులకు పట్టాలు ప్రధానం చేసారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్ధులకు బంగారు పతకాలు, ప్రశంసాపత్రాలను గవర్నర్ చేతుల మీదుగా బహుకరించారు. ఈసందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఉద్యానపంటల పాత్ర ప్రముఖంగా ఉందన్నారు. ఉద్యాన పంటల సాగులో నూతన పద్ధతులు పాటించటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఈదిశగా శాస్త్ర వేత్తలు కృషిచేయాలని సూచించారు. పోషకాహారకొరతను నివారించటంతోపాటు రైతుల ఆదాయాన్ని పెంచటంలో ఉద్యానరంగం కీలక పాత్రపోషిస్తుందని అభిప్రాయపడ్డారు. 2024 జిడిపిలో వ్యవసాయ అనుబంధరంగాలు దాదాపు 16శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపారు. వ్యవసాయం కేవలం జీవనోపాధి కాదు అది జీవన విధానం అన్న హరిత విప్లవ పితామహుడు స్వామినాధన్ మాటలను ఈసందర్భంగా ఊటంకించారు. మిరప, కోకో, ఆయిల్‌పామ్, బొప్పాయి, జీడిపప్పు, నారింజ, టమోట, అరటి వంటి అనేక పంటల ఉత్పత్తి, ఉత్పాదకతకు మార్గదర్శకంగా దేశంలోనే ప్రధాన ఉద్యాన కేంద్రంగా మన రాష్ట్రం నిలవ బోతుందన్న నమ్మకాన్ని వ్యక్_ం చేసారు. ఈ విశ్వవిద్యాలయం స్థాపించిన అనతి కాలంలోనే ఎందరో విద్యార్ధులను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు. ఈవిశ్వవిద్యాలయం ద్వారా 38 రకాల అధికదిగుబడినిచ్చే వంగడాలను అభివృద్ధిచేసి రైతులకు అందించినట్లు గవర్నర్ వివరించారు. వీటిలో 31 రకాలను గత రెండు సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో సెంట్రల్ వెరైటీ రిలీజ్ కమిటీ అధికారికంగా ప్రకటించిందని గుర్తుచేసారు. విద్యాలయాలు జ్ఞానంతోపాటు, వ్యక్తిత్వ నిర్మాణానికి పునాధులుగా నిలుస్తాయని, ఇక్కడ నేర్చుకున్న విషయాపరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకుని క్షేత్రస్థాయిలో రైతులకు సాయం అందించాలని సూచించారు. విద్యార్ధులకు స్నాతకోత్సవం చిరస్మరణీయమైన అనుభూతినిస్తుందని ఈ ఆనందం మరువలేనిదన్నారు.

## గన్నవరం విమానాశ్రయానికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు

**విజయవాడ,జులై 10,ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు ఓ కార్డియాక్ ఆస్పత్రి నుండి గన్నవరం విమానాశ్రయానికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండెను తరలించారు. తిరుపతి పద్మావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తికి దీన్ని అమర్చనున్నారు. విజయవాడకు చెందిన జోతిన భాను వాకింగ్ వెళ్ళి వస్తుండగా ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం హుటాహుటిన గుంటూరు లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు అవయవదానానికి అంగీకరించారు. ఈ క్రమంలో గుండెను తిరుపతి లోని పద్మావతి ఆస్పత్రికి తరలిస్తున్నారు.

## రాష్ట్రంలో ఘనంగా గురుపౌర్ణమి

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:**గురుపౌర్ణమి సందర్భంగాసాయిబాబా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. బాబా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. క్షీరాభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు సాయి ఆలయాలకు చేరుకుని పూజలు జరిపారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా శ్రీవారి గురుపౌర్ణమి గరుడసేవ



**తిరుమల,జులై 10 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ఆషాడమాసంలో గరువారం రోజు గురుపౌర్ణమి వేళ నిండుపున్నమి వెలుగుల్లో మలయప్పస్వామి రాత్రి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్నారు. అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహన మండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాధం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, విఎస్ఒలు నెట్టెం తులసీవెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## గంగమ్మఆలయంలో వేడుకగా చండీహోమం



**తిరుపతి,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమజిల్లాల్లోనే అత్యంత విశిష్టత మహిమ కలిగిన తిరుపతి గ్రామదేవత తాతయ్య గుంటగంగమ్మ ఆలయంలో గురువారం పౌర్ణమి వేళ చండీహోమం శాస్త్రోక్తంగా జరిపించారు. గురుపౌర్ణమి రోజున గంగమ్మ ఆలయంలో ఛండీహోమంలో గృహస్థభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఆలయ ఇఒ ఎ.జయకుమార్ గణపతి హోమంతో మొదలుపెట్టి అమ్మవారికి చండీ హోమాన్ని వేదమంత్రాలతో జరిపించారు. చివరగా పూర్ణాహుతితో హోమం ముగిసింది. హోమంలో పాల్గొన్న మహిళ భక్తులకు అమ్మవారి కుంకుమ, గాజులు, జాకెట్ అందజేశారు. భక్తులకు గంగమ్మదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 15,16 రెండురోజులు విఐపి బ్రేక్ రద్దు

### -14,15న సిఫార్సు లేఖలు తేవద్దు

**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆణిమాసం చివరన ఆణివార ఆస్థానం పురస్కరించుకుని ఈనెల 15,16తేదీల్లో రెండురోజులు విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దుచేసింది. 15వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ,16వతేదీ బుధవారం ఆణివార ఆస్థానం జరగనుంది. ఈ రెండు ప్రత్యేక రోజుల్లో ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. ఇదే సమయంలో 14వతేదీ, 15వతేదీ మంగళవారం కూడా విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు తీసుకురావద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు

ఈ విషయాలను గమనించి టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో పోలీసుశాఖ ఐజి శ్రీకాంత్, సుప్రభాతసేవలో సినీ సంగీత దర్శకుడు డ్రమ్స్ శివమణి వీరిరువురూ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతం ముందే నిండిన కొండ

### - వరుసగా రెండురోజులు సెలవులతో భారీగా భక్తులు



**తిరుమల,జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం రెండురోజులు ముందుగానే వరుససెలవులు రానున్న నేపథ్యంలో గురువారం ఉదయానికే తిరుమల కొండ భక్తులతోనిండిపోయింది. రానున్న రెండవ శనిఆదివారాలు వరుససెలవులు నేపథ్యంలో గురువారం గురుపౌర్ణమి వేళ తిరుమల భక్తజన సంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. సర్వదర్శనానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరేడుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. సాధారణంగా శని,ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. ప్రస్తుతం రెండురోజులు ముందుగానే చేరుకున్నారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

# భవిష్యత్తును తీర్చిదిద్దేది చదువే

### - మంత్రి కొండపల్లి శ్రీనివాస్ - మరడాంలో స్ఫూర్తిదాయకంగా మెగా పిటిఎం - విద్యార్థులతో సహపంక్తి భోజనం



**దత్తిరాజేరు (విజయనగరం జిల్లా), జులై 10 ప్రభాతవార్త :** చదువు ఎదుగుదలకు దోహదం చేస్తుందని, అభివృద్ధికి మార్గం చూపుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్ ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. దత్తిరాజేరు మండలం మరడాం జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలోని, జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి (మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్)కు మంత్రి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మంత్రికి విద్యార్ధులు, అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తును తీర్చి దిద్దుతుందని అన్నారు. చదువుకోవడం ద్వారా ఉన్నత స్థానాన్ని సాధించవచ్చునని అన్నారు. విద్య కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం డబ్బును విద్యార్ధుల ఇతర అవసరాలకు వినియోగించాలని అన్నారు. విద్యార్ధులు తమకు నచ్చిన రంగంలో ఎదిగేందుకు వీలుగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు వారికి సంపూర్ణంగా సహకారం అందించాలని సూచించారు. విద్యార్ధుల సమస్యలను తెలుసుకొని, ఇక్కడ జూనియర్ కళాశాలను మంజూరు చేయడం జరి గిందని చెప్పారు. విద్యా ర్ధులు తోటి విద్యార్ధులతో కలిసిమెలిసి ఉండే విధానాన్ని గమనించడానికి, విద్యార్ధుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి ఈ ఆత్మీయ సమావేశాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్ధులను ఉత్తమ పౌరు లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. మెగా పిటిఎం అహ్లాదకర వాతావరణంలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇతర ఉన్నతాధికారులు విద్యార్ధులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్ధులు తయారు చేసిన మెగా పిటిఎం సెల్ఫీపాయింట్ వద్ద ఫొటోలు దిగారు. విద్యార్ధులతోపాటు పెద్ద సంఖ్యలో తల్లితండ్రులు కూడా ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. రంగోలి, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మహేష్ అధ్యక్షోపన్యాసం చేస్తూ పాఠశాల ప్రగతిని వివరించారు. తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్ధులు తమ పాఠశాలలో విద్యాబోధన గురించి వివరించారు. తల్లులకు విద్యార్ధులు పాదపుష్పార్చన చేశారు.

## అర్జీల పరిష్కార తీరుపై పునఃపరిశీలనకు ప్రత్యేక యంత్రాంగం

**విజయవాడ,జులై10,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల నుండి అధికారులకు అందే విజ్ఞప్తుల పరిశీలన,పరిష్కారం,తిరస్కృతి తీరును సమీక్షించేందుకు జిల్లాలో ప్రత్యేక యంత్రాంగం రాబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు.ప్రతి జిల్లా కేంద్రంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్,ఇద్దరు లేదా ముగ్గురు విశ్రాంత తహసీల్దార్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారు. రెవిన్యూ చట్టాలపై అవగాహన ఉన్న వారిని ఒప్పంద విధానాల్లో నియమించాలని ప్రభుత్వం కలెక్టర్లకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. వీరి ఎంపికకు మౌఖిక పరీక్షలు కూడ నిర్వహించాలని తెలిపింది. రెవిన్యూ అధికారులు తిరస్కరించిన ప్రతి అర్జీని వీరిచేత పున:పరిశీలన చేయించాలంది. పరిష్కరించిన వాటిని కూడ ర్యాండమ్ విధానంలో పరిశీలన చేయించాలని పేర్కొంది. ఐవీఆర్ఎస్,ఇతర పద్ధతుల్లో ప్రభుత్వం సేకరించిన అభిప్రయాల సరళిని కూడ వీరు పరిశీలిస్తారు. మరో వైపుకొందరు ఒకే సమస్యపై రకరకాల రూపాల్లో ప్రభుత్వానికి అర్జీలు పంపుతున్నారు. దీనివల్ల ధరఖాస్తుల సంఖ్య పెరిగిపోతోంది. ఇకపై అర్జీ స్వీకరణ సమయంలో సదరు వ్యక్తి ఆధార్ నంబరు నమోదు చేయనున్నారు. దాన్ని ట్రాకింగ్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది.

## సెప్టెంబర్ 24నుండి తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలు

### - అసౌకర్యం లేకుండా రోడ్‌మ్యాప్, పార్కింగ్ స్థలాలు ఎంపిక : టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల.జులై 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబర్ 24వతేదీ నుండి అక్టోబర్ 2వరకు జరిపించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ముహుర్తం ఖరారుచేసింది. తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న దేవదేవుని వాహనసేవలు ఉదయం 8గంటలకు, రాత్రి 7గంటలకు మొదలవుతాయి. అన్ని ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు,దాతల దర్శనాలు కూడా రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుండి తరలివచ్చే అశేషసంఖ్య భక్తులకు అసౌకర్యం కలగకుండా మాఢవీధుల్లో గ్యాలరీలకు చేరుకునేలా, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు తెలిపే రోడ్డుమ్యాప్ పక్కాగా ఉండేలా చూస్తున్నారు. ఈ ఏడాది వేంకటేశ్వరస్వామి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన చేపట్టాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలు, ప్రణాళికా బద్ధంగా తీసుకోవాల్సిన భద్రత చర్యలపై గురువారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అన్ని విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 16వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం తొలి ఘట్టంగా, 23వతేదీ శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, ఐదవరోజు సెప్టెంబర్ 28వతేదీ రాత్రి గరుడసేవ, అక్టోబర్ 1వతేదీ రథోత్సవం, 2వతేదీ చక్రస్నాన మహోత్సవం ముఖ్యమైన ఘట్టాలు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయించి మిగిలిన విఐపి బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ భక్తులు, దాతల ,చంటిపిల్లల తల్లిదండ్రుల దర్శనాలు రద్దు.విజిలెన్స్ పోలీసు విభాగాల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఎంపిక పక్కాగా ఉండాలని అదనపు ఇఒ ఆదేశించారు. భక్తులకు దర్శన క్యూలైన్లు, ఆలయ మాఢవీదుల్లోకి చేరుకునేలా గ్యాలరీలు, ముఖ్యమైన ప్రాంతాల్లో విరివిగా అన్నప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ,ఇంజనీరింగ్ పనులు, విద్యుద్దీపాలంకరణలు, ఫలపుష్ప ప్రదర్శన ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు శ్రీవారిసేవకు యువతీ యువకలను ఆహ్వానించిమెరుగైన సేవలందిచేందుకు కృషి చేయాలని చౌదరి ఆదేశించారు. సెప్టెంబర్ 27వతేదీ రాత్రి నుండి 29వతేదీ ఉదయం 6గంటల వరకు తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలు నిషేధం..భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు నిల్వవుంచుకోవాలన్నారు.

## హిందీ సలహా సమితిలో సభ్యునిగా డాక్టర్ యార్లగడ్డ

**విజయవాడ,జులై 10,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన రెవెన్యూ విభాగం లో పునఃరూపకల్పన చేసిన సంయుక్త హిందీ సలహా సమితిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త, రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీపసాద్‌ను సభ్యునిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీకి ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా, సహాయ ఆర్థిక మంత్రి వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. విభిన్న కేంద్ర శాఖలైన రెవెన్యూ, వ్యయము, పెట్టుబడి, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కార్యాలయాల పరిపాలనలో హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహించడమే ఈ కమిటీ ముఖ్య ఉద్దేశంగా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, భాషా నిపుణులు, హిందీ ప్రచార సంస్థల ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. అందులో భాగంగా లక్ష్మీప్రసాద్ గారికి అవకాశం లభించింది. పద్మశ్రీ పురస్కారాన్ని అందు కున్నారు. డా. యర్లగడ్డ, హిందీతో పాటు తెలుగు భాషా అభివృద్ధికి విశేష సేవలు అందించారు.

## రోగుల పట్ల అశ్రద్ధ వద్దు :సీమ రైల్వేడివిజన్‌లో ప్రిన్సిపల్ సిఎండి నిర్మలా రాజారాం

**గుంతకల్లు రైల్వే, జులై 10,ప్రభాతవార్త** ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రికి వచ్చేరోగుల పట్ల నిర్లక్ష్యం,అశ్రద్ధ వహించకుండ సరైన సమయంలో సరైనచికిత్స అందించడం ద్వారా రోగుల ప్రాణాలు కాపాడవచ్చని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మలా రాజారాం ఉద్బోదించారు. అధికారిక పర్యటనలో భాగంగా గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించిన ఆమె, సిఎంఎస్ డాక్టర్ జి వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ డిఎంఒ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ పి మురళీమోహన్,ఏఎన్ఒ ఈశ్వరమ్మలతో కలిసి డివిజన్ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో సందర్శించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో డివిజన్ పరిధిలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పేషెంట్ల ఆరోగ్య పరిస్థితిని, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరాలను, పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అత్యవసర కేసులను సమీపంలో ఉన్న రెఫరల్ ఆసుపత్రులకు తరలించి రోగుల ప్రాణాలను కాపాడవలసిందిగా ఆమె ఆదేశించారు.

సమావేశంలో రైల్వే ఆసుపత్రి వైద్యులు మధుకుమార్,హసీనా బేగం,హరిత,నాగరాజుయాదవ్,పవన్ కుమార్,అరుణ్ కుమార్, సిఎంఎస్ కార్యాలయ చీఫ్ ఆఫీస్ సూపరింటెండెంట్ జహంగీర్ బాషా, సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు యస్ విజయకుమార్,కె ప్రభాకర్‌లు తమ తమ సంఘ ప్రతినిధులతో పిసిఎండి నిర్మలా రాజారాంను కలిసి ఆసుపత్రిలో ఉన్న ఖాళీలను గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న జనరల్ సర్జన్, గైనికాలజిస్ట్ పోస్టులతో పాటు ఖాళీగా ఉన్న పారామెడికల్, మినిస్టీరియల్ సిబ్బంది పోస్టులను, రైల్వే సిబ్బంది, వారి కుటుంబ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తాజాగా ఎర్ర గుంట్లలో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
NIT No.:52/MIS/Dir/Plng/552/2017/VJA, Dated:28.06.2025
E Procurement Tender Notice
Name of Work :APCRDA-"RFP for selection of consultant for preparation of Urban Design and Architectural Guidelines and Regulations for Amaravati Capital City" - Publication".
The bid can be downloaded on AP e-procurement portal from 11.07.2025 to 28.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 28.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 28.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada.

## గంజాయి స్మగ్లర్లపై పిట్ ఎన్‌డిపిఎస్ చట్టం

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి స్మగ్లింగ్ రవాణా వంటి నేరాలకు తరచు పాల్పడుతున్నా వారిపై ఏడాది పాటు ముందస్తుగా నిర్భంధించనుంది. పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం అమలులోకి తీసుకుని వచ్చింది. ఈమేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా వేర్వేరుగా ఉత్తర్వులు జారీ చేశారు. అనకాపల్లి , అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని పలువురు గంజాయి స్మగ్లర్లు రవాణాదారులపై రాష్ట్ర ప్రభుత్వం పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ప్రయోగించింది. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలానికి చెందిన దుంగ మాణిక్యం, వి.మాడుగుల మండలానికి చెందిన బుదిరెడ్ల కొండలరావు, అల్లూరి సీతారామరాజు జిల్ల చింతపల్లి మండలానికి చెందిన గాలి సత్యనారాయణ జీకే వీధి మండలానికి చెందిన వంతల బాలు బద్దర్ ,హుకుంపేట మండలానికి చెందిన కొర్రా సీతారామ్, జి.మాడుగుల మండలానికి చెందిన వంచుర్ల కొండాబాబులు పిట్ ఎన్‌డీపీఎస్ చట్టం ఆపాదించారు.

## జగన్ అక్రమాస్తుల కేసులు కొట్టివేయండి హైకోర్టులో దాల్మియా సిమెంట్స్

**విజయవాడ జులై 10 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అక్రమాస్తుల వ్యవహారంలో నమోదు చేసిన సీబీఐ కేసును కొట్టివేయాలని కోరుతూ దాల్మియా సిమెంట్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం దాల్మియా సిమెంట్స్‌కు అక్రమ పద్దతుల్లో లీజులు కట్టబెట్టినందుకు ప్రతిఫలంగా ఆయన కుమారుడు జగన్ కంపెనీల్లో దాల్మియా సిమెంట్స్ రూ.95 కోట్ల ముడుపులను పెట్టుబడిగా పెట్టిందని సీబీఐ కేసు నమోదు చేసింది. భారత సిమెంట్స్‌లో దాల్మియా వాటాలను ఫ్రెంచి కంపెనీకి విక్రయించగా రూ.146.58 కోట్లు వచ్చింది. అందులో పెట్టుబడులపై లాభం పన్ను పోనూ రూ.139 కోట్లు మిగిలింది. ఈ సొమ్మును ఖాతాల్లో చూపకుండా హవాలా మార్గంలో జగన్‌కు రూ.55 కోట్లు అందించిందని పేర్కొంది. దాల్మియా ఉద్యోగి జాయ్‌దీప్ బసు నుంచి ఆదాయపు పన్ను శాఖ స్వాధీనం చేసుకున్న పెన్‌డ్రైవ్ నుంచిరాబట్టిన సమాచారం ప్రకారం సీబీఐ దర్యాప్తును కొనసాగించగా జేఆర్ ఖాతాలో రూ.55 కోట్లకు సంబంధించిన లావాదేవీలు బయటపడ్డాయని, జేఆర్ అంటే జగన్ మోహన్‌రెడ్డేనని పేర్కొంది. హవాలా మార్గాల్లో వచ్చిన సొమ్ముకు సంబంధించి ఆడిటర్ విజయసాయి రెడ్డికి పునీత్ దాల్మియా, దాల్మియా ఉద్యోగుల మధ్య సంకేత భాషలో ఈమెయిల్ వ్యవహారాలు నడిచాయని తెలిపింది. 3500 టన్నులు అందాయంటే రూ.35 కోట్లు అందాయంటూ కోడ్ భాషలో సాగిన ఈమెయిల్ గుట్టు రట్టయిందని సీబీఐ పేర్కొంది. అయితే అక్రమంగా నమోదు చేసిన ఈ కేసును కొట్టివేయాలంటూ దాల్మియా సిమెంట్స్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ చట్టవిరుద్ధంగా లీజులు మంజూరైతే జరిమానాలు ఉంటాయి తప్ప క్రిమినల్ కేసు ఉండదన్నారు. నీకది-నాకిది పెట్టుబడులు పెట్టారని సీబీఐ ఆరోపిస్తోందని, దీన్ని విక్రయించడం ద్వారా లాభాలు వచ్చాయన్నారు. విక్రయించిన సొమ్ము జగన్‌కు అందిందని ఈ విషయం పెన్‌డ్రైవ్ ద్వారా బయటపడిందని సీబీఐ అంటోందని, ఈమెయిళ్లతో సంకేత భాష వినియోగించారాన్న ఊహాజనిత సీబీఐ నిరాకరించిందన్నారు. ఈకేసు ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆస్తులను జప్తు చేస్తోందని అందువల్ల విచారణను నిలిపివేయాలని కోరారు. సీబీఐ తరపు ప్రత్యేక న్యాయవాది శ్రీనివాస్ కపాటియా వాదనలు వినిపిస్తూ ఇదే కోర్టుఇండియా సిమెంట్స్ కేసులో ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని దాల్మియా సిమెంట్స్ ఈ పిటిషన్ దాఖలు చేసిందన్నారు. ఇండియా సిమెంట్స్‌పై కేసును కొట్టివేస్తూ ఈ కోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు దాఖలు చేశామని చెప్పారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామని అన్నారు. దీనికి న్యాయమూర్తి అనుమతిస్తూ విచారణను ఈనెల 23కి వాయిదా వేశారు.

వార్త

విజయానికి కావలసిన సూత్రాన్ని చెప్పేకంటే, ఓటమికి కావలసిన సూత్రం చెప్పడం సులభం.

-మెర్బర్డ్ బే ఆర్డ్ స్వోప్

# పాఠశాల విద్య 12 దాకా పొడిగింపు అవసరం

**ప్రస్తుతం యువతలో నేటి చదువులు బ్రతుకు తెరువు చూపడం లేదని, జీవనోపాధికి తోడ్పడడం లేదని, చదువుకోన్నందుకు లేక చదువుకున్నందున ప్రయోజనం చేకూరడం లేదని నిరాశ నిర్లిప్తతకు లోనౌతున్నందున వృత్తి విద్యల ద్వారా ఉపాధి సౌకర్యం సమకూర్చుకొని పూర్తి ప్రయోజనం పొందే అవకాశం సమకూరుతుంది. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ బోర్డు రెండు విలీనంతో ఒక బోర్డు నిర్వహణకు అయ్యే వ్యయంలో కొంతమేరకు పొదుపు చేసుకొని ఆ నిధులను కూడా విద్యారంగానికి వెచ్చించే అవకాశం ఉంటుంది. ఈ రెండు బోర్డులు విలీనం వల్ల పలు ప్రయోజనాలు పొందే అవకాశం ఉన్నందున పైగా ఎటువంటి నష్టం లేనందున రాష్ట్ర ప్రభుత్వం సానుకూల చర్య చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యలోనే పదకొండు, పన్నెండు తరగతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ప్రయోజనం పొందాలని కోరుకుందాం.**

భారతదేశంలో విద్యారంగాన్ని సమూలంగా సంస్కరించాలనే ఉద్దేశంతో, పాఠశాల విద్య నుండి ఉన్నత విద్యవరకు అన్ని స్థాయిలలో విప్లవాత్మక మార్పు తేవాలనే లక్ష్యంతో జాతీయ విద్యావిధానం 2023 ప్రవేశపెట్టడమైనది. విద్యా దశలు గతంలో 10+2+3, 10 సంవత్సరాలు పాఠశాల విద్య, రెండు సంవత్సరాలు ఇంటర్, మూడు సంవత్సరాలు డిగ్రీ ఉండగా నూతనంగా విద్యా విధానం 5+3+3+4 గా 21వ శతాబ్దపు ఆకాంక్షలకు అనుగుణంగా బాల్య విద్య, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణకు అవకాశం కల్పిస్తూ, జీవితాంతం అభ్యసనాన్ని ప్రోత్సహించడానికి, ఏకీకృతం చేయడానికి నూతన విద్యా విధానం ప్రవేశపెట్టడమైనది. గతంలో పాఠశాలవిద్య 1వ తరగతి వయస్సు ఆరు సంవత్సరాల నుండి ఆరంభమయ్యే అవకాశం ఉండగా ప్రస్తుత అవసరాల్ని గుర్తించి పిల్లల్లో ప్రజ్ఞాలబ్ధి పెరిగినందున, భవిష్యత్తుకు పునాది వేస్తున్నందున పిల్లల్లో ఆసక్తి, ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధికి, సామాజిక, భావోద్వేగాభివృద్ధి అత్యావశ్యకమైనందున నూతనంగా బాల్యవిద్యను మూడు సంవత్సరాల నుండే ప్రవేశపెట్టడమైనది. ఇది పునాది దశ (వ్యవధి 5సంవత్సరాలు, వయస్సు 3నుండి 8సంవత్సరాలు) ఈ ఐదు సంవత్సరాల్లో మూడు సంవత్సరాలు ప్రీస్కూల్ లేక అంగన్‌వాడి,1,2 తరగతులు. ఈ స్థాయిలో పిల్లలు మానసిక, శారీరక అభివృద్ధికి ప్రాధాన్యత చేకూర్చే ఆట, పాట ఆధారిత అభ్యసనంతో పాటూ కళలు, సంగీతం, కమ్యూనికేషన్ నైపుణ్యాల అభివృద్ధికి, పాఠశాలకు అలవాటు ప్రక్రియను ప్రోత్సహిస్తుంది. మొదటి దశ (వ్యవధి 3సంవత్సరాలు, వయస్సు 8 నుండి 10 సంవత్సరాలు) 3 నుండి 5 తరగతిలో ఉంటాయి. మాట్లాడడం, చదవడం, రాయడం, శారీరక విద్య, భాషలు, కళ, సైన్స్, గణితం మొదలగు విషయాల పరిచయం, అధ్యయనం జరుగుతుంది. మధ్యదశ (వ్యవధి 3సంవత్సరాలు, వయసు 11 నుండి 14 సంవత్సరాలు) ఇందులో 6, 7,8 తరగతులు ఉంటాయి. ఈ దశలో పిల్లలు విభిన్న విషయాలపై లోతైన అవగాహన పెంచుకుంటారు. వివిధ రంగాలలో నైపుణ్యాలను వృద్ధి చేసుకుంటారు. ఉన్నత దశ (వ్యవధి 4 సంవత్సరాలు, వయసు 14 నుండి 18 సంవత్సరాలు)

కొల్లు మధుసూదనరావు

ఇందులో రెండు దశలు ఉంటాయి.ఒకటి 9,10 తరగతులు రెండవది 11,12 తరగతులు, ఈ దశలో విద్యార్థులుతమకు నచ్చిన విషయాలను ఎంపిక చేసుకొని ఉన్నత విద్యకు సిద్ధమవుతారు. ఈ నాలుగు సంవత్సరాలు క్రిటికల్ థింకింగ్ తో పాటు మల్టీ డిస్సిప్లినరీ అధ్యయనం పెంపొందించుకుంటారు. ఈ నూతన విద్యావిధానాన్ని పాఠశాల విద్యలో పదకొండు, పన్నెండు తరగతుల విలీనం చేయడానికి దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాలు సమ్మతిని ప్రకటించాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఒకే బోర్డు




ఏర్పాటుకు సలహాలు, సూచనలు, ప్రయోజనాలు, నష్టాలు వ్యక్తపరచాలని కోరడమైనది. ఈ ప్రతిపాదన అధునాతనమైనదికాదు. ప్రస్తుతం కేంద్రీయ పాఠశాలల్లో కొనసాగుతుంది. మన రాష్ట్రంలో కూడా గతంలో మల్టీపర్పస్, హైయర్ సెకండరీ పాఠశాలలు ఉండేవి. వాటివల్ల కూడా పలుప్రయోజనాలు సాధించడమైనది. పాఠశాల విద్యలో పదకొండు పన్నెండు తరగతుల ఏర్పాటు వల్ల పలు ప్రయోజనాలు చేకూరే అవకాశం ఉంది. అవి దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానానికి తోడ్పాటు, దేశవ్యాప్తంగా ఒకే విద్యా విధానం వల్ల విద్యార్థులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయి. ముఖ్యంగా విద్యార్థులు ఎక్కడ చదివినా ఒకే సిలబస్ పరీక్ష విధానం, ఒక ప్రదేశం నుండి మరో ప్రదేశానికి మారే అవ కాశం సమకూరుతుంది. విద్యాపరమైన పేద, ధనిక అంత రాలను తొలగించడానికి, నాణ్యత మెరుగుపరచడానికి తోడ్పడుతుంది. సమైక్యత భావాన్ని పెంపు చేసి సమాజానికి ఎంతో మేలు చేకూర్చుతుంది. పదవ తరగతి తదనంతరం పై చదువులు కొనసాగించలేక జరుగుతున్న డ్రాప్ ఔట్స్ ను నివారిస్తుంది. పదవ తరగతి తదనంతరం సుమారు 20 శాతం మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బంది లపై చదు వులు అందుబాటులో లేనందున చదువుకు స్వస్తి చెప్పి నిష్ప్రయోజకులుగా రూపొందుతున్నారు. పాఠశాల లోనే పదకొండు పన్నెండు తరగతులు ఉంటే విద్యార్థుల డ్రాప్ ఔట్స్‌ను పూర్తిగా నిరోధించే అవకాశం చేకూరుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఉన్నత పాఠశాలలోనే పై చదువులు కొనసాగించే అవకాశం ఉన్నందున పట్టణాలకు వలసలు తగ్గిపోవడమే కాక గ్రామీణాభివృద్ధికి దోహదకారి అవుతుంది. భారతదేశంలో 2001 జనాభా గణన ననుసరించి 14.4 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు రోజువారి పని, ఉన్నత చదువులకు వలసలు జరుగుతున్నాయి. దీనివలన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కృంగిపోతుంది. పట్టణీకరణ పెరిగి పలు సమస్యలు ఉత్ప న్నమవుతున్నాయి పదకొండు, పన్నెండు తరగతుల లోవృత్తి విద్యలు అభ్యసించే అవకాశం ఉన్నందున స్వయం ఉపాధి సమకూర్చుకోవడానికి, నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడు తుంది. ప్రస్తుతం యువతలో నేటి చదువులు బ్రతుకు తెరువు చూపడం లేదని, జీవనోపాధికి తోడ్పడడం లేదని, చదువుకోన్నందుకు లేక చదువుకున్నందున ప్రయోజనం చేకూరడం లేదని నిరాశ నిర్లిప్తతకు లోనౌతున్నందున వృత్తి విద్యల ద్వారా ఉపాధి సౌకర్యం సమకూర్చుకొని పూర్తి ప్రయోజనం పొందే అవకాశం సమకూరుతుంది. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ బోర్డు రెండు విలీనంతో ఒక బోర్డు నిర్వహణకు అయ్యే వ్యయంలో కొంతమేరకు పొదుపు చేసుకొని ఆ నిధులను కూడా విద్యారంగానికి వెచ్చించే అవకాశం ఉంటుంది. ఈ రెండు బోర్డులు విలీనం వల్ల పలు ప్రయోజనాలు పొందే అవకా శం ఉన్నందున పైగా ఎటువంటి నష్టం లేనందున రాష్ట్ర ప్రభుత్వం సానుకూల చర్య చేపట్టి వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాల విద్యలోనే పదకొండు, పన్నెండు తరగతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు ప్రయోజనం పొందాలని కోరుకుందాం. ●

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కాలుష్యం!


కాలుష్య నివారణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ఇందులో కొందరు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి మంచానికే పరిమితమై కృంగి, కృశించి అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్య మేఘాలు ప్రజారోగ్యాన్ని చుట్టుముట్టడం ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ప్రధానంగా అనేక నగరాల్లో పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అదుపు తప్పిపోతున్నది. గత యేడాది శీతాకాలంలో పదిరోజుల పాటు పాఠశాలలకు సెలువులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలో అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకర స్థాయికి చేరుకుంటుందనే వార్తలు వెలువడుతున్నాయి. కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాదిలోని బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయు నాణ్యత క్షీణిస్తున్నది. ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా ఈ కాలుష్యరక్కసి యేడాది యేడాదికి విజృంభించింది. ప్రధానంగా పంట పొలాల్లోని వ్యర్థాలను దగ్ధం చేయడంతో వ్యాపిస్తున్న పొగ చుట్టుముడుతున్నది. పర్యావరణం, నీటి, గాలి, నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం తగ్గడంతోపాటు చెత్త నిర్వహణలో లోపాలు కారణంగా వాయుకాలుష్యం నగర జీవి ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తుందన్న విషయం అనేక సర్వేల్లో వెల్లడవుతున్నది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయు కాలుష్యంతోపాటు నిర్మాణంలో రంగంలో పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు వెల్లడవుతున్నది. మురికివాడల నిర్మూలకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకుంటున్నా మరొక పక్క పెరిగిపోతున్న వలసలతో సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు.నేషనల్ ఎయిర్ ప్రోగ్రామ్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్ల క్రిందట చేపట్టిన కార్యాచరణ ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతున్నది. గత నాలుగేళ్లుగా వందలాది కోట్లు ఖర్చు చేస్తున్నా హైదరాబాద్, రంగారెడ్డిలో వాయుకాలుష్యం ఆందోళనకర స్థాయిలో ఉంటున్నది. వాయుకాలుష్యం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కంటే దాదాపు ముప్పైశాతంపైగా అధికంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల కంటే వందశాతానికిపైగా నమోదవుతున్నది. దేశవ్యాప్తంగా వందలాది నగరాల్లో, పట్టణాల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఉండాల్సిన నలభై మైక్రోగ్రాముల కంటే మించి కణాలు ఉంటున్నాయి. దాంతో జాతీయ హరిత న్యాయస్థానం 2018 ఆదేశాల మేరకు కేంద్ర పర్యావరణ శాఖ దేశంలోనే 130 నగరాలు, పట్టణాలకు దీన్ని తగ్గించే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి హైదరాబాద్, సంగారెడ్డిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని అమల చేసేందుకు రాష్ట్ర జిల్లాస్థాయిలో కమిటీలను వేశారు. నాలుగేళ్లలో ఆరువందల కోట్ల రూపాయలకుపైగా విడుదల చేశారు. కానీ ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటివరకు కేవలం నాలుగువందల యాభైఐదు కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. దేశవ్యాప్తంగా 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభైశాతానికినియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని కోట్లాది రూపాయలు వెచ్చించినా పరిస్థితిలో ఏమాత్రం మార్పు రావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి తదితర రాష్ట్రాల్లో నిబంధనలను పట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ప్రధానంగా చైనా, అమెరికా లాంటి దేశాల్లో వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకు పైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత, విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించి అడవుల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించింది. మన దేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించి పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లో ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు. జరిమానాలు వేస్తున్నారు. కానీ అవేమీ ఆగడం లేదు.ఫలితంగా వాతావరణంలో కార్బన్‌మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్ము, ధూళి పెరిగిపోతున్నది. మొత్తం మీద తీవ్రస్థాయిలోవెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై అనేక వ్యాధులకు లోనవుతున్నారు. వాయు కాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌లకు మూలమవుతుందనే విషయం అనేక పరిశోధనల్లో బయటపడుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు, అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల అన్నివర్గాల ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.



ఠాగూర్

ఎంత గొప్ప చదువు అయినా, ప్రావీణ్యత అలవాటు అవ్వాలంటే అది చెప్పే వారిపై ఆధారపడి ఉంటుంది.



మహాత్మాగాంధీ

# జన్మ పాపమా? ఆడజన్మ శాపమా!

వాసి జ్యోత్స్న

పురిటి బిడ్డ నుండి పండు ముసలి దాకా రక్షణ కోసం గావుకేకలేస్తుంటే ఎందరో తల్లులు కడుపు కోతతో గుండెలు బద్దలవుతుంటే ఎక్కడ వెతకాలి న్యాయం. దగాకోరు రాజ్యం అనాలా! దుండగులతో ప్రజాస్వామ్యం నిండిపోయింది అనాలా! సరి చేసేది ఎవరు! చెయ్యడానికి ప్రయత్నిస్తుందెవరు! నెలలతో నిండిన గర్భిణీని చూసినా కామమే, నెలల బిడ్డను చూసినా కామమే, నేలపై నడుస్తున్న ఆడపిల్లని చూసినా కామమే, రేపో మాపో పోయే ముసలమ్మను చూసినా కామమే... అసలు "తప్పెక్కడ జరుగుతుంది' తల్లిదండ్రుల పెంపకంలోనా! పెరిగే వాతావరణమా! స్నేహితుల సహవాసమా! అమ్మ రొమ్ము పాలు తాగే కదా అంతవాళ్లు అవుతారు మరి. ఆకలి తీర్చిన రొమ్మును చూస్తే అంత కామమెందుకు మగ జాతికి. చెప్పాలంటే మగ జాతి అంటే మంచివాళ్ళు వస్తారు. అలాంటి ఆలోచనలు కలిగిన జాతిని మృగజాతి అనాలి. ఆడపిల్ల పేరులోనే వేరు చేసింది సమాజం. ఆడ పిల్ల అంటే పుట్టిల్లు తనది కాదు. అత్తింటి వారు అక్కున చేర్చుకోరు. అన్ని బాధలు, అవమానాలుపడి జీవితాన్ని గెలవాలని ప్రయత్నిస్తుంటే బజారు కుక్కల్లామీద పడి పీక్కుతింటున్నారెంటిరా..? మగాడితో సమానంగా విజయకేతనం ఎగురవేస్తున్నారు ఆడవాళ్లు. అంతరిక్షయానం చేస్తున్నారు. దూరదేశాలు వెళ్ళి విద్యానభ్యసించి శభాష్ అనిపించుకుంటున్నారు. వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి బేషుగ్గా బ్రతుకుతున్నారు. తమకు తాము గౌరవం తెచ్చుకోవడమే కాకుండా కన్నవారికి ఆత్మ గౌరవాన్ని ఇచ్చి సంతృప్తినిస్తున్నారు. కంటే కూతుర్నే కానాలి అనిపించుకునే రీతిగా నేడు ఆడపిల్లలు వున్నారు. ఉన్న ఊరికి, కన్నతల్లికి పేరు తీసుకురావడమే కాకుండా దేశానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు మంచిగా కష్టపడుతున్నారు. అలాంటి బంగారు తల్లుల భవిష్యత్‌కి బాటలు వేయాలి గాని, బీటలు వేసి తగలెట్టేస్తూ, ముక్కలు చేస్తూ ముచ్చటైన జీవితాన్ని చెల్లా



చెదురు చేసేస్తున్నారు అసలు తప్పెక్కడ జరుగుతుంది. శిక్షలు లేవనా! న్యాయస్థానలు తీర్పులు త్వరపెట్టలేవనా! పట్టించుకునే నాయకులు లేరనా! ఎక్కడ ఎక్కడ తెలుసుకునే ప్రయత్నం చెయ్యండి ప్లీజ్.. ప్లీజ్.. ఒడిని చేర్చుకొని పాలిచ్చి, లాలించి పెంచిన నీ తల్లీ ఒక ఆడది. గుండెలకు హత్తుకుని నీ ఇచ్చను తీర్చి మరో బిడ్డకు జన్మ నిచ్చే నీ ఆలీ ఒక ఆడది. అది మరచిపోయి విషం జిమ్మే పాములా బుసకొడుతూ ఆడదాని ఉసురు పోసుకోవద్దు. ప్రభుత్వాలు మారాలి అని కోరుకోవడం కాదు వాడొచ్చి ఏం చేసాడు. వీడొచ్చి ఏం పీకాడు అని కాదు మనిషిగా మన విజ్ఞత ఏమైంది మొదట తెలుసుకోవాలి కదా! ఇప్పటికీ మించిపోయింది ఏమీ లేదు. తప్పు జరిగిన చోట శిక్షలు కఠినంగా అమలు చెయ్యండి. ప్రజల్లో మార్పు వచ్చేలా జీవోలు తీసుకురండి. వ్యక్తిత్వాలు మారాలి. ఆడది వ్యసనం కాదు జీవితాన్ని ప్రసాదించిన దేవత అని తెలిసేలా చెయ్యాలి. తప్పు జరిగాకా అన్ని టీవీ ఛానల్స్‌లో మూడు రోజులు ఒకే దృశ్యాన్ని చూపించి చూపించి ప్రజలకి పిచ్చెంకించడం కాదు. తప్పు చేసినోడి ముసుగు తీసి ఏలాంటి శిక్ష విధించారోఅదే టీవీ ఛానెల్స్ లో ఒక్కరోజు చూపించినా తప్పు చెయ్యాలి అనే ఆలోచన వచ్చినోడు కూడా కుక్కిన పేనులా పడుంటాడు. విధి విధానాలు మారాలి. మనం బావున్నాం అది చాలు అనుకుంటూపోతే దేశంలో ఆడజాతి అంతరించిపోతుంది. అప్పుడు భవిష్యత్‌లో మగవారికి సరిపడా ఆడపిల్లలు దొరకరు. అప్పుడు అడవుల్లో జంతువుల మాదిరి దేశంలో పరిస్థితి. అంటే, బలహీన జంతువును బలం కలిగిన జంతువు పీక్కు తిన్నట్టు ఉంటుందన్నమాట. ప్రస్తుతం మన దేశంలో సగం ఈమాదిరి ఉందని నిర్మొఖమాటంగా చెప్పవచ్చు.ఇంకా చెప్పాలంటే ఆడపిల్లల్ని కనడానికి భయపడే పరిస్థితులు లేకపోలేదు.కాకపోతే, పుట్టిన బిడ్డకు ఒడ్ల గింజవేసి చంపేసే ఆరోజుల నుండి పుట్టి ఊయలూగే బిడ్డను తీసుకెళ్లి తన కోర్కెలు తీర్చుకునేంతగా మారింది దేశ భవిష్యత్. తప్పు తెలుసుకోవాలి. తెలియజేసే చర్యలు చేపట్టాలి.'గాంధీ' చెప్పినట్టు ఒక చెంపమీద కొడితే మరోచెంప చూపించే అహింసావాదం లేదిప్పుడు". తల్లడిల్లుతున్న ఆడబిడ్డల తల్లులకు ప్రశాంతత కావాలి. రగిలే గుండెలకు శాంతి కావాలి. ●

# ప్రజావాక్కు



## టర్కీని నిషేధించాలి

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో టర్కీ బహిరంగంగా పాక్‌కు మద్దతు ప్రకటించింది.అంతేకాక పాకిస్థాన్‌కు పలు రకాల ఆయుధాలను సైతం సరఫరాచేసింది. ఇది భారత ప్రజల్లో తీవ్రవ్యతిరేకతకు దారితీసింది.ఫలితంగా, బాయ్ కాట్ టర్కీ అనేనినాదం సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతోంది. టర్కీలో భూకంపం విపత్తు సంభవించినప్పుడు, భారత్ ముందుండి అగ్రరాజ్యాల కంటే మిన్నగా సహాయ సహకారాలను అందించి తన దాతృత్వం, మిత్రవైఖరిని చాటుకుంది. అయితే ఇదంతా మరిచిపోయి టర్కీ ఉగ్రవాదాన్ని పెంచి పోషించే పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు పలకడం సహించరాని విషయం. ఇటువంటి సహాయం పాకిస్థాన్‌పై ఉగ్రవాద దాడులను మరింత ప్రేరేపిస్తుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## పాత స్టేషన్ పాయింట్లు కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఉపాధ్యాయ బదిలీల్లో2021ట్రాన్స్ఫర్స్‌లో బదిలీకాబడి2023 2025 సంవత్సరాల వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్‌కు గురికాబడుతున్న ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారు. వారికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పాత స్టేషన్ పాయింట్లు 2021నుంచి 2023వరకు అనగా రెండు సంవత్సరాల కాలంమాత్రమే వస్తున్నాయి.దీంతో ఆ ఉపాధ్యాయులు బదిలీలలో స్టేషన్ పాయింట్లలో వెనుకబడుతున్నారు. కావున దీన్ని సరిచేసి 2021 లో ట్రాన్స్ఫర్ కాబడి 2023, 2025 సంవత్సరాలలో వరుసగా రెండుసార్లు రేషనలైజేషన్ గురికాబడిన ఉపాధ్యాయులకుపాత స్టేషన్ పాయింట్లు ఎనిమిది సంవత్సరాలు ఇవ్వాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రత్యేక హోదా కల్పించాలి

ప్రాథమిక పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యాసంస్థలలోపాఠశాలస్థాయి,కళాశాల స్థాయిలో, గురుకుల పాఠశాలలో కళాశాలలో లెక్చరర్, టీచర్స్, యూనివర్సిటీ స్థాయిలో డాక్టరేట్‌పట్టా పొందిన వారిని గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలి.విద్యార్థులకు తొలి టీచర్స్ లెక్చరర్స్‌లకు ఆదర్శం. స్ఫూర్తి దాయకంగా ఉంటుంది.

- రాపాక రవీందర్, జనగాం

## నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు సమంజసం కాదు

శ్రీరాముడి జన్మస్థలం మీద నేపాల్‌ప్రధాని ఒలీ శర్మ వివాదాస్పద మాటలు సమంజసంకాదు. భారత్ లోని అయోధ్య రాముడి జన్మస్థలం ఇక్కడ పెద్దఎత్తున దేవాలయం కట్టించా రు. నిత్యం లక్షలాది భక్తులు రామ భక్తితో అయోధ్య వెళుతూ వుంటారు. నేపాల్ ప్రధాని మతి కోల్పోయి శివుడు విశ్వామిత్రులు రాముడు నేపాల్‌లో పుట్టారని మాట్లాడుతూ భారతీయులను రెచ్చగొడుతూ వున్నారు. మొదటి నుండి సంచలన వ్యాఖ్యలు చేయడం వారికి అలవాటుగా మారింది. ఒలి శర్మ హుందాగా ఉంటూ తన మాటలను వెనక్కు తీసుకోవాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఆర్థిక స్వావలంబన

ఉపాధి హామీ కేవలం ఆర్థిక శక్తికి ఇచ్చేది మాత్రమే కాదు. కూలీలా స్వీయ అభిమానంను పెంచేదికూడా. 1982లో వచ్చిన డ్వాక్రా పథకం కానీ శివరామ కృష్ణన్ కమిటీ సిఫారసులతో వచ్చిన చిన్న పరిశ్రమలు ఫామ్ చేసే లేదా వాటికి ఆలంబనగా నిలిచే పథకాలు కానీ మహిళలను శక్తివంతం చెయ్యడానికి అని మాత్రమే గమనించాలి. ఉపా డ్వాక్రాలో లోన్ తీసి దానిలో పాడి పశువులను కొనుగోలు చేసి వాటిని ఉపాధి హామీ ద్వారా షేడ్స్ ఫామ్ చేస్తే జంతు సంపద పెరగడంతో పాటు ఆస్తి నిలబడుతుంది అనేది నిర్వివాదాంశం అంత మాత్రమే కాదు ఉపాధి హామీలో పశువులకు ఉపయోగపడే నీటి తొట్లు నిర్మాణం కూడా చేపట్టవచ్చు. ఇకపోతే గొర్రెల, కోళ్ల పెంపకం వాటికి సంబంధించిన కొట్టాల నిర్మాణం చేపట్టడం ద్వారా కూడా ఆర్థిక స్వావలంబన చేపట్టవచ్చు.

-భారత అవినాష్, జనగామ

## డిఏ బకాయిలు చెల్లించాలి

కరోనా సమయంలో నిలిపివేసిన 18 నెలల డిఏ బకాయిల చెల్లింపు విషయంలో నేషనల్ కౌన్సిల్ అఫ్ జాయింట్ కన్సల్టేటివ్ మెషినరీ స్టాండింగ్ కమిటీ 63 వ సమావేశంలో ప్రభుత్వం తిరిగిచెల్లించాలి అనివాక్కాణించడం కొంచెం సహృదయనతో ఆలోచించవలసిన విషయం.ఆ సమయములో చాలా కుదేలైన అర్థిక వ్యవస్థవల్ల ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. అంతేకాని ఎవ్వరి జీతాలు ఆపలేదుకదా. సరిఅయిన పనులు లేక దుర్భర స్థితిలో ఉన్న జనాలను, వ్యవస్థలను చూసాం. 8వ వేతన సంఘం పూర్తిగా అమలు చేయాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జనాభా నియంత్రణపై అవగాహన పెంచాలి



రామ కిష్టయ్య సంగనభట్ల

నిర్ణీత ప్రాంతంలో నివసించే ఒకే జాతికి చెందిన జీవుల సమూహమే జనాభా.ఒక నిర్ణీత కాల వ్యవధిలో జనాభాలో వచ్చే జననాల సంఖ్యను జనన రేటు అంటారు. ఇందులో సమగ్ర జనన రేటు, విశిష్ట జనన రేటు, శక్త్యర్థ జనన రేటు, జీవావరణ జనన రేటు అనే వివిధ లెక్కింపు విధానాలున్నాయి. అలాగే మరణాల రేటులో సమగ్ర, విశిష్ట, శక్త్యర్థ, జీవావరణ మరణ రేట్లు ఉంటాయి. మరణాల రేటుకంటే జననాల రేటు ఎక్కువ ఉన్నపుడే ఆ జనాభా పరిమాణం పెరుగుతుంది. రోజురోజుకు పెరిగిపోతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను వివరించేందుకు, సమస్యలపై అవగాహన కలిగించేందుకు ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదల, తగ్గుదలకు సంబంధించిన విషయాలపై ప్రజలలో చైతన్యం కలిగించడానికి ఐక్యరాజ్య సమితి 1989లో దీనిని ప్రారంభించింది. 1987న జన్మించిన ఒక శిశువుతో ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరింది. ఆరోజునే ప్రపంచ జనాభా దినంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. 1989 నుండి జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు. ప్రపంచ జనాభాలో 40 శాతం మూడవ ప్రపంచ దేశాలైన ఇండియా, చైనాలలోనే ఉన్నారు. ప్రపంచ జనాభా ప్రతి సంవత్సరం 9కోట్ల 20లక్షలు అదనంగా పెరుగుతోంది. 1850లలో మొదటిసారి జనాభా వందకోట్లను దాటింది. అక్కడి నుంచి కేవలం 150 ఏళ్ల కాలంలోనే 650 కోట్లను దాటేసింది. వచ్చే యాభైఏళ్లలో 900కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఐక్యరాజ్య సమితి నివేదిక ప్రకారం 2024కల్లా భారత్, చైనాల జనాభా 1.44 బిలియన్లుగా ఉంటుంది. అప్పటికే చైనా జనాభాను మించుతుంది. భారతదేశంలో 1872నుంచి 2011 వరకు మొత్తం 15 పర్యాయాలు జనగణన చేశారు. 2011లో 15వసారి 28 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనగణన నిర్వహించారు. అప్పటికి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఉంది. భారతదేశంలో తెలంగాణ 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత జనగణన ఒక్కసారి కూడా చేపట్టలేదు. 2011 గణాంకాల ప్రకారం భారతదేశ జనాభా 1,21,05,69,573. తెలంగాణ రాష్ట్ర జనాభా 3,51, 93,978. తెలంగాణ ప్రస్తుత జనాభా 3,50,03,674. ఖమ్మం జిల్లాలో 327 గ్రామాలను (7 మండలాలు) ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. 2011లో భారతదేశ జనాభా వృద్ధిరేటు 17.7శాతం. రాష్ట్రంలో 2011 మధ్య కాలంలో జనాభా వృద్ధిరేటు 13.58 శాతం. 2011 లెక్కల ప్రకారం భారత్‌లో సగటు పట్టణ జనాభా శాతం 31.2 ఉండగా, రాష్ట్రంలో పట్టణ జనాభా శాతం 38.67గా ఉంది. అంటే రాష్ట్ర పట్టణ జనాభా జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నట్లు గమనించవచ్చు. రాష్ట్రంలో గ్రామీణ జనాభా ప్రస్తుతం 213.95 లక్షల మంది. రాష్ట్ర మొత్తం జనాభాలో గ్రామీణ జనాభా వాటా ప్రస్తుతం 61.12 శాతం. 2020



మార్చి నాటికి ప్రపంచ జనాభా7.8 బిలియన్లకు చేరినట్లు అంచనా. 2023 వరకు 8 బిలియన్లకు, 2037 వరకు 9, 2055 వరకు 10 బిలియన్లకు చేరనున్నట్లు అంచనా. యునైటెడ్ నేషన్స్ డాటా ప్రకారం 2020 జూలై 9 నాటికి భారత జనాభా 1,380,270,828 ఉన్నట్లు అంచనా. అంటే ప్రపంచ జనాభాలో ఇది 17.7 శాతం. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలకపాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. ప్రపంచ జనాభా మొత్తంగా అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతోంది. అవసరాలు తీర్చే వనరులు ఆ స్థాయిని అందుకోలేకపోతున్నాయి. ఆశలు, ఆకాంక్షలు అపరిమితం అయిపోతున్నాయి. తీర్చగలిగే సంపద, సేవలు, సరుకులు అంతరించిపోతున్నాయి. పర్యవసానం జన విస్ఫోటనం. ప్రజలు భూమికి భారమై, శాపమైపోతున్నారు. కనుకనే దేశాలమధ్య జల, జన యుద్ధాలు, ఆధిపత్య పోరాటాలు, భూమి, సహజ సంపదలను దోచుకోవడాలు, దాచుకోవడాలు జరుగుతున్నాయి. జనాభా పెరుగుదల ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల కంటే చాలా ఎక్కువగా ఉంటోంది. అందువల్ల డిమాండ్ అధికంగా పెరిగి సప్లై తగ్గుముఖం పట్టడంతో ధరలు పెరిగిపోతున్నాయి. డిమాండ్, సప్లయిల మధ్య అగాధం పెరిగిపోతోంది. పర్యవసానంగా ఉన్నవాడు కొనుక్కోగలుగుతున్నాడు. లేనివాడు ఆకలికి గురి అవుతున్నాడు. కనుక ప్రపంచంలో అనేకచోట్ల ఆకలిచావులు సంభవిస్తున్నాయి. ఆఫ్రికా దేశాలలో సంభవించే లక్షల ఆకలి చావులే దీనికి సాక్షీభూతాలు. ప్రకృతి వనరులకు సహజ సంపదలకు, జల, భూవనరులకు ఒక పరిమితి ఉంది. అవి ఒక పరిమితికి మించని జనాభా అవసరాలకు మాత్రమే ఉపకరించబడతాయి. ఆ పరిమితికి మించి జనాభా ఉంటే నిరుపయోగస్థాయికి చేరుకుంటాయి. పైగా మితిమీరిన సేద్యం, వినియోగం, దుర్వినియోగం వలన భూసారం తగ్గి తరుగుదల కాలుష్యం చోటు చేసుకుంటాయి. సంపదలు సరిపోవు.ఆపైన దారిద్ర్యం, ప్రకృతి వైపరీత్యాలతో పాటు ఒకరి నొకరు దోచుకోవడాలు,మోసాలు, దౌర్జన్యాలు, దొంగతనాలు చోటు చేసుకుంటాయి. సమాజం అదుపు తప్పుతుంది. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోకుంటే ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరవు రక్కసులు పడగలు విప్పడం అనివార్యం అనడంలో సందేహం అక్కర లేదు. ప్రపంచంలోనే కుటుంబనియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కొరకై నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. కారణాలు ఎవయినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రాకపోవడం, ప్రభుత్వ పథకాలలో అవకతవకలు, పారదర్శకత లోపించడం, మూఢనమ్మకాలు, అవిద్య, స్త్రీ సాధికారిత లేకపోవడం లాంటివి అవరోధాలైనాయి. భారత్‌లో జనాభా నియంత్రణ పథక అమలు వల్ల మన ఆర్థిక రంగానికి అనుగుణంగా అన్ని కోణాలలో తీర్చిదిద్దడం, ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడం,జన జీవన శైలిని, ప్రమాణాలను వృద్ధి పర్చడం జరిగింది. ఈ భూమ్మీద వందకోట్ల మందికి పౌష్టికాహారం దొరకడం లేదు. 40 కోట్ల మందికి ఆహారం దొరకడం లేదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని అధిక జనాభాగల దేశాలు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు మూఢనమ్మకాలను వీడి,కులాలకు, మతాలకు అతీతంగా కుటుంబ నియంత్రణ పథకాలను ఆచరించాలి.మహిళా సాధికారిత పెంచాలి. స్త్రీ విద్యను ప్రోత్సహించాలి. స్త్రీ విద్యావంతు రాలైతే సమాజం ఉన్నతస్థాయికి చేరడం ఖాయమని గ్రహించాలి. విద్యా వ్యాప్తిచేసి ప్రతిఒక్కరు మానవ వనరుగా మారిన రోజున దేశాభ్యుదయానికి ఎన్నో మార్గాలున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. ●


గుంటూరు వార్త



# విద్యా వ్యవస్థ బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుంది

## రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బాపట్ల, జులై10, ప్రభాతవార్త:** విద్యా వ్యవస్థ బాగుంటేనే, దేశ భవిష్యత్తు బాగుంటుందని, విద్యా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ 2.0 జిల్లా స్థాయి కార్యక్రమం గురువారం కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. తొలుత తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తమ తల్లులకు పాదాభి



వందనం చేయగా, తమ పిల్లలు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలంటూ ఆశీర్వదించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో వేడుకగా చేశారు. విద్యార్థుల ప్రగతి నివేదికపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించి విద్యార్థుల తల్లిదండ్రులతోనూ ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, సమస్యలు ఉంటే చెప్పండి తక్షణమే పరిష్కరిస్తామని తల్లిదండ్రులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఏకరూప దుస్తులు, బూట్లు, తదితరమైనవి అందరికీ అందాయా అంటూ తల్లిదండ్రులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేదరమెట్ల, తమ్మవరం, సోమవారం పలు గ్రామాలలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా మంత్రి పంపిణీ చేశారు. అసిస్ట్ సంస్థ, మంత్రి గొట్టిపాటి స్నేహితులు కలిసి రూ.4,500 లు విలువచేసే సైకిల్ ను ఒక్కొక్క విద్యార్థికి ఒకటి చొప్పున మంత్రి చేతుల మీదుగా 452 సైకిళ్లను పంపిణీ చేశారు. వివిధ క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటే విధానంపై విద్యార్థులందరికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తు నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తల్లిదండ్రులుగా మీరు పడుతున్న కష్టం మీ పిల్లలకు ఉండరాదని, రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గుర్తించి బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన వివరించారు. జిల్లాలో 1.60 లక్షల మందికి తల్లుల బ్యాంకుఖాతాలకు ప్రభుత్వం నుంచి నగదు బదిలీ అయ్యిందన్నారు. విద్యార్థులందరికీ తల్లికి వందనం పేరుతో నగదు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అర్హులైన వారికి నగదు రాకపోతే త్వరలో వారందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుకానుందన్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ నేటి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. కష్టపడి చదువుకున్నప్పుడే మీ కోరికలు, కలలు, లక్ష్యలను మీరు చేరుకోగలరన్నారు. విద్యకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహం అందిస్తూ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. అన్నిటికంటే విద్యారంగంపైనే రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి రూ.కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు. పిల్లల మంచి భవిష్యత్తు కొరకు పిటిఎం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారి మానసిక పరిపక్వత, ప్రవర్తన, సంస్కృతి, ఎదుగుదల పరిస్థితిపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించే మంచి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివితే ఉన్నతమైన స్థితికి వెళ్లే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మత్తు పదార్థాలు, మొబైల్ ఫోన్ లకు బానిసలు కావద్దు, మీ జీవితాన్ని వృధా చేసుకోవద్దని వివరించారు. మాదకద్రవ్యాల నిరోధానికి అన్ని పాఠశాలల్లో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేశామన్నారు. మీ ముందు ఉన్న అవకాశాలను విద్యార్థులు అంది పుచ్చుకుని ఎదిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, ఎంపీపీ సాదినేని ప్రసన్న కుమారి, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు అంజనాదేవి, ఎంపీడీవో, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవానికి నాందిగా మెగా పీటీఎంలు : చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ, జులై10, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి లోకేష్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మెగా 'పేరెంట్, టీచర్స్ మీటింగ్'లు విద్యావ్యవస్థలోనే కొత్త విప్లవానికి నాంది కలిసి భోజనం చేశారు. జీ.వీ మాట్లాడుతూ విద్యాశాఖామంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు గిన్నిస్ బుక్ రికార్డు దిశగా ఒకే రోజు 2 కోట్ల మందితో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా



కాబోతున్నాయని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని 1వ వార్డు బాలికల ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించి భవిష్యత్‌లో ఏం కావాలనుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. గత వైకాపా పాలనలో విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి లోకేష్ చేపడుతున్న సంస్కరణల వల్ల విద్యారంగం గాడినపడిందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి : పల్నాడుజిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**సత్తెనపల్లి, జులై 10 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. గురువారం సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. బడి నుండి పిల్లలు రాగానే వారితో ఒక అర్ధగంట పాటు సంతోషంగా గడపాలన్నారు. వారానికి ఒకసారి



ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పిటిఎం 2.0 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఆట పాటలలో రాణించా లన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని బాగా రాణించాలన్నారు. క్రమశిక్షణ లేని విద్యతో ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు వస్తున్నాయన్నారు. పాఠశాలను సందర్శించి పిల్లల చదువు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో సున్నితంగా ప్రవర్తించాలని, గురువుల ప్రవర్తనను పిల్లలు అనుకరిస్తారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ అరుణ్‌బాబు విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

## మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ నాగలక్ష్మీ

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని రాష్ట్రపౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. గురువారం తెనాలిలోని రావి సాంబయ్య పురపాలక ఉన్నత పాఠశాలలోజరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0) లో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారులవ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్లమనోహర్ జిల్లా కలెక్టర్ ఎస్‌నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఈగల్ విభాగం ఎస్పీనరేష్ తో కలసి పాల్గొన్నారు.**

**గుంటూరు ప్రభాతవార్త ప్రతినిధి**

ఈ సంధర్భంగా జరిగిన సభలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్లమనోహర్‌మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను, పూర్వ విద్యార్థులను, దాతలను పాఠశాల అభివృద్ధిలో భాగ స్వామ్యం చేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలుని ర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించటానికి కష్టకాలంలో సైతం రూ. 36,000 కోట్లు ప్రభుత్వం కేటాయించటం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమ్మకు వందనం పథకాన్ని అమలు చేశారు. తెనాలి నియోజకవర్గంలో 23,200 మంది పిల్లలకు సుమారు రూ. 32 కోట్లు కేటయించటం జరిగిందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ డొక్కాసీతమ్మ స్ఫూర్తితో పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకంకు ప్రతినెల రాష్ట్రంలోని 41,000 పాఠశాలలు, 4000 సంక్షేమ హాస్టల్స్ కు 25 కేజీల 57,57,000 సన్న బియ్యం బస్తాలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ద్వారా సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచిగా చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు తరుచు పాఠశాలకు వచ్చి పిల్లల విద్యాభోదన, పాఠశాల మౌలిక సదుపాయాలను పరిశీలించి అవసరమైన సూచనలు అందించాలన్నారు. షైనింగ్ స్టార్ కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని, దీనిలో ఎక్కువ మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. తెనాలి నియోజకవర్గంలో వైద్య, విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో మౌళిక సౌకర్యాలు కల్పించి మోడల్ గాతీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించటం జరుగుతుందన్నారు. రావిసాంబయ్య పురపాలక పాఠశాలలోను 686 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడమౌలిక సౌకర్యాలు కల్పనకు దాదాపు రూ.35 లక్షల మేర నిధులు అవసరమనితెలిపారని, రానున్న సంవత్సరకాలంలో పనులు పూర్తి అయ్యేలా చర్యలుతీసుకుంటామన్నారు. పాఠశాలలో విద్యుత్ పరికరాల మరమ్మత్తుల కోసం రూ.5లక్షల నిధులను మున్సిపల్ శాఖ ద్వారా వెంటనే మంజూరు చేయటంజరుగుతుందన్నారు. అదే విధంగా నెస్లే కంపెనీ తెనాలి పరిధిలోని పదిపాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు అందిస్తుందని, ఇక్కడ పాఠశాలకు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను చదువుతో పాటు, కళల్లోను, క్రీడల్లోనుప్రోత్స హించాల్సిన అవసరం ఉందన్నారు. తెనాలిలో ఎందరో క్రీడల్లో, కళల్లో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు ఉన్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలోరాజకీయ ముసుగులో కొంతమంది యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయాలు పాల్పడన్నారు. కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంగా సమాజానికి చేటు చేసే గంజాయి, డ్రగ్స్ అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి, డ్రగ్స్ విక్రయించే వారిపై కఠినమైన సెక్షన్లు క్రింద కేసులు నమోదుతోపాటు, వారి ఆస్తులను జప్తు చేస్తున్నామన్నారు. యువత మత్తుపదార్థలకుబానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోరాదని, తల్లిదండ్రులు పిల్లలనుగ మనిస్తూ ఉండాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు స్పీకర్ గా ఉన్నసమయంలో తెనాలి పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో రహదారులనుఅభివృద్ధి చేయటం జరిగిందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెనాలిలో తడి, పొడి చెత్త వేరు చేసే డస్ట్ బిన్ విధానంను అమలు చేయటం జరిగిందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలలో శిక్షణ అందించాలన్నారు. ఇటీవలే తెనాలి యువతకు, డ్వాక్రా మహిళలకు నైపుణ్యాభివృద్ధికి భవనం, స్థలాలను దాతలు అందించారన్నారు. ఇదే స్ఫూర్తితో పాఠశాలలోని పూర్వవిద్యార్థులు, దాతలు అభివృద్ధి పనులకు సహకారం అందించాలన్నారు. సంక్షేమపథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరి అందిస్తున్నామని, అమ్మకు వందనం పథకం సాంకేతిక కారణాలతో నగదు జమ కానీ వారికి వాటిని సరి చేసి అందించటం జరుగుతుం దన్నారు. పాఠశాల అభివృద్ధి విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలన్నారు.

**జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ** విద్యార్థులచదువుతో పాటు ఇతర అంశాల్లో ఉన్న ప్రావీణ్యంను తెలుసుకొని వారిఅభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యులను చేయలనేఉద్దేశ్యంతోనే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలోతల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పేరేంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0) నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలో 5047పాఠశాలలు, 155 జూనియర్ కళాశాలలో మెగా పేరేంట్స్, టీచర్స్ మీటింగ్ 2.0జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థికి హోలిస్టిక్ ప్రోగ్రెస్‌కార్డులు, హెల్త్ కార్డులు ఇచ్చి తల్లిదండ్రులకు వివరించటంజరుగుతుందన్నారు. పర్యావరణం పరిరక్షణ ప్రాధాన్యతను విద్యార్థులకుతెలియజెసి వారిని భాగస్వాములను చేయటానికి గ్రీన్ పాస్ పోర్టుకార్యక్రమం ద్వారా మొక్కలు పెంపకం చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో 49,000 వేల మంది గ్రీన్ పాస్ పోర్టు కార్యక్రమంలో నమోదుచేసుకోగా 79,000 మొక్కలు పంపిణీ చేయటం జరిగిందన్నారు. వీటిని మూడుసంవత్సరాల పాటు విద్యార్థులు పర్యవేక్షిస్తారని, గ్రీన్ పాస్ పోర్టుద్వారా ఉపాధ్యాయులు పాయింట్లు కేటాయించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు డా. సర్వేపల్లి రాధ కృష్ణ విద్యా మిత్రా పథకంద్వారా స్కూల్ యూనిఫాం, బెల్ట్, షూస్, టెక్ట్స్, నోట్ పుస్తకాలుఅందిస్తున్నారన్నారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంకు పౌరసరఫరాలశాఖ మంచి క్వాలిటీ సన్నబియ్యంను అందిస్తుందన్నారు. పాఠశాలకు వచ్చేకుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదని తల్లికి వందనం




ద్వారాకుటుంబంలో పాఠశాలకు వచ్చే ప్రతి పిల్లవాడికి రూ.15,000 ఇస్తుందని, ఇప్పటివరకు జిల్లాలో దాదాపు 1,60,000 పిల్లలకు ఇవ్వటం జరిగిందని, మొదటి తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం వారికి అడ్మిషన్లు పూర్తి అయిన వెంటనే మంజూరుచేయటం జరుగుతుందన్నారు. సాంకేతిక ఇబ్బందులతో నగదు జమలు ఆగినతల్లిదండ్రులు సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే వాటిని సరిచేసిఅందించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాపౌట్స్ శాతం తగ్గించటానికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈగల్ విభాగం ఎస్పీ నగేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని వీలైనంతత్వరగా గంజాయి రహితంగా తీసుకురావటానికి ఎన్ఫోర్స్మెంట్ తో పాటు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సింగిల్ విండోఇన్ఫర్మేషన్ గా ఒక టోల్ ఫ్రీ నెం 1972ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మీరు మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఈనెంబరు కు తెలియజేయవచ్చు అని, అలాగే డ్రగ్స్ కు అడిక్ట్ అయిన వారినిరిహాబిలిటేషన్ సెంటర్స్ లో చేర్పించాలన్నా 1972 టోల్ ఫ్రీ నెంబరులోసంప్రదించవచ్చన్నారు. రాష్ట్రాన్ని అతి త్వరగా డ్రగ్స్ ఫ్రీరాష్ట్రంగా తీసుకొని రావటానికి మీ సహకారం అందించాలన్నారు. స్కూలులోనలుగురు బాలురు, నలుగురు బాలికలు, ఇద్దరు టీచర్లతో డ్రగ్స్ ఫ్రీస్కూలుగా తీసుకువస్తామన్నారు. అలాగే స్కూలుకు 100 మీటర్ల పరిధిలోటుబాకోకు సంబంధించిన సిగరెట్స్. గుట్కా తదితర కొనుగోళ్ళుఉండకూడదన్నారు. ఇది చాలా తీవ్రమైన సమస్య, చదువుకున్నవారికి విచక్షణజ్ఞానం ఉంటుందని, కాని వారే డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారన్నారు. మిమ్మలను ప్రొటెక్ట్ చేసుకోవడమే కాకుండా చుట్టుపక్కల వారని కూడడ్రగ్స్ తీసుకోకుండా చూడల్సిన బాధ్యత ఉందన్నారు. సమావేశంలో డ్రగ్స్, గంజాయి పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తొలుత పాఠశాలలో మొక్కలు నాటారు. సమావేశం అనంతరం రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారులవ్యవహారాల శాఖా మాత్యులు నాదెండ్లమనోహర్, జిల్లా కలెక్టర్ ఎస్‌నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఈగల్ విభాగం ఎస్పీనరేష్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలసి మధ్యాహ్న భోజనంచేశారు. సమావేశంలో తెనాలి మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్‌లక్ష్మీ పతి జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకా, రాష్ట్ర మహిళా కమిషన్‌మాజీ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, తహశీల్దార్ గోపాల క్రిష్ణ, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు భారతి, కౌన్సిలర్ మాలేపాటి హరి ప్రసాద్, విద్యార్థులు, తల్లితండ్రులు, పూర్వ విద్యార్దులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం : నగర కమిషనర్

**గుంటూరుతూర్పు, జులై 10 ప్రభాతవార్త :** విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకం కనుకనే రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కల్పనకు అధిక ప్రాధ్యానత ఇస్తున్నారన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి మొక్కను అందించి వారికి పర్యావరణం పట్ల భాధ్యత తెలియచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందిస్తూ, వారిలోని ప్రతిభను గుర్తిస్తే వారు



ఏర్పాటు చేసిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఏటుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్ లో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దబడడానికి ఉపాధ్యాయుల స్ఫూర్తి ఎంత కీలకమో తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ప్రధానమన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రపంచ దేశాల్లోని మెరుగైన విద్యా విధానాలను పరిశీలించి, రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా ప్రభుత్వ స్కూల్స్ ని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ, మౌలిక వసతుల ఉన్నంతంగా అభివృద్ధి చెందుతారన్నారు. ప్రభుత్వ స్కూల్స్ లో చదివి, ఉపాధ్యాయుల ప్రోత్సహం వలన ఐఏఎస్ అధికారిగా నిలిచానన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను షోకేస్ లో బొమ్మలుగా చూడకుండా వారికీ సమాజం పట్ల అవగాహన కలిగేలా చూడాలన్నారు. ఏటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంపై వారికి, ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, ప్రధానోపాధ్యాయులు వై.వాణి, విద్యాకమిటి చైర్మన్ రోజాకుమారి, స్థానిక పెద్దలు దాసరి వాసు, డేగల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబాకు సామూహిక పూజలు


**గుంటూరు కల్చరల్, జులై 10, ప్రభాతవార్త :** స్థానిక సిద్దార్థనగర్ 11వ లైనులోని శ్రీ కనకమహాలక్ష్మి మందిరంలో గురు పౌర్ణమి సందర్భంగా వ్యవస్థాపకులు ఘంటసాల విజయస్వామి ఆధ్వర్యంలో సువాసినులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష హారతి అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ జరిగింది.



## పెదవడ్లపూడి సాయి మందిరంలో

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**మంగళగిరి, జులై 10, ప్రభాతవార్త :** పెదవడ్లపూడి భగవాన్ శ్రీ సత్య శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పర్వదినాన్ని



పురస్కరించుకొని గురువారం సాయినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున కాగడా హారతితో పూజలు ప్రారంభమయ్యాయి. బాబా వారికి పంచామృత అభిషేకము, అన్నాభిషేకము, విశేష అలంకరణ, పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు. దీంతో మందిరం భక్తులతో కిక్కిరిసిపోయింది. సుమారు 12 వేల మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. విజయవాడ యూ బ్లడ్ సంస్థ ప్రతినిధి యలమంచిలి రమేష్, మాజీ ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి తదితర ప్రముఖులు బాబా వారిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మందిరం నిర్వాహకులు పాతూరి శ్రీనివాసరావు, సాయి భక్త బృందం ప్రతినిధులు గడ్డిపాటి సాంబశివరావు, అన్నే శరత్, యేళ్ళ ప్రవీణ్, నెప్పలి ప్రసాద్, అన్నే ధనుంజయ్, జవ్వాది సుబ్బారావు, ముసునూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గుంటూరు విద్య, జులై 10, ప్రభాతవార్త :** స్థానిక నెహ్రూనగర్ 7వ లైన్‌లోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాల్లో గురువారం పేరెంట్స్ టీచర్స్ మీట్ కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కె.కిరణ్‌బాబు ఆధ్వర్యంలో, స్థానిక కార్పొరేటర్ ఏ.కనకదుర్గ, మార్కెట్‌బాబు, టిడిపినాయకులు గూడూరు వాణి, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు ఎం.సుబ్బయ్య తదితరులు కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులు సక్రమంగా



సమయానికి పిల్లలను పాఠశాలకు పంపాలని వక్తలు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల్లోనే పిల్లలు తినేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చదువుల్లో కాస్త వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్‌బాబు వెల్లడించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు. పిల్లల చదువులు గురించి వాళ్ల పురోగతి గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

# ప్రధాన రోడ్ల వెంబడి ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలి : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరుతూర్పు,10జులై,ప్రభాతవార్త:** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన రోడ్ల వెంబడి ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక సిబ్బందే తొలగిస్తారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం



కెవిపి కాలనీ, జోసఫ్ నగర్, కావేరి కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రధాన రోడ్ల ఆక్రమణలను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో త్వరలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటు చేయనున్నామని, ట్రాఫిక్ కి, డ్రైన్ల వ్యర్ధాలు తీయడానికి ఆటంకంగా ఉన్న రోడ్, డ్రైన్ల ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. ఆయా ఆక్రమణదారులు నగరపాలక సంస్థ ఏర్పాటు చేయనున్న వెండింగ్ జోన్లలో వ్యాపారం చేసుకోవడానికి వెండింగ్ కార్డ్ ల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది తమ పరిధిలో ఆక్రమణదారులకు ఆక్రమణలు తొలగించుకోవాలని నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం జోసఫ్ నగర్ ప్రజలు అనధికార నిర్మాణాలపై ఫిర్యాదు చేయగా నేరుగా పరిశీలించి, సదరు నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుండి అనుమతులు పరిశీలించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పారిశుధ్య పనులపై ప్రజారోగ్య అధికారులతో మాట్లాడుతూ ప్రజలు రోడ్ల మీద వ్యర్ధాలు వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో బహుళ అంతస్తు లేదా ఇతర భవనాలు డ్రైన్లను కవర్ చేస్తూ రోడ్ల మీదకు ర్యాంప్ లు నిర్మాణం చేయకుండా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈ వెంకట రమణ, ఏసిపి వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎంతో అవసరం

## - ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**కారంపూడి, జులై 10 ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎంతో అవసరమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కారంపూడిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులంలో మెగా పేరెంట్స్ టీచర్ల మీట్ 2.0 జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం





విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవడానికి పాఠశాల అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్, ప్రిన్సిపల్ వనపాల్‌రెడ్డి, ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, సీహెచ్‌ఓ మల్లయ్య, లాలునాయక్, టీడీపీ నేతలు ఉన్నం లక్ష్మీనారాయణ, బొల్నేడి శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గాడిపర్తి రమాదేవి పూర్ణయ్య, బొమ్మిన శేషగిరి, గోళ్ల సురేష్‌యాదవ్, కర్ణ సైదారావు, కాటంరెడ్డి నాగలక్ష్మి, మాజీ ఎంపీపీ నాగులునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**విజయపురిసౌత్, జులై 10 ప్రభాతవార్త:** విజయపురిసౌత్ పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో మెగా పేరెంట్స్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాగర్ క్యాంపు-1, 2 పాఠశాల, లంకమోడు పాఠశాలలకు ముఖ్య అతిథులుగా ఏపీఆర్‌డీసీ అధ్యాపకులు వెంకట్రామిరెడ్డి, టీడీపీ మాచర్ల మండల అధ్యక్షులు నేరేటి వీరాస్వామి, విజయపురిసౌత్ టౌన్ ప్రెసిడెంట్ బొల్లా చౌదరి, తోటకూర పరమేశ్వరరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యలో వినూత్న సంస్కరణలతో అనేక పథకాల ద్వారా విద్యా ప్రమాణాలు పెంచేందుకు శ్రమిస్తున్న మంత్రి నారా లోకేష్ భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణ అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని కోరారు. మన ఎదుగుదలను కోరుకునేది మన గురువులే. మనకు నడక, బాధ్యత నేర్పేది అమ్మ. తల్లి పట్ల గౌరవం పెంచడానికే తల్లికి వందనం. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం. గత ప్రభుత్వంలో నాణ్యత లేని యూనిఫాంలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతోపాటు ఆటలు, పాటలు, యోగా నేర్పిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంత అవసరమో వివరించారు.



అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరోజిని ఆధ్వర్యంలో పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పాతలవత్ రాంచంద్‌నాయక్, సింహాద్రి, బి.సత్యరావు, సాంబశివరావు, కళాశాల సిబ్బంది లింగేవ్వర్, బాషా, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్, హెచ్‌ఎం మల్లికార్జునరావు, పూర్వ విద్యార్థుల సంఘ కార్యదర్శి రమేష్‌నాయుడు, ప్రజాప్రతినిధులు వంగిపురపు పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ లింగయ్య యాదవ్, ఆడెపు కోటయ్య, కట్టా రాజు, ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మస్తాన్‌వలి, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు అప్పలరాజు, పి.శ్రీనునాయక్, ఎం.కోదండనాయక్, అప్పలరాజు, రామారావు, రాంబాబు, మల్లె కోదండ, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపాకు కార్యకర్తలే కొండంత బలం : మాజీ ఎమ్మెల్యేలు


**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలే కొండంత బలమని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎం.పి. మోదుగుల



వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ అనే అంశంపై విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిశీలకులు పూనూరు గౌతమ్‌రెడ్డి హాజరయ్యారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ వలన కలిగిన నష్టాన్ని వివరించారు. రాబోయే కాలంలో కార్యకర్తలకే పార్టీ పగ్గాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలకు రెండు లక్షల 70 వేల కోట్లు అనేక పథకాల రూపంలో ఇచ్చామని, అయితే అవి వాలంటీర్ల ద్వారా ఇవ్వడం వలన కార్యకర్తలు, నాయకులు డమ్మీలుగా మిగిలిపోయారన్నారు. దీంతో ఓట్లు ప్రజలను అడగలేకపోవడం వలన నష్టం జరిగిందన్నారు. ప్రస్తుతం పోలీసుల కేసులను పెట్టించుకుంటుంది కార్యకర్తలేనని, వాలంటీర్లు ఎక్కడ ఉంటున్నారో కూడా తెలియదన్నారు. రాబోయే కాలంలో ఇటువంటి పొరపాటు పార్టీ చేయదని వివరించారు. మాజీ ఎం.పి. మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నాయకులకు, పార్టీకి కార్యకర్తలే బలమని అన్నారు. చరిత్ర తిరగరాసే విధంగా వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. పని చేసే ప్రతి కార్యకర్తను భుజాన మోస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారని నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. కేసులు ఎన్ని పెట్టినా భయపడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులు ఇ.ఎం.స్వామి, ఖాజావలి మాస్టారు, సుజాత పాల్, పాలపర్తి వెంకటేశ్వరరావు, ఎన్.కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించిన తెదేపా నాయకులు

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య నాయకత్వంలో గురువారం నిర్వహించారు. మండలంలోని కె.ఎం. అగ్రహారం, పమిడిపాడు గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని




నిర్వహించారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మంచి ప్రభుత్వానికి అందరూ అండగా నిలవాలని వారు కోరారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచడం జరిగిందన్నారు. తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి తల్లికి వందనం నగదును జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మరికొద్ది రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి చేసే ఇటువంటి నాయకుడు ఉన్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య తెలియజేశారు.

# విద్యార్థులే దేశ భవిష్యత్తు

## డాక్టర్ సింగరాజు సాయికృష్ణ

**నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త :** విద్యార్థులే దేశ భవిష్యత్తు అని అనన్య హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ సింగరాజు సాయికృష్ణ అన్నారు. గురువారం రామిరెడ్డిపేటలోని ప్రాథమిక పాఠ శాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. సమాజం



పట్ల అంకితభావం ఉండాల న్నారు. దేశ భక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. ఆదర్శవంతమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కమిటీలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వీరవల్లి వంశీ, అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, మిరియాల వెంకటసుబ్బమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్స్‌లో అగ్రో ప్రైమ్‌డే డీల్స్‌ను మిస్‌కాకండి

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** జూలై 12 నుండి 14 వరకు జరిగే ప్రైమ్‌డే 2025కి సిద్ధంగా వుండాలని ఈ మూడురోజులు యాపిల్, శాంసంగ్, సోనీ, వన్‌ప్లస్, జెబిఎల్, ఎల్జీ వంటి అగ్రబ్రాండ్స్ నుండి కొత్త స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్స్, స్మార్ట్‌టివిలుపై సాటిలేని డీల్స్ అందుకోవాలని అమేజాన్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. వినియోగదారులు ఎలక్ట్రానిక్స్ పై విస్తృత ఎంపికలపై ప్రముఖ డీల్స్‌ను అందుకొని ఆనందించాలన్నారు.

# గురుపౌర్ణమి ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జులై10, ప్రభాతవార్త:** గురుపౌర్ణమి చాలా విశేషమైన రోజని, ఈనాడు మహర్షులు, యోగులు, తపస్సంపన్నులతో పాటు విద్యనేర్పిన గురువులను స్మరించుకోవడం, వారిని పూజించడం వలన సద్గతులు ప్రాప్తిస్తాయని ప్రత్తిపాటి తెలిపారు. గురుపౌర్ణమి సందర్భంగా



పట్టణంలోని పురుషోత్తమపట్నంలో వేంచేసియున్న సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్తిపాటి ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారి విగ్రహానికి అభిషేకం చేశారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలను ఆయన భక్తులతో కలసి పరిశీలించారు. సాయినాధుని పల్లకీ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన భక్తులకు స్వయంగా వడ్డించారు. ఆలయ ఆవరణలో ఏకశిలా విగ్రహానికి భూమిపూజ చేశారు. ప్రత్తిపాటికి ఆలయకమిటి ఛైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు, కమిటి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బాబాను పట్టణం, నియోజకవర్గ పరిధిలోని వేలాదిమంది భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలను గైకొన్నారు.

# గురువులను సత్కరించిన బిజెపి ఓబిసి ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు

**చిలకలూరిపేట, జులై10, ప్రభాతవార్త:** గురుపౌర్ణమి వ్యాసమహర్షి పుట్టినరోజు సందర్భంగా తమ గురువులైన సిఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వెంకటనారాయణ,



ప్రముఖ సాహితీవేత్త, తెలుగు అధ్యాపకులు డాక్టర్ పివి సుబ్బారావులను బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి ఓబిసి ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు గురువారం సత్కరించారు. ఈ సందర్భంగా తోటకూర వెంకటనారాయణ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాతమన సమాజంలో, మన సంస్కృతిలో గురువుకి అంతటి ప్రాధాన్యత ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్, స్థానిక నాయకులు కుప్పం కళ్యాణదుర్గారావు, ఆర్ఎస్ఎస్ నాయకులు పోలూరి శ్యాంమోహనరావు, ఇతర సంఘాల నాయకులు సాతులూరి రవి, కె పుల్లారావు, జి బాలకృష్ణ, పి బాబూరావు, షేక్‌మహబూబ్ సుభాని, మాచర్ల శ్రీనివాసరావు, ఎ అంజనేయులు, రాయుడు, చైతన్య, వరుణ్, వి జయరాజ్ తదితరులు పాల్గొని గురువులను సత్కరించారు.

# రాష్ట్ర బేస్‌బాల్ పోటీలకు డిఆర్ఎన్ కళాశాల విద్యార్థి రాజా ఎంపిక

**చిలకలూరిపేట, జులై10, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాలలో 3వ సంవత్సరం డిగ్రి చదువుతున్న డి రాజా ఎంపికైనట్లు కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత గురువారం తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లా ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనపరచడం వలన ఈనెల 12వ తేదినుంచి అనంతరంపురం జిల్లా కదిరి పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టులో రాజా ఎంపికయ్యాడని ఆమె తెలిపారు. కాగా రాజాని గురువారం చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, కార్యదర్శి యంవివిఎస్‌కుమార్, సహాయ కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, కోశాధికారి బచ్చు రామలింగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బైరా సుజాత, కళాశాల ఫిజికల్ డైరక్టర్ ప్రవీణ్‌లు రాజాని అభినందించారు.

# పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక పోటీలు

**నరసరావుపేట టౌన్, జూలై 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జట్టు ఎంపిక కొరకు ఈ నెల 12వతేదీన ప్రత్యేక పోటీలను నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి గురువారం తెలిపారు. గ్రూప్-1లో 15,16,17 సంవత్సరాల వయస్సు, గ్రూప్-2లో 13,14 సంవత్సరాలు, సబ్ జూనియర్స్‌కు సంబంధించి గ్రూప్-3లో 11,12 సంవత్సరాల వయస్సు క్రీడాకారులకు పోటీ ఉంటుందన్నారు. వాటర్ పోలోలో జూనియర్ బాలురు, బాలికలకు మాత్రమే పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లా ఎంపికల కోసం ఒక్కొక్క క్రీడాకారుడు రూ.300లు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన స్విమ్మర్స్ విశాఖపట్నంలో జూలై 19,20 తేదీలలో జరిగే పోటీలలో పాల్గొంటారని సెక్రటరీ వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు.

# టాటా హిటాచీ షిన్‌రాయి ప్రైంసీఇఓ 5 ఆవిష్కరణ

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** నూతన తరహా బ్యాక్హో లోడర్ షిన్‌రాయి ప్రైం సిఇవి 5ను రాజమండ్రిలో ఆవిష్కరించినట్లు టాటా హిటాచీ జిఎం సిదార్థ్ చతుర్వేది తెలిపారు. ఆధునిక టెలీమాటిక్స్ సాంకేతికతతో ఈ బ్యాక్హో లోడర్ అధిక ఉత్పాదకత, తకు ్కవ ఖర్చునిర్వహణ, స్మార్ట్ యంత్ర నిర్వహణతో నమ్మకమైన సేవలందిస్తున్నారు. శక్తివంతమైన జపనీస్ ఇంజన్, హైడ్రాలిక్ సిస్టం, లోతుగా తవ్వడానికి, ఎక్కువ దూరం చేరుకోడానికి పొడవైన 2.47 మీటర్ల బ్యాక్హో బూం, ఇన్‌సైట్ టెలీమాటిక్స్ సదుపాయం, ఎఫ్ఓపిఎస్ క్యాబిన్, బురద ప్రాంతాల్లో పనిచేయడానికి వీలుగా ప్యారల్లోగ్రామ్ డబుల్‌సిలిండర్ లోడర్ ఆర్మ్ డిజైన్‌తో నిబంధనలకనుగుణంగా తక్కువ ఉద్గారాలతో పనిచేసేలా రూపొందించామన్నారు.

# విద్యార్థులు జీవితంలో లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి : డిఎస్పీ

**యడ్లపాడు, జులై 10, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్ధి జీవితములోలక్ష్యాలను ఏర్పాటుచేసుకొని అదిశగా ఉన్నత స్థాయికి చేరాలని, ర్యాగింగ్ చేయడం, ఇతర చెడు అలవాట్లు అయిన డ్రగ్స్,



మందు, సిగరెట్ వాటికి దూరముగా ఉండాలని, విద్యార్దులు మంచి నడవడిక కలిగి తల్లి దండ్రుల పట్ల గౌరవ భావాలు కలిగి మంచి విద్యార్దిగా ఎదగాలని నర్సరావుపేట డివిజనల్ అధికారి కె నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించి, విద్యార్దులకు ప్రభుత్వం అందించిన బ్యాగ్గులను పంపిణీచేసారు. మెగా పేరెంట్స్ డే సమావేశంలో పాఠశాల ఎస్ఎమ్‌సీ ఛైర్మన్ జి ప్రతాప్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దాసరి ప్రభాకర్ పాఠశాల వివరాలను వివరిస్తూ గత సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో 93శాతం సాధించటం జరిగిందని, రానున్న సంవత్సరంలో నూరు శాతం ఫలితాలు సాధించటానికి కృషిచేస్తామని తెలిపారు. పాఠశాలకు అర్‌వో ప్లాంట్ లేనందున దానిని అందజేస్తామని సమావేశంలో మరో ముఖ్య అతిధిగా విచ్చేసిన టీడీపి నేత రాయుడు సమావేశంలో హామీ ఇవ్వటం జరిగింది. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో గురువారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్ఎల్ఏహెచ్‌పి, సిహెచ్‌వో ఎమ్ శివనాగలక్ష్మీ, విశ్రాంత డబ్యూహెచ్‌ఎమ్‌వో సిహెచ్ నాగమల్లేశ్వరీ, మెంబర్స్ సుశీల, రాజారత్నం, వేళంగిణి, ఉపాధ్యాయుల బృంధం, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవి అలకంరణలో శ్రీ పోలేరమ్మఅమ్మవారు

**యడ్లపాడు, 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలోని శ్రీ పోలేరమ్మ అమ్మవారు, పోతురాజుస్వామి వారి దేవస్థానంలో అషాడ మాసం గురు పౌర్ణమి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు శాకాంబరీ దేవిగా అమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.



# పేకాట ఆడుతున్న 6గురుని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**యడ్లపాడు, జులై 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ శివారు ప్రాంతములో కోత ముక్క అడుతున్న ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించటం జరిగిందని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు. సిబ్బందితో కలసి దాడులు నిర్వహించగా అరుగురిని అదుపులోకి తీసుకోవటం జరిగిందని, వారి వద్ద నుండి 14730నగదు స్వాదీనం పర్చుకున్నామన్నారు. సంఘటనపై కేసు నమోదు చేయటం జరిగిందన్నారు.

# శ్రీ గాయత్రీదేవికి ప్రత్యేక పూజలు



పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త: స్థానిక బ్రాహ్మణ బజారులోని శంకరమఠంలో వేంచేసియున్న శ్రీ గాయత్రీదేవి అమ్మవారికి గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించారు. తొలుత అర్చకస్వామి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిన అందంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షుడు పివిఎస్ఎస్‌వి ప్రసాద్ నేతృత్వంలో సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

# కూటమి సర్కార్‌ను ఆశీర్వదించండి

## -తెదేపా నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్

**పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి సర్కార్‌ను ప్రతి



ఒక్కరూ ఆశీర్వదించాలని టిడిపి నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్ అన్నారు. స్థానిక ఐదవ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి సర్కార్ ఇచ్చిన వాగ్దానాలు, అమలు చేసిన తీరును వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని వాగ్దానాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, తదితర హామీలను అమలు చేయడం జరిగిందన్నారు. త్వరలో ఆర్టీసి ఉచిత ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం తదితరాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఇచ్చిన అన్నీ వాగ్దానాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అభివృద్ధి పనులు కూడా గాడిలో పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యకు చిరునామా ప్రభుత్వ పాఠశాలలే

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త:** నాణ్యమైన విద్యకు చిరునామాగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయని మునిసిపల్ కమిషనర్



ముప్పాళ్ళరమేష్‌బాబు అన్నారు. స్థానిక నేతాజీనగర్‌లోని పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకే ఏకకాలంలో రాష్ట్రం మొత్తం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. బాలబాలికలకు తల్లికివందనంపై డిబేట్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాకుమాను లాజర్‌బాబు, డాక్టర్ ఎన్‌వి రమణారావు, పిన్నమనేని కోటేశ్వరరావు, వేజండ్ల హనుమంతరావు, షేక్ మగ్బుల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు సక్రమంగా అందించాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త:** వార్డుల్లోని ప్రజలకు త్రాగునీరు సక్రమంగా అందించే విధంగా ఇంజనీరింగ్ సిబ్బంది శ్రద్ధ పెట్టాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు ఆదేశించారు. పట్టణంలోని పలువార్డుల్లో గురువారం ఆయన పర్యటించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డుల్లో శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. పౌరులకు కల్పించాల్సిన సేవల్లో అలసత్వం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులను నిర్వహించాలన్నారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త: పట్టణంలోని జీబీసి రోడ్డు తెలగపాలెంలో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో పెద్ద ఎత్తున గురు పౌర్ణమి వేడుకలను అత్యతంత ఘనంగా నిర్వమించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారికి వేకువజామునుంచే పెద్ద ఎత్తున వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు. విశేషార్చనలు చేశారు. గురుపౌర్ణమి సందర్భంగా దేవాలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న దాతల పేర్లతో గోత్రానామాల పూజా నిర్వహించారు. భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి ఛైర్మన్ తోట ఆదినారాయణ నేతృత్వంలో యక్కటి హనుమాన్ ప్రసాద్, చక్కా శ్రీనివాసరావు, యరసాని సరిత, కలపాల నాగజ్యోతి, తోట అంకమ్మరావు, తదితరులు ఏర్పాట్లు చేశారు.

# పాఠశాలలలో ఘనంగా మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు



**చిలకలూరిపేట,జులై10,ప్రభాతవార్త:** పట్టణంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగాయి. 18వ వార్డులోని శారద మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె విజయశ్రీ ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికి వారి చదువు నిరాఘాటంగా కొనసాగుటానికి వారి కుటుంబం లోని ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి తల్లికి వందనం కార్యక్రమంలో రూ 15వేలు అందిస్తుం దని తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న తల్లిదండ్రులందరికి మీ ఖాతాలలో తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని ప్రశ్నించగా అందరికి పడ్డాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా తల్లులకు ప్రత్యేకంగా ప్రభుత్వం సూచించిన పలు ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. అదేవిధంగా ప్రతివిద్యార్థి తమ ఇంటిముందు ఒక మొక్క నాటాలని, ఆ మొక్కను కూడా ప్రభుత్వం అందించగా వాటిని ఈ కార్యక్రమంలో తల్లులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయుడు దండా గోపి, పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు. అదేవిధంగా వేద పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో తల్లి దండ్రుల యొక్క అభిప్రాయాలను, సూచనలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలుసుకున్నారు. విద్యార్థియొక్క విద్యావికాసాన్ని ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు తమ భాధ్యతగా తీసుకొని వారియొక్క లోటుపాట్లను, సమస్యలను ఉపాధ్యాయులకు తెలియచేసినప్పుడే వారిని ఆ సమస్యలనుండి ఏలా పరిష్కరించాలో ఆలోచించి పరిష్కరించేయడం జరుగుతుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డానియెల్, సచివాలయ కార్యదర్శి మాధవి, పాఠశాల ఆపరేషన్ హెడ్ జోసఫ్, ఉపాధ్యాయులు వేదాంతం పార్ధసారథి, మనోహర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఇందిరాగాంధి మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. చైర్మన్ రఫాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న నారా లోకేష్ పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పేరుతో ఒక్కొక్కరికి రూ 15వేలు అందించడం ఆ కుటుంబాలకు ఎంతో బాసటగా నిలిచిందని తెలిపారు. కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయుడు గేరా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పసుమర్రు హైస్కూల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో పల్నాడు జిల్లా సివిల్ సప్లయిస్ డియం బి నారదమునిని పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యా యుడు హనుమంత రావు, పూర్వ విద్యార్థి సంఘనాయకులు మద్ది వెంకటేశ్వరరావు, జాలది సుబ్బారావు, మద్ది రాముసుబ్బారావు, గద్దె హరిబాబు, మద్ది రాముసుబ్బారావు, కోట సుదర్శన్, షేక్ గౌసియా, కె అనుదీప్, గడిపూడి శ్రీహరి, దేవినేని బంగారుబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. 10 వార్డులోని మున్సిపల్ పాఠశాలలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, టిడిపి నాయకులు షేక్ అబ్దుల్ మజీద్, షేక్ దరియావలి పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పట్టణంలోని 8వ వార్డు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఆత్మీయసమావేశంలో కౌన్సిలర్ కొత్తకుమారి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులను ఆమె అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







# సిఆర్ కళాశాలలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత జిఎస్‌టి కమిషనర్ రాజేశ్వరరావు

**నాదెండ్ల,జులై10,ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ ఆత్మీయ సమావేశాన్ని గురువారం గణపవరం గ్రామంలోని సిఆర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల పాలకవర్గ కార్యదర్శి చుండి వేణుగోపాల్, డైరక్టర్ చుండి రంగ నాయకులు, డైరక్టర్లు చుండి రంగ నాయ కులు, ఆర్యన్, ఆది త్యలు పాల్గొన్నారు. ముఖ్య అతిధిగా విశ్రాంత జిఎస్‌టి కమీషనర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎబిపి మనోహర్, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ యం శ్రీనివాసరావు, ఇంటర్ ఇన్‌చార్జి నిరంజనరావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ మధులతలు పాల్గొన్నారు.




# గురుపౌర్ణమి సందర్భంగా పలువురు గురువులను సత్కరించిన బిజెపి నాయకులు

**చిలకలూరిపేటటౌన్,జులై10,ప్రభాతవార్త:** గురుపౌర్ణమిని పురస్కరించుకొని పలువురు అద్యాపకులు, తెలుగు రచయితలను గురువారం పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. వీరిలో తెలుగు రచయిత, గురువు పివి



సాంబశివరావు, ప్రముఖ సాహితీవేత్త, సిఆర్ కళాశాల విశ్రాంత తెలుగు అద్యాపకులు డాక్టర్ పివి సుబ్బారావు, బాలల రచయిత డాక్టర్ దార్ల బుజ్జిబాబు, గోలి నాగేశ్వరావు,చుక్కా విన్సెంట్‌పాల్‌లను సత్కరించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలో బిజెపి నాయకులు జయరామిరెడ్డి, మల్లెల శివనాగేశ్వరరావు, పరాంకుశం శ్రీనివాసరావు, పొత్తూరి బ్రహ్మానందం, కోటా పవన్‌గాంధి, గోరంట్ల పిచ్చయ్య, ఆదిమూలం గురుస్వామి, కస్తూరి వెంకటేశ్వర్లు, ఉప్పాల బాస్కరరావు, సింగరేసు పోలయ్య, రావికింది రామకృష్ణ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో విశ్రాంత ఎజిపి దాసరి చిట్టిబాబుకు సత్కారం


**చిలకలూరిపేటటౌన్,జులై10,ప్రభాతవార్త:** పట్టణంలో గార్డ్స్ సంస్థ సలహాదారుడిగా పనిచేస్తూ పలు సేవాకార్యక్రమాలను చేస్తున్న, ప్రజా



న్యాయవాదిగా పేద ప్రజలకు ఉచిత న్యాయసలహాలు అందచేస్తున్న విశ్రాంత ఎజిపి దాసరి చిట్టిబాబును జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు ముద్దన రమేష్‌బాబు, డాక్టర్ లావు సుష్మలు చిట్టిబాబుకు ప్రజా సేవారత్న అవార్డును అందచేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయజయసాయి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పూసపాటి బాలాజీ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపో మేనేజర్‌గా వెంకటేశ్వరరావు

**పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త:** పొన్నూరు ఏపిఎస్‌ఆర్టీసి డిపో మేనేజర్‌గా లంకా వెంకటేశ్వరరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా అనకాపల్లి డిపో నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన అజితకుమారి ఉద్యోగోన్నతిపై పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు. వెంకటేశ్వరరావు హెడ్ ఆఫీసులో చాలా కాలం సివిల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పొన్నూరు ఆర్టీసి డిపోను అభివృద్ధి బాటలోకి తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రయాణీకులు కూడా పొన్నూరు ఆర్టీసి డిపోను ఆదరించాలన్నారు. ప్రయాణీకులకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఆర్టీజీ సిబ్బంది, ఉద్యోగులు కూడా శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు. అందరం సమిష్టిగా కృషి చేసి డిపోను లాభాలబాటలోకి తీసుకెళాదామని పిలుపునిచ్చారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్న కూటమి సర్కార్

## -మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్

**పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు




ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇలాంటి సమావేశాలు నిర్వహించి, తల్లిదండ్రుల వద్ద నుంచి సూచనలు, సలహాలు తీసుకొని వాటిని నిపుణులతో చర్చించి చేపట్టాల్సిన కార్యాచరణను ముందుకు తీసుకెళ్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం దుస్తులు తదితరాలను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనాన్ని కూడా అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు సన్నబియ్యాన్ని కూడా సరఫరా చేస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎక్కడ నాణ్యమైన విద్య దొరుకుతుందో గ్రహించాలని, ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాని కోరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి అధ్యక్షత వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి.

# పెదనందిపాడు పీఏఎస్ కళాశాలలో ఘనంగా పేరెంట్స్ డే

**పెదనందిపాడు జులై 10 (ప్రభాతవార్త) :** ప్రభుత్వం విద్యాశాఖ వారి ఆదేశాల ప్రకారం పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ విద్యార్థినీ, విద్యార్థుల తో వారి పేరెంట్స్ తోఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల పాలుగా వర్గ అధ్యక్షులు. విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ




అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ , పాలకవర్గ సభ్యులు శ్రీ నర్రా వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మా కళాశాలలో తక్కువ ఫీజు తో విద్యా బోధన అందిస్తున్నామని గత సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణతసాధిం చామన్నారు.కళాశాలలోని వసతులను అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిజికల్ డైరెక్టర్ డా. పాతూరి శ్రీనివాస్ , నంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, అధ్యాపకులు, అధ్యాపకేతార సిబ్బంది పాల్గొన్నారు. ఇదే విధంగా మండలంలోని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు అత్యంత వైభవంగా జరిగాయి.

# ఈ ప్రైమ్‌డేకి అమేజాన్ భారీ ఆఫర్లు

**విజయవాడ, జులై 10, ప్రభాతవార్త :** ఎవ్విరి బిగినింగ్ డిజర్వ్ ద బెస్ట్ నినాదంతో జూలై 12 నుండి 14 వరకు ప్రైండే లో ప్రత్యేకం కూర్చిన బేబీ ఎసన్ షియల్ హ్యాంపర్ గిగిల్ బాక్స్ ప్రారంభించి బహుమతులందుకోవాలని అమేజాన్ ఇండియా ప్రతినిథులు ప్రకటించారు. అత్యంత భారీ ఆదాలు, ప్రైం సభ్యులు బారీ డీల్స్, రోజువారీ అవసరాలపై 60శాతం వరకు ఆదాలందుకోవాలన్నారు.

# బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా మార్గ దర్శకులను ఎంపిక చేయాలి

**బాపట్ల,జులై10,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా మార్గ దర్శకులను ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లుతో పి.4 ,మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఐ. వి.ఆర్.ఎస్ కాల్స్ లో వచ్చిన ఫిర్యాదులు, సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు, సీజనల్ వ్యాధులు తదితరులు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పి.4 కార్యక్ర మాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మంగా తీసుకున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలందరికి పి4 కార్యక్రమం ద్వారా సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు ఆయన ఆదేశించారు. పెన్షన్ల పంపిణీలో లబ్ధిదారులతో దురుసుగా ప్రవర్తించిన సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆయన చెప్పారు. రాష్ట్రంలో రైతులకు సకాలంలో విత్తనాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని అని ఆయన చెప్పారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థుల వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్లను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యాలు అందించేలాగా కలెక్టరు చర్యలు తీసుకోవాలని తెలిపారు.బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శానిటరీ కాంప్లెక్స్ లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లాగ్రామీనీటి సరఫరా శాఖ అధికారి అనంతరాజు, జిల్లామహిళా శిశు సంక్షేమశాఖ అధికారి రాధా మాధవి తదితరులు పాల్గొన్నారు.

# గురువుని దైవంగా పూజించాలి

## తెదేపా యువనేత నిఖిల్‌బాబు

**పిడుగురాళ్ల, జూలై 10 ప్రభాతవార్త:** తల్లిదండ్రుల తరువాత గురువులను దైవంగా బావించి పూజించాలని గురజాల నియోజకవర్గ టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్‌బాబు అన్నారు. పట్టణంలోని మన్యం పుల్లారెడ్డి హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య



అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులతో పాటు గురువులు, పెద్దలు పట్ల గౌరవభావంతో ఉండాలని, దీంతో మన నడవడిక అభివృద్ధి చెందుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థి చదువుకునేలా బుక్స్, బ్యాగ్స్, యూనిఫాంలను అందించడంతోపాటు పౌష్టికా హారం అందించడం మన అదృష్టమ న్నారు. పిల్లలు పెడత్రోవ పట్టకుండా ఉపాధ్యాయుల తోపాటు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా చేసిన వైసీపీ విద్యార్థులను పెడత్రోవ పట్టించిందన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వాగ్దానాలను నెరవేరుస్తుందన్నారు. కుటుంబంలో ఎంత మంది చదువుకుంటున్నా వారికి తల్లికి వందనం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్ర మంలో హైస్కూల్ హెచ్‌ఎం మల్లికార్జునరావు, విద్యా కమిటి చైర్మన్ బాలకృష్ణ, కమిటి సభ్యుడు సారధి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, సీనియర్ నేత ఉన్నం నాగమల్లికార్జునరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కనిగిరి శ్రీనివాసరావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, పిల్లి చెన్నారావు, జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్‌బాబు, లెక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరాలలో ఘనంగా గురుపౌర్ణమి

**కారంపూడి, జులై 10 ప్రభాతవార్త:** సత్యం, ధర్మం, దయ, ధ్యానం ద్వారా సమున్నత జీవన గమ్యాన్ని ఏర్పరచుకోవాలన్న వేదవ్యాసుడి ఉపదేశాన్ని అనుసరిస్తూ గురువుల పట్ల అత్యంత గౌరవంతో మెగాలనే ఆశయాలతో గురుపౌర్ణమి రోజున గురువులను పూజించుకుంటున్నారు. గురువారం మండలంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. దేవాల యాల వీధిలోని శ్రీశిరిడ ి సాయి మందిరం ఆర్యవైశ్య వీధి లోని సత్యసాయిబాబ మందిరం, ఎన్ఎస్‌పీ కాలనీలోని బాలనాగసాయి బాబ దేవాలయం, గాదెవారిపల్లె, గ్రామంలో సాయిబాబ దేవవాలయంలో గురుపౌర్ణమి నిర్వహిం చారు. మందిరాలలో అభిషేకాలు, భజనాలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

**గుంటూరు విద్య,జూలై 10,ప్రభాతవార్త :** లెమల్లెపాడు మండల పరిషత్తు అప్పర్ ప్రైమరీ పాఠశాల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సంబరాలు అంబరాన్ని అంటాయి.ఉదయం 8గంట లకు విద్యార్థుల తల్లుల రకరకాల రంగవల్లులతో పాఠశాల ఆవరణను ముగ్గులతో నింపివేశారు. మ్యూజికల్‌చైర్స్,లెమెన్ అండ్ స్పూన్,టగ్ ఆఫ్ వార్ పోటీలను విద్యార్థుల తల్లి దండ్రులకు నిర్వహించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వట్టిచెరుకూరు మండల ఎండిఓ ఎం.రమేష్‌బాబు ,ఎంఈఓ గరిమెళ్ళ సత్యనారాయణ మూర్తి,గ్రావ ఎసర్పంచ్ పాతూరి శివపార్వతి,ఎ ఒడోమెంట్స్ చైర్మన్ ఒంగోలు కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పసుపులేటి శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రవసాంధ్రులు చుండూరు వెంకటలక్ష్మి సత్యనారాయణ,మరియు రైల్వే ఆడిట్ ఆఫీసర్ బి.వి.సుధాకర్ బాబు ప్రతిభావంతులైన విద్యార్థులకు సుమారు రూ.50,000లు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.ఎండిఓ ఎం.రమేష్‌బాబు మాట్లాడుతూ దాతల దాతృత్వంతో మీరంతా భావి భారత పౌరుల్లాగా తయారవ్వాలని తద్వారా గ్రామానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

# పండుగలా మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**గురజాల, జూలై 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం 2.వో గురువారం మండల పరిధిలో పండుగలా జరిగింది. ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ కళాశాలలు,




పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు ఆటల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. పాఠశాలల ఆవరణలు అందంగా తీర్చిదిద్దారు. వివిధ అంశాలపై ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు చర్చించారు. గురజాలోలని ప్రభుత్వోన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, ఎంపీపీ (హిందూ) పాఠశాల, జీఐసీ కాలనీ, బుడగ జంగాల కాలనీ, లక్ష్మీ టాకీస్ ప్రాంతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి మొక్కలను అందించారు. మండలంలోని గంగవరం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పల్లెగుత మోడల్ స్కూల్, కళాశాల, మాడుగుల గురుకుల పాఠశాల, మడల పరిషత్ పాఠశాలల్లో సమావేశాలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ కమిషనర్ శివన్నారాయణ రావు, ఇన్‌చార్జి చైర్మన్ షేక్ బడేజాని, హెచ్‌ఎం ఆకుల సత్యనారాయణ, వీఎంఏఎస్ క్లబ్ కార్యదర్శి పలగాని చంద్రశేఖరరెడ్డి, టీడీపీ నేతలు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, నేలవల్లి బొల్లయ్య, చాగంటి శ్రీనివాసరావు, శరమాళ్ల హనుమంతురావు, కటికం అంకారావు, బడిదెల శ్రీనివాసరావు, అమృత లింగేశ్వరరావు, బంకా జయననకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ దొంగ అరెస్టు : డీఎస్పీ జగదీష్

**గురజాల, జూలై 10 ప్రభాతవార్త:** చైన్ స్నాచింగ్ దొంగను అరెస్ట్ చేసినట్లు గురజాల డీఎస్పీ జగదీష్ తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 3వ తేదీన బొల్లెద్దుల కోటేశ్వరరావు అనే వ్యక్తి గురజాల పోలీస్‌స్టేషన్లో ఇచ్చిన చైన్ స్నాచింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి దొంగను పట్టుకున్నామన్నారు. అతడ్ని విచారించగా తెలంగాణ రాష్ట్రంలో కోదాడ మండలానికి చెందిన బర్మావత్ నాగరాజు అనే వ్యక్తిగా గుర్తించామన్నారు. నిందితుడి వద్ద నుంచి 96 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. నిందితుడు గురజాల, పిడుగురాళ్ల, ముప్పాళ్లలో పలు దొంగతనాలు చేశాడని, ఆయా స్టేషన్లలో కేసులు నమోదయ్యాయన్నారు. ఒంటరిగా ఉన్న వృద్ధులు, మహిళలను టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేశాడన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నాగరాజును పట్టణంలోని పులిపాడు అడ్డరోడ్డు వద్ద గురువారం అరెస్ట్ చేశామన్నారు. సీఐ భాస్కరరావు, ఎస్ఐ వినోద్‌కుమార్, సిబ్బంది సాగర్, రాజులకు డీఎస్పీ అభినందనలు తెలిపారు.




# ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్కను నాటాలి

## మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమీర్ అలీ

**పిడుగురాళ్ల, జూలై 10 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్కను నాటాలని మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీవిజ్ఞాన్



హైస్కూల్‌లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా అధ్యక్షత వహించారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు అందించారు. ఈ సందర్భంగా అమీర్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. కూటమి ప్రభుత్వం కుటుంబంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద నగదు జమ చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ డైరెక్టర్ సాంబశివరావు, ఉపాధ్యాయులు శిరీషా, పావని, నాగలక్ష్మి, భవాని, వెంకయ్య, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పిచర్ల ఉన్నత పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**కారంపూడి, జులై 10 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మండల పరిధిలోని ఒప్పిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు తల్లిదండ్రులను ఉపాధ్యాయులు పూలజల్లులతో పాఠశాలలోకి ఆహ్వానించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులతో తల్లిదండ్రులను తల్లికి వందనం పేరుతో తల్లులకు పాదాభివందనం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గత సంవత్సరం పాఠశాలలో పదో తరగతిలో ప్రథమస్థానం వచ్చిన 600లకు 598 మార్కులు వచ్చిన విద్యార్థులను రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరు పుల్లయ్య యాభై వవేల రూపాయలతో అంగడి



పావని చంద్రికను, ద్వితీయ స్థానాలు వచ్చిన స్రవంతి, శ్రావణిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విలియం శౌరిబాబు, గ్రామసథ్థులు కొండపల్లి అప్పారావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, లక్ష్మయ్య, పవన్, సాంబ, కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ రామకోటేశ్వర రావు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# తెదేపా ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

## తెదేపా ప్రధాన కార్యదర్శి పంగులూరు అంజయ్య

**కారంపూడి, జులై 10 ప్రభాతవార్త:** కారంపూడిలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరు అంజయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. విద్యార్థుల్లో ప్రతిభ గుర్తించి వారిని సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావత్ సరస్వతిబాయి బాలునాయక్, ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

**చిలకలూరిపేట,జులై10,ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ ఆధ్వర్యంలో మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న 452మంది విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతులమీదుగా సైకిళ్లను గురువారం పంపిణీచేశారు. వీటిని మైటుఫండ్, మైరియట్, మేగా కంపెనీ, సెయిల్ కంపెనీల సహకారంతో అందించినట్లు అసిస్ట్ అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణహరీష్, జాష్టి విష్ణుప్రియలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, ఉపవిద్యాశాఖాధికారి గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంజనాదేవి, అసిస్ట్ కో ఆర్డినేటర్ డేవిడ్, అసిస్ట్ మేలుకొలుపు బృందం, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# విద్యతోపాటు వినయం, విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల,జులై10,ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ఉన్నతంగా ఎదగాలన్న సదుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తుందని, నూతన విద్యా ప్రమాణాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందని మాజీమంత్రి, శాసనభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. విద్య ఒక్కటే ముఖ్యం కాదని, వినయం, విలువలతో కూడిన బోధనతోనే విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తారని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. గురువారం మండలంలోని గణపవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో, శారదా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ అత్మీయ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. గణపవరం హైస్కూల్‌లో దాతల సహకారంతో రూ 35లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రహరీగోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రభుత్వ పనితీరు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేపట్టిన సంస్కరణలపై చర్చించారు. తల్లికి వందనం సాయంపై తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ పథకం యొక్క లక్ష్యాన్ని తల్లిదండ్రులకు ప్రత్తిపాటి వివరించారు.

**రాష్ట్ర విద్యార్థులను ఉన్నత స్థానాలలో ఉంచాలన్నదే విద్యాశాఖ మంత్రి లోకేష్ లక్ష్యం :** రాష్ట్రంలోని విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో కూడా ఉన్నతంగా రాణించి మంచి గుర్తింపు సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్న సదాశయంతో లోకేష్ విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గురుపౌర్ణమి నాడు విద్యార్థులు గురువులు, తల్లిదండ్రులను పూజించి వారి గొప్ప తనం తెలుసుకోవాలన్న మంచి ఆలోచనలతోనే లోకేష్ ఈ కార్యక్రమం చేపట్టారని ప్రత్తిపాటి తెలిపారు. తమ బిడ్డల మంచి భవిష్యత్ అందించాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు నాణ్యమైన విద్యకోసం వేలు, లక్షలు ఖర్చుచేస్తూ ఆర్థికంగా ఇబ్బందుల పాలు అవుతున్నారని, వారి కష్టం గమినించే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమై విద్యాబోధన ప్రవేశపెట్టిందని



ప్రత్తిపాటి తెలిపారు. తల్లిదండ్రుల ఆర్థిక సమస్యలకు కాస్తఅయినా అండగా నిలవాలన్న సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి రూ 13వేల వంతును ఆర్థిక సాయాన్ని తల్లులకు అందిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. బిడ్డల కడుపు నింపడం కోసం తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదని, నాణ్యమైన భోజనాన్ని కూడా ప్రభుత్వమే అందిస్తుందన్నారు. విద్యార్థులందరూ తల్లిదండ్రుల కష్టంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో బాగా చదువుకొని పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు. కేవలం గణపవరంలోని విద్యార్థులకే ప్రభుత్వం రూ 2కోట్ల, 52లక్షల 70వేలు తల్లికి వందనం కింద ఆర్థికసాయం అందించిందని ప్రత్తిపాటి తెలిపారు. తాము చదువుకునే పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా విద్యార్థులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు బాగా పాఠాలు చెప్పకపోయినా, త్రాగునీరు, మరుగుదొడ్లు, భోజనంలో ఏమైనా సమస్యలు ఉన్నా వెంటనే తనకుగాని, మండల, జిల్లా స్థాయి అధికారులకు ఎవరికైనా తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణానాయక్, పాఠశాల ఉపాధ్యాయబృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# లోకేష్ ఆలోచనలతో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,జూలై 10,ప్రభాతవార్త :** నారా లోకేష్ ఆలోచనలతో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నార. గురువారం





అరండల్‌పేటలోని సెయింట్ ఇగ్నేషియస్ స్కూల్లో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడానికి, సృజనాత్మకత పెంచడానికి ఎనలేని కృషి చేస్తున్నారని, గతంలో పేరెంట్స్ మీటింగ్ ప్రైవేట్ పాఠశాలలో మాత్రమే జరిగేవి, వాటికి ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఇదే ప్రథమమన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి పరీక్షలు పూర్తి చేసిందన్నారు.

పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం ఒక చరిత్ర అని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కి సీతమ్మ పేరుమీద మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పేరు మీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద రూ.13000లు జమ చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాశిరకం దుస్తులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవల్లి, రావెల వెంకటయ్య, వకుళా దేవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశం

**గుంటూరు క్రైమ్,జూలై 10,ప్రభాతవార్త :** లఘు ఉద్యోగ భారతి సర్వసభ్య సమావేశం స్థానిక అరండల్‌పేటలోని యోగిభవన్‌లో నిర్వహించారు. సమావేశంలో గత రెండు సంవత్సరాల సంస్థ ప్రగతి, ఆర్థిక నివేదికను సమర్పించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంఘటన కార్యదర్శి ప్రకాష్‌చంద్ర హాజరై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లఘు ఉద్యోగ




భారతి నూతన కమిటిని ప్రకటించి, మార్గనిర్ధేశం చేశారు. ప్రకాష్ చంద్ర మాట్లాడుతూ ఆంగ్లేయులు మన దేశం వచ్చే నాటికే దేశం స్వయం సమృద్ధిగా ఉందని, మన ఆహారం, మన వస్త్రాలు మనమే తయారు చేసుకునే వారమని గ్రామాల్లో సైతం విద్యాభ్యాసానికి గురుకులాలు ఉండేవని దినదినాభివృద్ధి చెందుతూ ఈనాడు మన దేశం పాకిస్తాన్, చైనా వంటి శతృదేశాలకు దీటుగా

## రాష్ట్ర అధ్యక్షునిగా తులసీ యోగిష్‌చంద్ర ఎన్నిక

సమాధాన మిస్తుందన్నారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా తులసీ యోగేష్, ప్రధాన కార్యదర్శిగా అట్లూరి రమేష్, కోశాధికారిగా ధరణీష్ ధనికుల, ఉపాధ్యక్షులుగా కమల నయన్ బంగ్, రామలింగ, నల్లమోతు శివప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా గుత్తా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్యదర్శులుగా అట్లూరి సునీతా నారాయణ, హరిదాసుల చంద్రశేఖర్, తోట రామకృష్ణ, దాట్ల తిరుపతి రాజు మరియు ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శ్రీధర్ చిట్టిప్రోలు, విఠల్ ప్రసాద్, మార్పు వెంకటేశం, పందిళ్ళ పల్లి ప్రవీణ్, రాజులపాటి వెంకట రాజశేఖర్ ఎన్నుకోబడినట్లు ప్రకాష్‌చంద్ర తెలిపారు. తులసీ యోగిష్ చంద్రలను ఉద్యోగ భారతి నూతన అధ్యక్షులుగా ఎన్నికైనందుకు పలువురు సభ్యులు ఆయన్ను అభినందించారు. తులసీ గ్రూప్ అధినేత తులసీ రామచంద్రప్రభు, పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి అరుణ్‌కుమార్, రామచంద్ర బ్రదర్స్ అధినేత పుప్పాల సుబ్బారావు, ఆక్వా వాటర్ కంపెనీ అదినేత శ్రీసాయి, సత్యా ఇంపెక్స్ అధినేత తోట రామకృష్ణ ఇంకా పలువురు వివిధ చిన్నత రహా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రస్తావించగా రాష్ట్రంలోని చిన్న తరహా పరిశ్రమల పరిష్కారానికి తన శాయశక్తుల పనిచేస్తానని ఆయితే సభ్యులు సంఖ్య పెరిగినప్పుడే మనవాణి గట్టిగా వినిపించడానికి అవకాశముంటుందని, సభ్యుల సంఖ్య 150నుంచి 1000 వరకు పెరగటానికి కృషిచేస్తానని యోగిష్ అన్నారు.

# ఘనంగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**నూజెండ్ల,జులై10,ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని డా॥బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు మెగా మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించి కలిసి భోజనం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి స్థాయి చేరుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసి చైర మ్‌న్ మీసాల మురళీకృష్ణయాదవ్, జెడ్పిటిసి జడ్డా సుబ్బులు రామయ్య, ఎంఈవో రవిచంద్ర, తెదేపా నాయకులు రొడ్డా వీరాంజనేయులు, రెడ్డి వెంకటరత్నం, వంకాయలపాటి పేరయ్య, బత్తుల గోవిందరాజులు, గంగినేని బాబు, సోమేపల్లి బ్రహ్మయ్య, ప్రిన్సిపల్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల స్థితిగతులపై అంతర్జాతీయ వేదికపై ఏఎన్‌యు ప్రొఫెసర్‌లు

**- మొరాకోలో సదస్సుల్లో ఆచార్య మధుబాబు, ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై10, ప్రభాతవార్త: ఆఫ్రికా ఖండంలోని మొరాకోలోని రబాట్‌లో ఈనెల 6నుంచి 11వ తేదీ వరకు జరుగుతున్న 5వ అంతర్జాతీయ సోషియోలాజికల్ అసోసియేషన్ (ఐయస్‌ఏ) ఫోరమ్ నిర్వహించిన సదస్సులో వర్సిటీలోని ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కె.మధుబాబు, సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్‌లు పాల్గొన్నారు. ఆచార్య మధుబాబు గ్లోబలైజేషన్ అండ్ సోషల్ చేంజెస్ ఇన్ ద ఆంత్రోపోసిస్ అనే అంశంలో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబలైజేషన్ కింద గిరిజన ఆర్థిక వ్యవస్థడైనమిక్స్ పై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. అలాగే ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ ఆంధ్రప్రదేశ్‌లోని ఆదివాసీ మహిళల జీవనోపాది - ఒక సామాజిక ఉపన్యాసం అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. తద్వారా అంతర్జాతీయ వేధికపై ఏఎన్‌యు ఆచార్యుల పరిశోధన పత్రాలు వర్సిటీ ప్రతిష్టను పెంచాయి. 100 దేశాల నుంచి దాదాపు 5వేల మంది సైంటిస్టులు, రీసెర్చర్స్, ప్రభుత్వాల ఆర్థిక, సామాజిక విభాగ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఇటువంటి సదస్సులో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని, అంతర్జాతీయంగా పేరున్న సంస్థల ప్రతినిధులతో కలిసి పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# జనసేనలో చేరిన బత్తుల బాబురావు

మాచర్ల, జులై 10 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు ఆధ్వర్యంలో మాచర్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు తన అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. గుంటూరు జనసేన జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి, మాచర్ల మండల అధ్యక్షుడు గుండుబోయిన సాంబశివరావు, దుర్గి మండల అధ్యక్షుడు తోటకూర శ్రీనివాసరావు, ఒర్సు నాగరాజు, వేల్పుల చెన్నకేశవులు, మోదేపల్లి సంతోష్‌కుమార్, విజయ, భక్తుల శివ, రమణయ్య, శ్రీనివాసరావు, ప్రవీణ్‌కుమార్, వేల్పుల రమేష్‌బాబు, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా వివిధ పాఠశాలల్లో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**గుంటూరుతూర్పు,జులై10,ప్రభాతవార్త:** ."మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్" మన పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే ఒక గొప్ప గురువు, ఆ విద్యే విజయానికి గురువు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అంజుమన్ పాఠశాలతో పాటు ఇతర స్కూళ్లలో గురువారం మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ నిర్వహించారు. కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ లో నైపుణ్యం సాధించేలా మార్చాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా మేగా టీచర్స్, పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకున్న ఈ కార్యక్రమందేశాన్నే ఆకర్షించిందని తెలిపారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలి ? గొప్ప సాధకులుగా ఎలా తయారవ్వాలి ? అనే అంశాలపై మదింపు చేయడమే మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విద్యార్థులకు ఎలాంటి సాయం అవసరమైనా తాను 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందిస్తామని హామీ ఇచ్చారు. విద్య ద్వారానే జీవితాలు మారతాయని స్పష్టం చేశారు. అంజుమన్ పాఠశాల చరిత్రలో తొలిసారి మధ్యాహ్న భోజన పథకం అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా మధ్యాహ్న పథకం అమలుకు ఎమ్మెల్యే నసీర్ తీవ్రంగా కృషి చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వ పెద్దల వద్దకు సమస్యను తీసుకెళ్లి సాధించారు. ఈ క్రమంలో మెగా టీచర్స్, పేరెంట్స్ మీట్ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో ప్రారంభించారు. ఈ పాఠశాలలో ఈ పాఠశాలలో మొత్తం 8 వందల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ అంజుమన్ ఏ ఇస్లామియా పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు రాధాకృష్ణన్ విద్యా కిట్లను అందజేశారు. ఈ కిట్ల ద్వారా రూ.2500 విలువ చేసే విద్యా సంబంధిత సామగ్రి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, టిడిపి రాష్ట్ర నాయకులు చిట్టా బత్తిని చిట్టిబాబు, కార్పొరేటర్లు ఎల్లవుల అశోక్, షేక్ మీరావలి, ఇర్రి ధనలక్ష్మి, అన్వర్, జాబి, బెళ్ళ





వెంకటేశ్వర్లు, పిచ్చి రెడ్డి, జాగర్లమూడి శ్రీనివాస్, ముప్ప శైలజ, మేకల రవీంద్రబాబు, ఏడుకొండలు, కన్నెబోయిన సాయి, వెంకట రమణ, బట్ట రాజా, అల్లం బాజీ, షేక్ రియాజ్, ఇర్రి సాయి కందుకూరి వెంకట్, హేమంత్, షౌఖత్, జహిద్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన హోంగార్డ్‌కు బీమా చెక్కు అందజేత

**బాపట్ల,జులై10,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కాలును కోల్పోయిన హోంగార్డుకు ఆర్థికంగా అండగా ఉండేందుకు 15 లక్షల బీమా చెక్కును జిల్లా



ఎస్పీ తుషార్ డూడి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం అందజేశారు. 2003వ సంవత్సరంలో హోంగార్డ్‌గా నియమితులైన తెళ్ల శివకుమార్ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో విధులు నిర్వర్తించారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా హెడ్‌క్వార్టర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. 2024 అక్టోబర్ 4వ తేదీన విజయవాడ రైల్వే స్టేషన్లో రైల్వే టర్న్ డ్యూటీ ముగించుకుని బాపట్లకు తిరిగివస్తుండగా, రాత్రి సుమారు 10 గంటల సమయంలో రైల్వే స్టేషన్లో ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో కుడి కాలు మోకాలుకు కింద భాగం తీవ్రంగా దెబ్బతిని పూర్తిగా విరిగిపోయింది. దీంతో మోకాలి కింది భాగంలోని కాలును పూర్తిగా తొలగించవలసిన పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి వెంటనే ఏఆర్ డీఎస్పీ విజయ సారథి, హోంగార్డ్ ఆర్ఐ శ్రీకాంత్ లను ఆదేశించడంతో వారు ప్రమాదానికి గురైన హోంగార్డుకు మెరుగైన చికిత్స అదేవిధంగా చర్యలు తీసుకున్నారు. విరిగిన కాలు స్థానంలో కృత్రిమ కాలును అమర్చారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న హోంగార్డు కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించేందుకు శివకుమార్ కు యాక్సిస్ బ్యాంక్ పొన్నూరు బ్రాంచ్ లో ఉన్న పోలీస్ సాలరీ ప్యాకేజీ అకౌంట్ ద్వారా 15 లక్షల బీమా త్వరితగతిన అందేవిధంగా జిల్లా ఎస్పీ చొరవ తీసుకున్నారు. ఈ బీమా చెక్కును యాక్సిస్ బ్యాంక్ అధికారులు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా హోంగార్డ్ తెళ్ల శివకుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ ఉద్యోగి తప్పనిసరిగా తమ ఖాతాను పోలీస్ సాలరీ ప్యాకేజ్ ఖాతాగా మార్చుకోవాలన్నారు. ఆయా బ్యాంకుల శాఖలలో పోలీస్ సాలరీ ప్యాకేజీ ఖాతాలకు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. శివకుమార్ ప్రమాదవ శత్తు కాలును కోల్పోయినా, ఈ అకౌంట్ ద్వారా అందిన 15 లక్షల బీమా ఆయనకు ఆర్థికంగా అండగా నిలిచిందన్నారు. ఇది ఆయన కుటుంబానికి ఎంతో భరోసాగా ఉంటుందన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు రక్షించేందుకు ఎప్పుడైనా , ఎక్కడైనా ఏ పరిస్థితుల్లోనైనా విధులు నిర్వహించేందుకు పోలీస్ ఉద్యోగులు ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉండాల్సి ఉంటుందన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకున్నప్పుడు అతనిపై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులకు భీమా ఆర్థికంగా భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏఆర్ డి.ఎస్.పి విజయ సారధి, హోంగార్డ్ ఆర్ఐ శ్రీకాంత్, యాక్సిస్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు

# బృగుబండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు

సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త : మండలంలోని బృగుబండ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలిసి వారితో మాట్లాడారు. ఆలయాలలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సుపరిపాలన సాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు 80 శాతం పైగా పూర్తి చేశామన్నారు. తల్లికి వందనం అందరికీ అందించామన్నారు. అన్నదాత సుఖీభవ త్వరలోనే అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం అమ్మఒడి అందరికీ ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రమ



సూపర్ సిక్స్ పథకాలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మాట నిలబెట్టుకుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# కొల్లిపర షిర్డినగర్‌లో కన్నుల పండువగా గురుపౌర్ణమి మహోత్సవాలు

షిర్డినగర్ (కొల్లిపర) జూలై 10 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలోని షిర్డినగర్‌లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి మహోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. దీనిలో భాగంగా గురుపౌర్ణమి పర్వదిన సందర్భంగా గురువారం ఉదయం స్వామివారికి ట్రాక్టర్‌పై సాయిబాబా ఉత్సవ విగ్రహాన్ని ఉంచి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. దాదాపు 5 వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని గ్రామపెద్దలు దగ్గరుండి నడిపించారు. దూర ప్రాంతాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని



అర్చకులు కొల్లిపర కుమారస్వామి, కొల్లిపర కుటుంబరావు మహాగణపతి పూజ కార్యక్రమం చేపట్టారు. అఖండ సాయినామ ఏకాహం ముగింపు కార్యక్రమం జరిగింది. అఖండ శత ఘటాభిషేకం, శ్రీసాయి సహస్ర నామార్చన వంటి పూజలు జరిగాయి. శ్రీసాయి సత్య వ్రత కల్పము మహిళలు చేపట్టారు. భక్తులు స్వామి వారి ఊయలసేవలో పాల్గొన్నారు. సుమారు 125 మంది మహిళలు సామూహికంగా వ్రతాన్ని నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుదిబండి చిన వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం తీర్థప్రసాదాలు పొందారు. భక్తులు పవిత్ర శ్రీ గురు చరిత్ర పారాయణం సప్తాహం నిర్వహించారు. ఆలయం విద్యుత్ కాంతులతో దగదగ మెరిసింది. భజన సమాజం వారు శ్రీసాయి నామంతో హోరెత్తించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు గుదిబండి చిన వెంకటరెడ్డి కళ్ళం వీరారెడ్డి, అవుతు కృష్ణారెడ్డి, బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి పర్యవేక్షిం చారు. ఇదే విధంగా మండలంలోని వల్లభాపురం మున్నంగి, పిడపర్తిపాలెం, తూములూరు, శిరిపురం గ్రామాల్లోని సాయిబాబా మందిరాలలో గురుపౌర్ణమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

# ఎన్ఎంఆర్‌ల రోజువారి వేతనాలను సవరణ

**బాపట్ల,జులై10,ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఎన్.ఎం.ఆర్ ల రోజువారి వేతనమును వీ.డి.ఏ పాయింట్ల ఆధారంగా పెంచినట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో వీక్షణ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల ధరల సూచిక సంఖ్య పెరుగుదల మేరకు 2025- 26 సంవత్సరానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎన్ ఎం ఆర్ ల రోజువారి వేతనాలను సవరించినట్లు ఆయన తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న



అత్యంత నైపుణ్యం గల వారికి రోజువారి వేతనం గత సంవత్సరం 900 రూపాయలు చెల్లిస్తుండగా ఆ వేతనమును 2025-26 సంవత్సరంకు వి.డి.ఏ పాయింట్ల ఆధారంగా 937 రూపాయలు గా నిర్ధారించడమైనదని ఆయన తెలిపారు. నైపుణ్యం గల వారికి 850 నుంచి 885 రూపాయలకు, సెమీ స్కిల్డ్ వారికి 750 నుంచి 781 రూపాయలకు మరియు నైపుణ్యం లేని ఎన్.ఎం.ఆర్ లకు 650 నుంచి 677 రూపాయలకు రోజువారి వేతనములను నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ పెరిగిన రోజు వారి వేతనాలు తేది.1-4-2025 నుండి 31.3.2026 వరకు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకట శివప్రసాద్, కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో ఘనంగా మెగా పేరెంట్స్‌డే

**కొల్లూరు,జూలై 10 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లూరు శ్రీసాయి వాసవీ విద్యానికేతన్ స్కూల్ ఆద్వర్యంలో గురువారం స్థానిక శ్రీకాకతీయ కళ్యాణ మండపంలో తల్లిదండ్రులు..ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం స్కూల్ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు



అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా టీడీపీ కొల్లూరు మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతి డాక్టర్ కనగాల మధుసూధన ప్రసాద్, ఎస్.ఐ జానకీఅమర్ వర్ధన్, డాక్టర్ కృష్ణంరాజు, రిటైర్డు వ్యాయాయ ఉపాధ్యాయులు గుమ్మడి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పట్ల ఏ విధంగా మెలగాలని దిశ నిర్ధేశం చేసారు. తదనంతరం 10 వ తరగతిలో పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బుహుమతిని అందజేసారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై10, ప్రభాతవార్త:** వర్సిటీలోని నృత్య విభాగంలో గురువారం గురుపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విభాగాధిపతి, మాజీ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తిని అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ పంచమవేద కర్త, మహర్షి కృష్ణ ద్వైపాయన వ్యాసుడు విశిష్టతను వివరించారు. ఆయన విద్యా, సంప్రదాయాలను ప్రస్తుత కాలంలో అందరికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు మట్టుపల్లి కాశయ్య మాట్లాడుతూ గురువు గొప్పతనాన్ని వివరించారు. వై.యం.వి విశ్వనాథ్, డాక్టర్ వై. యశ్వంత్ కుమార్ రెడ్డి, డాక్టర్ పిల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లూ నేనే సిఎం..

## సిద్ధరామయ్య స్పష్టీకరణ

**బెంగళూరు, జులై 10:** కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై వస్తున్న వార్తలపై సిఎం సిద్ధరామయ్య క్లారిటీ ఇచ్చారు. కర్ణాటకలో సిఎంగా ఐదేళ్ల పాటు తానే కొనసాగుతానని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఓ ఆంగ్ల ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై వస్తున్న ఊహాగానాలను కొట్టిపారేశారు. డికె శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చేయడం కోసం తనను కాంగ్రెస్ హైకమాండ్ రాజీనామా చేయమని కోరినట్లు జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని వెల్లడించారు. ఐదేళ్లూ నేనే సిఎంగా ఉంటాను. ఈ విషయాన్ని నేను ఎప్పుడో స్పష్టంగా చెప్పాను. జులై 2వ తేదీన కూడా దీనిపై ప్రకటన రిలీజ్‌చేశాను. ఆ సమయంలో డికె శివకుమార్‌కూడా అక్కడే ఉన్నారు. ఆయన కూడా పోటీదారే. అందులో తప్పు ఏముంది. 'కుర్చీ ఇప్పుడు ఖాళీగా లేదు' అని శివకుమారే అన్నారని తెలిపారు. నాయకత్వం మార్పుపై పార్టీ హైకమాండ్ టైమ్‌లైన్ లేదా సూచనలు ఏమీ చేయలేదని సిఎం సిద్ధరామయ్య ప్రకటించారు. రెండున్నర సంవత్సరాల అంశాన్ని ఎవరూ నిర్ణయించలేదని వెల్లడించారు. హైకమాండ్ నిర్ణయం తీసుకొంటే తమకు చెబుతుందని, వాటిని తాము అమలు చేస్తామని వివరించారు. ఇక పార్టీ నాయకత్వంపై కాంగ్రెస్ రణ్‌దీప్ సుర్జేవాలా ఎటువంటి ప్రశ్నలు లేవనెత లేదని చెప్పారు. అయితే, డికె శివకుమార్‌కు మద్దతు ఇచ్చే కొద్దిమంది ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని ఆయన అంగీకరించారు. తాను గురువారం అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరానని, కానీ ఇప్పటివరకు దానిపై ఎలాంటి కన్ఫర్‌మేషన్‌లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగానే ఉందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు.

# కోర్టుకంటే ఐఎఎస్ అధికారి గొప్పవారా?

## జిసిసి కమిషనర్‌కు హైకోర్టు చురకలు

**చెన్నై,జులై 10:** ఐఎఎస్‌అధికారి కోర్టుకంటే గొప్పవారా అని జిసిసి కమిషనర్ కుమరగురుపరన్‌ను ఉద్దేశించి మద్రాస్ హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉల్లంఘన కేసులో గురువారం విచారణకు తప్పనిసరిగా హాజరుకావల్సిందేనని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది. జిసిసి పరిధిలోని ఐదవ జోన్ రాయపురంలో అనుమతి లేకుండా నిర్మించిన భవనాలపై జిసిసి ఎటువంటి చర్యలు చేపట్టలేదని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు చట్టవిరుద్ధ నిర్మాణాలపై చర్యలు తీసుకోవల్సిందిగా 2021 డిసెంబర్‌లో ఉత్తర్వులు జారీచేసింది. అయితే ఎటువంటి చర్యలు తీసుకోని జిసిసికి వ్యతిరేకంగా రుక్మాంగదన్ హైకోర్టులో కోర్టు ఉల్లంఘన కేసు దాఖలు చేశారు. బుధవారం ఈ పిటిషన్ విచారణకు రాగా, హైకోర్టు ప్రథమ ధర్మాసనం ముందు అడినల్ సోలిసిట్ జనరల్ జె.రవీంద్రన్ హాజరై జిసిసి కమిషనర్‌కు విధించిన రూ.లక్ష జరినామా ఉత్తర్వులను రద్దుచేయాలని కోరారు. అప్పుడు జోక్యంకలుగజేసుకున్న ప్రధాన న్యాయమూర్తి శ్రీరామ్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తన తరుపు న్యాయవాదులు సమర్పించే ప్రమాణపత్రాలను చదవకుండా సంతకం పెడితే ఆయన కమిషనర్‌గా ఉండేందుకు అర్హత లేదన్నారు. కోర్టు కంటే ఐఎఎస్ అధికారి గొప్పవారా అని మందలింపు ధోరణిలో ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. కోర్టు ఉల్లంఘన కేసు విచారణకు మంగళవారం హాజరుకాని జిసిసి కమిషనర్ కుమరగురుపరన్ తప్పనిసరిగా హాజరుకావల్సిందేనని ఉత్తర్వులు జారీచేశారు.

# వడోదరలో 17కి పెరిగిన మృతుల సంఖ్య

**వడోదర,జులై 10:** గుజరాత్‌లోని వడోదరలో నదిపై కూలిన వంతెన ప్రమాదంలో మృతుల సంఖ్య 17కి పెరిగింది. సహాయక బృందాలు మరో నలుగురు మృతదేహాలను వెలికితీసారు. మహీసాగర్ నదిపై నిర్మించిన వంతెన కూలిపోయి పదిమందికిపైగా మృతిచెందిన సంగతి తెలిసిందే. బుధవారం రాత్రినుంచి నిర్వహించిన గాలింపుచర్యల్లో మరో నలుగురి మృతదేహాలు లభించాయని వడోదర కలెక్టర్ అనిల్ ధామేలియా వెల్లడించారు. ఇప్పటికీ ముగ్గురు వ్యక్తుల ఆచూకీ లభించడంలేదని ఆయన చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలునదిలో ఇప్పటికీ గాలింపు జరుపుతూనే ఉన్నాయి. ప్రజలు తాము ఏర్పాటుచేసిన కంట్రోల్‌రూమ్‌కు కాల్ చేయవచ్చని ఆయన స్పష్టంచేసారు. భారీ వర్షాలు నదిలో భారీగాఉన్నబురద కూడా గాలింపుచర్యలకు విఘాతం కలిగిస్తోంది. ఈ వంతెన కూలిన ప్రాంతంలో మరో ప్రత్యేక వంతెనను నిర్మించి ముందు నదిలో కూలిపోయిన వాహనాలను వెలికి తీసేందుకు కృషిచేస్తున్నట్లు చెప్పారు. ముజ్‌పూర్‌బ్రిడ్జి శ్లాబు కూలిపోవడంతో ఈ ఘోరప్రమాదం జరిగింది.

# బీహార్ ఓటరు జాబితా సవరణకు సుప్రీం ఓకే



## ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్‌కార్డు, ఐడి కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచన

**న్యూఢిల్లీ, జులై 10:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు గురువారం సుప్రీంకోర్టు అనుమతించింది. ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్‌కార్డుతో పాటు స్వయంగా ఎన్నికల సంఘం జారీ చేసిన ఐడి కార్డును పరిగణనలోకి తీసుకోవాల్సిన సూచించింది. వెరిఫికేషన్ కోసం పరిశీలించాలనుకుంటున్న 11 పత్రాల్లో ఆధార్, ఓటర్ ఐడి కార్డులను చేర్చకపోవడం వివాదాస్పదమైంది. ఎన్నికల సంఘం ప్రస్తావించిన ఆ పత్రాలు సమగ్రంగా లేవని తాజాగా అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను పరిగణనలోకి తీసుకోవడం న్యాయబద్ధమైందని మా అభిప్రాయం. వాటిని పరిగణించాలా లేదా? అన్నది ఎన్నికల సంఘమే నిర్ణయించాలి.. ఒకవేళ తీసుకోకపోతే అందుకు గల కారణాలను వెల్లడించాలి అని సుప్రీం పేర్కొంది.

ఇసిని అనుమానించడానికి ఏమీ లేదని, ఈ అంశంపై మరింత విచారణ జర గాల్సి ఉందని వ్యాఖ్యానించింది. అలాగే తదుపరి విచారణను జులై 28కి వాయిదా వేసింది. జులై 21కి కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేయాలని ఈసిని ఆదేశించింది. ఇదే అంశంపై గురువారం జరిగిన విచారణలో కొన్ని ప్రశ్నలు సంధించింది. ఈ ప్రక్రియలో ఎలాంటి తప్పులేదు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఒక వ్యక్తి ఓటును కోల్పోతే దాని గురించి అడిగేందుకు సదరు వ్యక్తికి సమయం ఉండదు. ఆ సవరించిన జాబితాను సవాలు చేసేందుకు వీలు ఉండదు. అలాగే ఈ ప్రక్రియ నిర్వహించడానికి ఇసికి ఉన్న అధికారం ఈ సవరణ ప్రక్రియ చెల్లుబాటు నిర్వహిస్తున్న సమయంపై వివరణ ఇవ్వాలి అని ఆదేశించిన సంగతి తెలిసిందే. దాదాపు 20 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగింది. ఈ క్రమంలో మరోసారి సవరణలు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం ఎంచుకున్న సమయంపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ వివాదంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీంలో నేడు విచారణ జరిగింది.

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయం బీహార్ రాజకీయాల్లో వివాదాస్పదమవుతోంది. దీనిని వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురైంది. ఇసి చర్యలను సుప్రీం ధర్మాసనం సమర్థించింది. ఇది రాజ్యాంగం ప్రకారం జరుగుతోన్న ప్రక్రియే నని వ్యాఖ్యానించింది. అయితే ఎన్నికల ముందు నిర్వహించడాన్ని మాత్రం ప్రశ్నించింది.

# హసీనాపై ప్రత్యేక ట్రిబ్యునల్ అభియోగాలు



**ఢాకా, జులై 10:** బంగ్లాదేశ్‌లో పదవీచ్యుతి పొంది భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాపై పలు అభియోగాలను నమోదుచేస్తూ ప్రత్యేక విచారణకమిటీ నిర్ణయించింది. ఆమెతోపాటు ఆనాటి హోంమంత్రి అసదుజ్జమాన్‌ఖాన్, మాజీ పోలీస్‌చీఫ్ చౌదరి అబ్దుల్లా అల్‌మమన్‌లపైనా ఐదు అభియోగాలు నమోదుచేసారు. హసీనా వీరు లేకుండానే వీరిపై విచారణచేసి తీవ్రస్థాయి నేరాలకు పాల్పడినట్లు ముగ్గురుసభ్యుల ప్రత్యేకకమిటీ నిర్ణయించింది. జస్టిస్ గోలమ్ మొర్తుజా మొజుందార్ అధ్యక్షతన ఉన్న ఈకమిటీ వీరుముగ్గురిపైనా ఐదు అభియోగాలునమోదుచేసింది. ఈట్రిబ్యునల్ జూన్ ఐదో తేదీ ప్రారంభం అయింది. హసీనాను హాజరుకావాలని, వార్తాపత్రికల్లో ప్రకటనలు కూడా ఇచ్చారు. గత ఏడాది ఆగస్టు ఐదోతేదీ నుంచి షేక్ హసీనా భారత్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ పురస్కార గ్రహీత మహ్మద్‌యూనస్ అధ్యక్షతన తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయింది. హసీనాను తమదేశానికి అప్పగించాలంటూ భారత్‌కు విజ్ఞప్తిచేసింది. అల్‌మమెన్‌ను గురువారమే అరెస్టుచేసారు. జడ్జిలు ఆమనపై అభియోగాలు నమోదుచేసిన వెంటనే ఆయన్ను అరెస్టుచేసారు. ఆలహమమన్ తాను నిర్దోషినని, విచారణలో ప్రాసిక్యూషన్‌కు అనుకూలంగానే నివేదిక ఇస్తానని ఆయన అభ్యర్థించారు.

ప్రాసిక్యూటర్లు హసీనా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లీక్ అయిన ఆడియో లను ఆధారాలుగాచూపిస్తున్నారు. షేక్ హసీనా, ఖాన్‌ల తరపున ప్రభుత్వమే న్యాయవాదిని నియమించింది. ట్రిబ్యునల్‌ముందు ఆయన తమ క్లయింట్లపేర్లను విత్‌డ్రాచేయాలనికోరుతూ పిటిషన్‌వేస్తే ట్రిబ్యునల్ వాటిని తిరస్కరించింది. తదుపరి విచారణను ఆగస్టు 3వ తేదీకి వాయిదా వేసింది. ఆమరుసటిరోజు ప్రాసిక్యూషన్ అందించిన నివేదికపై విచారణ జరుగుతుందని, సాక్షుల వాంగ్మూలాలుకూడా నమోదు అవుతా యని ట్రిబ్యునల్ జడ్జి వెల్లడించారు. హసీనా, ఆమె అవామీ లీగ్‌పార్టీలు ట్రిబ్యునల్, ప్రాసిక్యూ షన్ టీమ్‌ను తీవ్రస్థాయిలో విమర్శించాయి. వీరికి రాజకీయ పార్టీలతో సంబంధాలున్నాయని, ప్రత్యేకించి జమాతే ఇస్లామీ పార్టీతో విస్తృత సంబంధాలున్నాయని ఆరోపించారు. రాష్ట్ర బలగాలకు ఆదేశాలు జారీచేసినందుకుగాను హసీనా బాధ్యతవహిస్తారని అవామీ లీగ్‌పార్టీ అనుబంధ విభాగాలు మూకుమ్మడి దాడులు చేసి సామూహిక దాడులు, హత్యలు తీవ్రంగా గాయపరచడం వంటి హింసాత్మక విధానాలు అవలంభించడానికి కారణం అయ్యారని ప్రాసిక్యూషన్ ఆరోపిస్తోంది.

క్షతగాత్రులకు చికిత్సను కూడా నిరాకరించారని ఆరోపించారు. గత ఫిబ్రవరిలోనే ఐక్యరాజ్య సమితి మానవహక్కుల విభాగం సుమారు 1400 మందికిపైగా చనిపో యారని, విద్యార్థుల నిరసనలతో కూడిన హింసాత్మక వాతావరణంతో ఈ మారణకాండ కొనసాగిందని ఆరోపించింది. 227 మంది హత్యకు బాధ్యులైన షేక్ హసీనా హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారని చెపుతూ ఆరునెలల జైలు శిక్ష విధించింది. ఈట్రిబ్యునల్‌ను షేక్ హసీనా 2009లో ఏర్పాటుచేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో జరిగిన నేరాల విచారణకు ఈ ట్రిబ్యునల్ ఏర్పాటయింది. జమాతే ఇస్లామీ పార్టీకి చెందిన అనేక మందిని ఈ ట్రిబ్యునల్ విచారించింది. తొమ్మిది నెలల యుద్ధంలో ఈ పార్టీనేతలపైనే ఎక్కువ విచారణ చేసింది.

# తైవాన్ తీరంలో చైనా భారీ సైనిక విన్యాసాలు



**తైపేయి, జులై 10:** చైనా మరోసారి పసిఫిక్ మహాసముద్రంలో సైనిక ఉద్రిక్తతలను పెంచింది. తైవాన్ తీరాన్ని గురువారం చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన 12 యుద్ధవిమానాలు, 7 నౌకలు చుట్టుముట్టాయి. తమ పరిసర జలాల్లో యుద్ధ విమానాలు, నౌకలు కదలాడినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విమానాల్లో పది విమానాలు మధ్యరేఖను దాటి, తైవాన్ దక్షిణ–పశ్చిమగగన రక్షణ గుర్తింపు మండలిలోకి చొరబడ్డాయని వివరించింది. అయితే చైనాకు దీటుగా బదులిచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎంఎన్‌డీ పేర్కొంది. చైనా సైనిక కదలికలపై తైవాన్ తగిన జవాబు ఇచ్చింది. మా సార్వభౌమత్వాన్ని, ప్రాంతీయ భద్రతను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. మా విమానాలు, నావికాదళ నౌకలు, తీర రక్షణ క్షిపణి వ్యవస్థలు మోహరించాం. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. తీరంలో చైనా ఉద్రిక్తతలు పెంచుతున్న నేపథ్యంలో 'హాన్ గువాంగ్ 2025' పేరుతో తైవాన్ భారీ స్థాయిలో సైనిక డ్రిల్స్ చేపట్టింది. ఇప్పటి వరకు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎక్కువ రోజులుపాటు ఈ డ్రిల్స్ నిర్వహించాలని తైవాన్ నిర్ణయించింది. ఈ డ్రిల్స్‌లో తాజా తయారు చేసిన ఆయుధాలు, అమెరికా నుంచి దిగుమతి చేసిన అబ్రామ్స్ ట్యాంకులు, హై మొబిలిటీ ఆర్టిల్లరీ రాకెట్ సిస్టమ్ వంటివి వినియోగించనున్నారు. ఈ డ్రిల్స్‌లో అన్ని సర్వీసుల రెగ్యులర్ దళాలతో పాటు 22,000 మంది రిజర్వ్ ఫోర్స్ కూడా పాల్గొననుంది. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ డ్రిల్స్ జరగనున్నాయి. సైనిక విన్యాసాల సమయంలో విమాన ప్రయాణాలు, రవాణా వ్యవస్థలో తాత్కాలిక అంతరాయాలు ఏర్పడే అవకాశమున్నాయని తైవాన్ ప్రభుత్వం హెచ్చరించింది. అలాగే డ్రిల్స్ నేపథ్యంలో ప్రచారమవుతున్న తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. తైవాన్ సైనిక డ్రిల్స్‌పై చైనా ధ్వజమెత్తింది. హాన్ గువాంగ్ డ్రిల్స్ పేరుతో తైవాన్ అధికార పార్టీ డిపిపి ఆదేశ ప్రజలను మోసం చేస్తోందని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి కర్నల్ జియాంగ్ బింగ్ విమర్శించారు. డిపిపి పార్టీ ప్రస్తుతం తైవాన్‌లో అధికారంలో ఉంది. తైవాన్‌పై చైనా ఆధిపత్యాన్ని డిపిపి వ్యతిరేకిస్తోంది. తైవాన్ స్వతంత్ర్యాన్ని డిపిపి కోరుతోంది. ఈ క్రమంలో అధికార డిపిపి చర్యలపై చైనా తీవ్ర విమర్శిస్తోంది. తైవాన్ ప్రజలను 'స్వతంత్ర్యం' పేరిట డిపిపి భ్రమింపజేస్తోందని కర్నల్ జియాంగ్ బింగ్ అన్నారు. వాళ్లు ఎంత శిక్షణ తీసుకున్నా, ఎంత ఆధునిక ఆయుధాలు వినియోగించినా, చైనా దాడిని తట్టుకోలేరు. తైవాన్ – చైనా పునఃఏకీకరణ చారిత్రక అవసరం అని ఆయన వ్యాఖ్యానించారు.

# మరణశిక్ష పడిన కేరళ నర్సుపై విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం



**న్యూఢిల్లీ, జులై 10:** యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియకు మరణశిక్ష పడిన సంగతి తెలిసిందే. ఈ నెల 16న ప్రియకు ఉరిశిక్ష అమలుకానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుపై నమోదైన పిటిషన్‌ను విచారించేందుకు తాజాగా అత్యున్నత న్యాయస్థానం అంగీకరించింది. మరణశిక్ష నుంచి నిమిషను రక్షించేందుకు దౌత్యమార్గాన్ని ఉపయోగించాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీంలో పిటిషన్ దాఖలైంది. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. దీనిపై తదుపరి విచారణ ఈ నెల 14న ఉండనున్నట్లు తెలిపింది. కాగా 16న మరణశిక్ష అమలు నేపథ్యంలో దౌత్య చర్చలకు కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుందని, అది ప్రభావం చూపకపోవచ్చని సీనియర్ న్యాయవాది రాజేంత్ బసంత్ పేర్కొన్నారు. కాబట్టి త్వరగా విచారణ జరపాలని కోరారు.

ఈ సందర్భంగా షరియత్ చట్టం ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం చెల్లిస్తే నిమిషను విడుదల చేయవచ్చని ఆయన ధర్మాసనానికి తెలిపారు. పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సుకోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్‌కు వెళ్లారు. 2011లో వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకున్నారు. యెమెన్ చట్టాల ప్రకారం ఆ దేశానికి చెందిన తలాల్ అదిబ్ మెహదీనికి ఆమె వ్యాపార భాగస్వామిగా చేసుకుంది. వీరిద్దరూ కలిసి అల్ అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ప్రారంభించగా అది కొంతకాలం సజావుగా సాగింది. భర్త, కుమార్తె కేరళకు వెళ్లిపోయాక నిమిష ప్రియకు మెహదీ నుంచి వేధింపులు మొదలయ్యాయి. 2017లో అక్కడి నుంచి పారిపోయేందుకు ఆమె ప్రయత్నించింది. మెహదీకి మత్తుమందు ఇచ్చి, తన పాస్‌పోర్టు లాక్కోవాలని భావించింది. ఈ ప్రయత్నంలో మత్తుమందు మోతాదు ఎక్కువకావడంతో మెహదీ చనిపోయాడు. ఈ కేసును విచారించిన కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. గత ఏడాది నిమిష తల్లి ప్రేమకుమారి యెమెన్‌కు వెళ్లారు. బాధిత కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అవి ఫలించలేదు.



## బ్రెజిల్‌సహా 8 దేశాలపై

# ట్రంప్ భారీగా సుంకాలు!

**వాషింగ్టన్,జులై 10:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి గ్లోబల్ వాణిజ్యాన్ని ఉలిక్కిపడేలా చేశారు. బ్రెజిల్‌తో సహా ఎనిమిది దేశాలపై భారీ దిగుమతి సుంకాలు విధిస్తున్నట్లు బుధవారం అధికారికంగా ప్రకటించారు. వాటిలో బ్రెజిల్‌పై ఏకంగా 50 శాతం టారిఫ్ విధించడం సంచలనంగా మారింది. ఆగస్టు 1 నుంచి కొత్త సుంకాలు అమల్లోకి రానున్నాయి. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించారు. ఈ మేరకు బ్రెజిల్ సహా 8 దేశాలకు సుంకాల విధింపుపై లేఖలు రాసినట్లు పేర్కొన్నారు. కొత్తగా టారిఫ్‌లు విధించిన 8 దేశాల్లో బ్రెజిల్– 50శాతం, అల్జీరియా, ఇరాక్, లిబియా, శ్రీలంక–30 శాతం, బ్రునై, మోల్డోవా – 25 శాతం, ఫిలిప్పీన్స్ – 20 శాతం. ఈ దేశాలతో ట్రంప్ సుంకాలు విధించిన దేశాల సంఖ్య 22కి పెరిగింది. కేసు విచారణ వల్ల ఏప్రిల్‌లో అమలు చేసిన 10శాతం టారిఫ్‌ను ఇప్పుడు ఐదింతలుగా పెంచారు. ట్రంప్ దక్షిణ కొరియా, జపాన్‌లపై25శాతం టారిఫ్ విధించిన అనంతరం మయన్మార్, లావోస్, దక్షిణాఫ్రికా, కజకస్తాన్, మలేషియా, టునీషియా, ఇండోనేసియా, బోస్నియా, బాంగ్లాదేశ్, సెర్బియా, కంబోడియా, థాయ్‌లాండ్‌పై సుంకాలను పెంచారు. ఇప్పుడు మరో 8 దేశాలపై సుంకాలను విధించారు. బ్రిక్స్ కూటమిపై ఇప్పటికే ట్రంప్ తీవ్ర విమర్శలు చేశారు. బ్రిక్స్ కూటమి ఉద్దేశపూర్వకంగా అమెరికాకు నష్టం కలిగించేందుకు ఏర్పాటయ్యిందని ఆరోపించారు. అందుకే అందులో భాగస్వాములైన భారతదేశంతో సహా అన్ని దేశాలపై త్వరలో 10 శాతం టారిఫ్ విధిస్తామని తెలిపారు. బ్రిక్స్‌లో ఉన్న ఎవరైనా 10శాతం టారిఫ్ చెల్లించాల్సిందే.

బ్రిక్స్ ఏర్పాటుఅనేది అమెరికా డాలర్‌ను దిగజార్చడా నికే అని స్పష్టంగా కనిపిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యంలో డాలర్ ప్రామాణిక కరెన్సీగా కొనసాగాలి. అదే ఒక దేశ బలాన్ని నిర్ధారిస్తుంది. గతంలో పాలన సాగించిన కొందరు నేతల వల్లే డాలర్ స్థానం ప్రమాదంలో పడింది. కానీ నేను అలా జరగనివ్వనని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. అంతేకాక, తమ దేశంలో ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పే విదేశీ కంపెనీలకు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు కల్పిస్తామని ట్రంప్ వెల్లడించారు.

# చైనాతో అరుణాచల్‌కు సరిహద్దేలేదు..

## మా సరిహద్దు అంతా టిబెట్‌తోనే: సిఎం పెమా ఖండూ



**ఇటానగర్, జులై 10:** అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు, చైనాకు గట్టి షాకిచ్చేలా సంచలన వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చైనాతో అసలు సరిహద్దే లేదని, తమ రాష్ట్రానికి టిబెట్‌తో మాత్రమే సరిహద్దు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై కొత్త చర్చకు దారితీశాయి. ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఇచ్చినఇంటర్వ్యూలో పెమాఖండు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలో భాగంగా, అరుణాచల్ ప్రదేశ్ చైనాతో 1200 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటుందని విలేకరి ప్రస్తావించగా, సిఎం ఖండు వెంటనే కలగజేసుకున్నారు. ఈ విషయంలో నేను మిమ్మల్ని సరిదిద్దాలి. మాకు చైనాతో కాదు, టిబెట్‌తో సరిహద్దు ఉందని ఆయన వివరించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రానికీ చైనాతో సరిహద్దు లేదని ఆయన అన్నారు. చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, 1950లో చైనా టిబెట్‌ను బలవంతంగా ఆక్రమించుకుందని పెమా ఖండు గుర్తుచేశారు. అధికారికంగా టిబెట్ ఇప్పుడు చైనాఆధీనంలో ఉందని మాకు తెలుసు. కానీ వాస్తవానికి మా సరిహద్దు ఎప్పుడూ టిబెట్‌తోనే ఉండేది. అరుణాచల్ ప్రదేశ్ భూటాన్, మయన్మార్‌లతో పాటు టిబెట్‌తో అంతర్జాతీయ సరిహద్దులను పంచుకుంటోందని ఆయన తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగంలోని దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) అని చైనా చాలాకాలంగావాదిస్తోంది. తమ మ్యాపుల్లో కూడాచూపిస్తూ వివాదాన్ని రాజేస్తోంది. అయితే, చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తేల్చి చెబుతోంది. ఈ నేపథ్యంలో పెమా ఖండు చేసిన వ్యాఖ్యలు చైనా వాదనను మరింత బలహీనపరిచేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## గాలిలోనే విమానాలు ఢీకొని కేరళ పైలట్‌మృతి

**టొరంటో, జులై 10:** కెనడాలో జరిగిన విమాన ప్రమాదంలో కేరళకు చెందిన భారతీయ యువ పైలట్ ఒకరు మరణించారు. మానిటోబా ప్రావిన్స్‌లో రెండు శిక్షణా విమానాలు గాల్లో ఢీకొనడంతో ఈ విషాదకర సంఘటన చోటుచేసుకుంది. మృతుడిని కేరళకు చెందిన శ్రీహరి సుకేష్ (21)గా గుర్తించారు. ఈ ప్రమాదంలో కెనడాకు చెందిన సవన్నా మే రాయ్స్ (20) అనే మరో యువ పైలట్ కూడా మరణించాడు. శ్రీహరి, సవన్నా ఇద్దరూ మానిటోబాలోని హార్వ్స్ ఎయిర్ పైలట్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నారు. స్టెయిన్‌బాచ్ పట్టణం వద్ద శిక్షణలో భాగంగా చిన్న విమానాల్లో టేకాఫ్, ల్యాండింగ్‌లను ప్రాక్టీస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ ఒకే రన్‌వేపై ఒకేసారి ల్యాండ్ అయ్యేందుకు ప్రయత్నించారు. దీంతో సుమారు 400 మీటర్ల ఎత్తులో వారి విమానాలు ఒకదానికొకటి ఢీకొన్నాయని ట్రైనింగ్ స్కూల్ అధ్యక్షుడు ఆడమ్ పెన్నర్ పేర్కొన్నారు.

## మాకూ 'నోబెల్' ఇవ్వాలి: కేజ్రీవాల్



**చండీగడ్, జులై 10:** తన పాలనకు గానూ తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపాయి. ఆయన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రస్థాయిలో మండిపడింది. చండీగఢ్‌లో జరిగిన ది కేజ్రీవాల్ మోడల్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ సహా ఎన్నో శక్తులు మా ప్రభుత్వాన్ని అడ్డుకున్నా, మేము అద్భుతంగా పనిచేశాం. ఇన్ని అడ్డంకుల మధ్య ఇంత గొప్ప పాలన అందించినందుకు నాకు నోబెల్ బహుమతి ఇవ్వాలని కేజ్రీవాల్ అన్నారు. ఈవ్యాఖ్యలపై బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా స్పందిస్తూ.. అసమర్థత, అరాచకం, అవినీతి విభాగాల్లో నోబెల్ బహుమతి ఉండుంటే కేజ్రీవాల్‌కు తప్పకుండా వచ్చేదని ఎద్దేవా చేశారు.

## ట్రంప్‌పై దాడి కేసు: ఆరుగురి సస్పెన్షన్

**వాషింగ్టన్, జులై 10:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో పెన్సిల్వేనియాలోని బట్లర్ కౌంటీలో డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు ఘటనకు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్ల వైఫల్యమే కారణమని తేల్చారు. ఈ క్రమంలో నాడు విధుల్లో ఉన్న ఆరుగురిని సస్పెండ్ చేస్తూ సీక్రెట్ సర్వీస్ నిర్ణయం తీసుకొంది. ఈ విషయాన్ని ఆ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మ్యాట్ క్విన్న్ వెల్లడించారు. వీరందరిని భవిష్యత్తులో కీలక విధులకు దూరంగా ఉంచుతామన్నారు. బట్లర్‌లో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యత సీక్రెట్ సర్వీస్‌దేనని చెప్పారు. అదో ఆపరేషనల్ వైఫల్యమని అంగీకరించారు. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామన్నారు. ట్రంప్‌పై దాడి జరిగి మరో మూడు రోజుల్లో యేడాది పూర్తికానున్న వేళ సీక్రెట్ సర్వీస్ ఏజెన్సీ ఈ నిర్ణయం వెలువరించడం గమనార్హం.

## తాయెత్తులతో సంపాదన రూ.106 కోట్లు!


**లక్నో, జులై 10:** ఒకప్పుడు సైకిల్‌పై తిరుగుతూ ఉంగరాలు,తాయెత్తులు అమ్ముకునే ఒక సాధారణ వ్యక్తి ఇప్పుడు ఏకంగా రూ.106 కోట్ల సామ్రాజ్యాన్ని సృష్టించాడు. ఉత్తరప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మతమార్పిడుల ముఠా గుట్టు రట్టుకావడంతో జమాలుద్దీన్ అలియాస్ ఛంగూర్ బాబా అక్రమాల పుట్ట పగిలింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కూడా రంగంలోకి దిగింది. బలరాంపూర్ జిల్లాకు చెందిన ఛంగూర్ బాబా, అతని సహచరి నీతూ అలియాస్ నస్రీన్‌ను పోలీసులు ఇటీవల లక్నోలో అరెస్ట్ చేశారు. పేదలు, నిస్సహాయ కార్మికులు, వితంతువులే లక్ష్యంగా డబ్బు,పెళ్లి ఆశచూపి లేదా బెదిరించి ఈముఠా మత మార్పిడులకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఛంగూర్ బాబాకు చెందిన 40 వేర్వేరు బ్యాంకు ఖాతాల్లోకి మధ్యప్రాచ్య దేశాల నుంచి రూ.106 కోట్లకు పైగా నిధులు వచ్చినట్టు అధికారులు గుర్తించారు.

## రష్యాకు గట్టి ఎదురుదెబ్బ

**బ్రస్సెల్స్, జులై 10:** అంతర్జాతీయ వేదికపై రష్యాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్దం క్రితం మలేసియా ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఎంహెచ్17 విమానాన్ని కూల్చివేసింది రష్యానే అని యూరప్ అగ్రశ్రేణి మానవ హక్కుల న్యాయస్థానం (ఇసిహెచ్ఆర్) సంచలన తీర్పు వెలువరించింది. అంతేకాకుండా, 2022 నుంచి ఉక్రెయిన్‌లో రష్యా పాల్పడుతున్న హత్యలు, అత్యాచారాలు, మౌలిక సదుపాయాల ధ్వంసం వంటి అఘాయిత్యాలకు కూడా మాస్కోనే బాధ్యురాలని స్పష్టం చేసింది. 2014 జులై 17న ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్‌కు వెళ్తున్న మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం తూర్పు ఉక్రెయిన్‌లో కూలిపోయిన విషయం తెలిసిందే.

# నృసింహుని ముత్యాల పందిరి వాహనోత్సవములో అపశృతి!

మంగళగిరి, జులై 10, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ముత్యాల పందిరి వాహనం ఉత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. ధ్వజస్తంభం వద్ద నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపుగా బయలుదేరిన క్రమంలో ఒక్కసారిగా శ్రీ స్వామివారి ముత్యాల పందిరి వాహనం వెనుకకు ఒరిగి పోయింది. దేవస్థాన సిబ్బంది అప్రమత్తం కావడంతో ఉత్సవ విగ్రహాలు కిందకు పడిపోకుండా జాగ్రత్త పడడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనా ఉత్సవ ఏర్పాట్లలో అధికారులు



ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఈ తరహా ఘటనలకు కారణమని భక్తులు మండ పడుతున్నారు. ఈ నేపథ్యంలో కైంకర్య పరులు, దేవస్థాన అధికారులకు మధ్య సమన్వయ లోపం కారణంగానే ఇటువంటి ఘటనలు చోటు చేసుకుంటు వస్తున్నాయని భక్తులు అంటున్నారు. అలాగే ఉత్సవం సందర్భంగా జరిగిన ఊరేగింపు కార్యక్రమంలో బాణా సంచా పేల్చే క్రమంలో నిప్పు రవ్వలు ప్రమాదవ శాత్తు బాణా సంచా ఉంచిన వాహనంలో పడటంతో సదరు వాహనంలో ఉన్న సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం. వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# చదువు-అభివృద్ధి సంతోషంగా జరగాల్సిన ప్రక్రియ

## -విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

పొన్నూరు, జులై 10,ప్రభాతవార్త: విద్యార్థుల్లో చదువు, అభివృద్ధి అనేది సంతోషంగా జరగాల్సిన ప్రక్రియని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం నుంచి బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా




ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు,వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. సభకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ధన్య వాదాలు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల(1.ఫ్యాకల్టీ డెలవప్‌మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రెనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్‌టీ తరగతులు,5. బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకొంటున్నారన్నారు. తల్లిదండ్రు లందరూ మీ పిల్లలను బాగా ప్రోత్స హించినట్లయితే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందు తారని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడిం చారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుం దన్నారు. ఇప్పటి వరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయిఉంటారన్నారు. ఇప్పటి నుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో చదువు కున్న విద్యార్థులలో 90శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయ న్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టం ద్వారా ప్రతి 20మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడిని నియమిస్తా మన్నారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటి కప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతా మన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసు కోవడం వల్ల నూటికి నూరుశాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. అనంతరం వివిధ కంపెనీలలో అత్యధిక వార్షిక వేతనాలకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీసి, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, తల్లిదండ్రులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో గురుపౌర్ణమి వేడుకలు


సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త : పట్టణంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు



ఘనంగా జరిగాయి. శరభయ్య గ్రౌండ్స్ నందు, రఘురాంనగర్‌లోని సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ బాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి విశిష్టతను అర్చకులు తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి వివిధ రకాల అభిషేకాలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని బాబావారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇక్కడి స్వామివారు



అత్యంత మహిమగల స్వామిగా పేరు గాంచడంతో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద ఎత్తున తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ సగ్రాజు మదుసూధనరావు నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# కూటమి ప్రభుత్వం పై తిరుగుబాటు ప్రారంభమైంది : మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక కూటమి ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తున్నారని, ప్రతిపక్ష నాయకునిగా వారికి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈప్రభుత్వ హాయంలో మిర్చి, పత్తి, వరి, మామిడి ఏ పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. రైతులను ఇష్టనుసారం ప్రభుత్వ పెద్దలు దొంగలు, దౌర్జన్యకారులు అంటూ మాట్లాడటం అన్యాయమన్నారు. కేంద్రం నుండి తెచ్చిన లక్షాల కోట్లు అప్పు లలో కనీసం 5శాతం రైతులకు కేటాయించిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ తప్పులను నరిదిద్దుకోవాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలని



వైఎస్ జగన్ కోరేందుకు బైటకు వస్తే పోలీస్‌లు, ప్రభుత్వం వంద ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు. రైతులు సంక్రాంతి, దీపావళి, దసరా పర్వదినాలు చేసుకుంటున్నట్లు, సంతోషంగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రచారం చేస్తుందన్నారు. ఇంతవరకు ఇస్తానన్న అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఉన్న సమయంలో మామిడి రైతులకు ఇచ్చిన గిట్టుబాటు ధర ఇప్పుడు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. జగన్ మీటింగ్‌లకు వెళ్తే సామాన్యులపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తామని బెదిరిస్తూ అక్రమ కేసులు పెడుతున్న పోలీస్ అధికారులను వదిలిపెట్టబోమన్నారు. ఖచ్చితంగా అటువంటి అధికారులపై విచారణ ఉంటుందని, జైలుకు సైతం వెళ్ళాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హెచ్చరించారు.

# శాకాంబరి అలంకరణలో దుర్గా అన్నపూర్ణదేవి అమ్మవారు


సత్తెనపల్లి, జూలై 10 ప్రభాతవార్త : శాకాంబరి అలంకరణలో దుర్గా అన్నపూర్ణదేవి అమ్మవారు గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని అచ్చంపేట రోడ్డులో ఉన్న కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో గురుపౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను అమ్మవారిని దర్శించుకొని చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు



కాశీవిశ్వేశ్వరస్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కళ్యాణ అమ్మవారి అలంకరణకు సహకారం అందించారు.

# పల్నాడు జిల్లాలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు : సిఎండి పుల్లారెడ్డి

నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు అమలు చేయనున్నట్లు ఏపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి అన్నారు. గురువారం పల్నాడు జిల్లా సర్కిల్ పరిధిలో అధికారులతో కలిసి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా జిల్లా పరిధిలో రెవిన్యూ కలెక్షన్స్‌పై ఆరా తీశారు. అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ (సోలార్) పథకానికి సంబంధించి లక్ష్యాలు ఏ మేరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వ్యవసాయ కనెక్షన్ల కొరకు రెండు వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆ కనెక్షన్లను రైతులకు



ఇచ్చేందుకు అవసరమైన మెటీరియల్ ఇండెంట్‌ను అధికారుల నుండి తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో ఓవర్‌లోడ్ వలన ఇబ్బంది పడుతున్న వినియోగదారుల సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో పాటు జిల్లాకు సంబంధించి తమ డైరెక్టర్లు విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి వివరాలను తీసుకోవడం జరిగిందని ఏపిసిపిడిసిఎల్ సిఎండి పి.పుల్లారెడ్డి తెలియజేశారు. వారి వెంట జిల్లా విద్యుత్‌శాఖ అధికారులు ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి అవసరం : పల్నాడుజిల్లా ఎస్పీ


నరసరావుపేట, జూలై 10 ప్రభాతవార్త : విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి అవసరమని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక లింగంగుంట్ల శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల విజయానికి మెరుగైన నైపుణ్యాలు అవసరం అన్నారు. మార్కుల వెంట పరుగెత్తవద్దన్నారు. సోషల్ మీడియాకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. సమస్య వస్తే ధీటుగా స్పందించి అడుగులు వేయాలన్నారు. విద్యార్థులలో దాగి వున్న



ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కూడిన కమిటీలు కృషి చేయాలని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి.సంతోష్, ఆర్డీవో మధులత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో బూతు స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు

పెదనందిపాడుజులై 10,(ప్రభాతవార్త) రాష్ట్ర ఎన్నికల కమీషన్, రాష్ట్ర ప్రభుత్వ



ఆదేశముల మేరకు పెదనందిపాడు తహసీల్దార్. హేనాప్రియ, అధ్యక్షతన బూత్ స్థాయి అధికారులకు పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో గురువారం వారి విధుల పై జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమములో పాల్గొన్న బూత్ లెవెల్ అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# పెదనందిపాడు సాయి మందిర్లో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

పెదనందిపాడు జూలై 10 (ప్రభాతవార్త) పెదనందిపాడు సాయి మందిరంలో ప్రతి గురువారం జరిగే ప్రత్యేక పూజలతో పాటు. నేడు గురు పౌర్ణమి సందర్భంగా స్థల విగ్రహ దాత నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారికి స్వహస్తాలతో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయి మందిర్



శ్రీరామ్ వెంకట రామ మోహన్ రావు పద్మావతి దంపతులు. లక్ష్మి రత్న మాలల (విజయవాడ)చే ఆలయ ప్రధాన అర్చకులు గౌతం పాండే. పట్ట స్వామి శరత్ కుమార్ శర్మ. ఉదయ్ కుమార్ శర్మల బ్రహ్మత్వంలో ఉదయమే గోపూజ తో ప్రారంభమైన వేడుకలు గణపతి పూజ. మండపారాధన. మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక. అర్చన నీరాజన మంత్రపుష్ప ఇత్యాది కార్యక్రమాలు. అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగాయి ఉదయం నిర్వాహ కమిటీ సభ్యులు అరవల్లి రామ సుబ్బారావు ఉదయలక్ష్మి. దాసరి సత్యనారాయణ వసుంధర దేవి. సకలా వీరేంద్ర గుప్తా ఉదయలక్ష్మి. రావిపూడి అర్జున్ రావు సుజాత. దంపతులు. తడవర్తి సురేష్ బాబు. సకలా రమేష్ బాబు. రావిపూడి రమాదేవి. కొత్త నాగలక్ష్మి. దొరడ్ల ప్రతిమ. పోత్తూరి హరిప్రియ. కొత్త రూపమని చంద్రిక. నున్నసురేఖ .తదితరులుపాల్గొన్నారు. అనంతరం వేల మందికి సాయి మందిర్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తల్లిదండ్రుల సహకారంతోనే విద్యాభివృద్ధి

గుంటూరు విద్య,జులై 10,ప్రభాతవార్త : విద్యార్థులు సమగ్ర విద్యాభివృద్ధి సాధించాలంటే తల్లిదండ్రుల సహకారం చాలా ముఖ్యమని విఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. హైస్కూల్లో మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ గురువారం విజయవంతంగా జరిగింది. తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో హాజరై, విద్యార్థుల విద్యాస్థాయి,ప్రవర్తన,వ్యక్తిత్వాభివృద్ధిపై ఉపాధ్యాయులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం చేయడం ఎమోషనల్ క్షణంగా నిలిచింది.తల్లిదండ్రుల గౌరవం ,కృతజ్ఞత వ్యక్తీకరణకు ఈ సమావేశం ఒక పవిత్ర వేదికగా మారింది.కార్యక్రమంలో క న్నీటి పర్యంతమైన అనేక తల్లులు భావోద్వేగానికి లోనయ్యారు. డైరెక్టర్ వంగా శ్రీనివాసరావు




మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం లేకుండా విద్యార్థుల పూర్తి అభివృద్ధి సాధ్యపడదు కార్యక్రమం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య మానసిక అనుబంధాన్ని బలపరిచింది.అన్ని తరగతుల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులపై తమ పరిశీలనలను తల్లిదండ్రు లతో పంచుకున్నారు.తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినం దించి,ఇటువంటి సానుకూల కార్యక్రమాలు తరచూ జరగాలని అభిప్రాయ పడ్డారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలను నాటారు.

# ముగిసిన షిర్డీసాయి మందిర్ 26వ వార్షికోత్సవాలు

గుంటూరు కల్చరల్,జూలై 10,ప్రభాతవార్త : స్థానికవికాస్‌నగర్ 11వ లైను షిర్డిసాయి మందిర్‌లో గురువారం మందిర 26వ వార్షికోత్సవ వేడుకలు పూర్ణచంద్రరావు దంపతుల మరియు పాలకమండలి ఆధ్వర్యంలో విశేషంగా నిర్వహిస్తున్న క్రమంలో




గురువారం ఉత్సవాల ముగింపుగా ఉదయం శ్రీసాయిబాబా ఆలయ పాలకమండలి సభ్యులు గణపతి పూజలు నిర్వహించి ఆలయాన్ని సాయి బాబాను ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు,.ప్రత్యేక హారతులు నిర్వహించారు.భక్తుల సాయి పారాయణం,అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,విశేషంగా పాల్గొన్నభక్తులకు ప్రత్యేక తినుబండారాలతో అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ వార్షికోత్స వాలు విజయవంతగా ముగియడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ,ౕాయిబాబా వారి అనుగ్రహం ఎల్లప్పుడు ఉంటుందన్నారు.

# దళితులకు క్రైస్తవులకు న్యాయం చేయాలి

## -మంత్రులకు విజ్ఞప్తి చేసిన దళిత ప్రజా సంఘాలు

గుంటూరు విద్య,జూలై 10,ప్రభాతవార్త : నగరంలో గత 25సంవత్సరాలుగా సమాధి తోటలు నిండిపోయి,స్థలాలు లేక మతాచారం ఆచరించేందుకు ఇబ్బంది పడుతున్నారని క్రైస్తవ సమాధి తోటలకు స్థలాలు కేటాయించాలని,గత 10సంవత్సరాలుగా నిర్మాణ పనులు ఆగిపోయిన అంబేద్కర్ భవన్‌కు తక్షణమే



నిధులుమంజూరు చేసి భవన నిర్మాణం పూర్తిచేసి దళితులకు న్యాయం చేయాలని భీమ్‌సేన్ సేవాదళ్,చార్వాక యూత్,మాల ఐక్య సేవా సమితి ,మాల మహాసభ,ఐక్య( ఆలిండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్) ఐడియా,ఇద్వా సంఘాల నాయకులు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామి లను కలసి వినతిపత్రాలు సమర్పించారు.సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమానికి దిగుతామన్నారు.కార్యక్రమానికి నాయకత్వం వహించిన సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజసుందర్‌బాబు,నగరంలోని క్రైస్తవ సమాధి తోటలన్నీ నిండిపోయాయని మతాచారం ప్రకారం సమాధి చేయడానికి అంగుళం స్థలం కూడా లేదని,జిఎంసి కేటాయించిన స్థలాలు అన్ని చర్చిల క్రైస్తవులకు అందుబాటులోనికి తీసుకురావాలని,10 సంవత్సరాల క్రితం నిర్మాణం ఆగిపోయిన అంబేద్కర్ భవన్‌కు నిధులు మంజూరుకు జిల్లా అధికారులు ప్రజాసంఘాలు ఒత్తిళ్ళ మేరకు, మంత్రి వీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు నిధులకై ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి చేరుకున్నాయని,తక్షణమే జాప్యం లేకుండా నిధులుమంజూరు చేసి అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటు లోనికి తీసుకొని రావాలని వివరించారు.సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయకుడు కూడా సంఘాల ప్రతినిధులు కలసి వినతిపత్రాన్ని అందించారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్‌ను కూడా సంఘాల నాయకులు కలసి క్రైస్తవ సమాధి తోటలకు స్థలాలు మంజూరు గురించి చర్చించారు. మంత్రులను, కార్య దర్శులను కలసిన వారిలో నల్లపు నీలాంబరం, చిన్నం డేవిడ్ విలియమ్స్, బండ్లమూడి స్టాలిన్,కొప్పుల సురేష్ తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణాయుతమైన విద్యాభ్యాసంతోనే విద్యార్థుల భావి భవిష్యత్తు ఉజ్వలం

గుంటూరు విద్య,జూలై 10,ప్రభాతవార్త : విద్యార్థుల విద్యాభ్యాస కాలంలో క్రమశిక్షణాయుతమైన అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ఆదిత్య హైస్కూల్ సెక్రటరీ కరస్పాండెంట్ ఎం.వి.ఆర్.ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు.పాతగుంటూరు బాలాజీనగరంలోని ఆదిత్య హైస్కూల్లో గురువారం మెగా పెరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమం ద్వారా కుటుంబంలో ఎంతమంది పాఠశాల విద్యను ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారో వారందరికీ అర్హతలను బట్టి రూ.15000లు మంజూరు చేయడం ఆయా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో దోహదకారిగా మారిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాలెంపాటి నిఖిల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని అర్హులైన కుటుంబంలోని విద్యార్థులు తగిన విధంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.మార్చి 2025 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరుశాతం మా విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత చెందారని ఇది విద్యార్థులు వారి తల్లిదండ్రుల విజయం అని నిఖిల్ పేర్కొన్నారు.కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎతు_న హాజరయ్యారు.సత్య దర్శనం సీనియర్ ఎడిటర్ కస్తూరి వెంకటరమణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

## -తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ

కొల్లిపర,జూలై 10 ప్రభాతవార్త: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తహశీల్దార్ గుమ్మడి సిద్దార్థ అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు.. ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపా ధ్యాయురాలు డాక్టర్





సౌజన్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిద్దార్థ మాట్లాడుతూ తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్నా పాఠశాలకు వెళ్ళి పిల్లలు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకోవటం మంచిదన్నారు. తల్లిదండ్రులు తమపిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలన్నారు.ఎంపీడీఓ విజయలక్ష్మీ మాట్లాడుతూ చిన్నవయస్సులో విద్యార్థులకు సెల్‌ఫోన్లు ఇవ్వటంతో చెడిపోతున్నారని కాబట్టి ఇవ్వవద్దని హితవు పలికారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,విశ్రాంత ఎంఈవో ఆరిమండ బసవ కుటుంబరెడ్డి,భీబవరపు వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సత్ఫలితాలు

## -ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి శివనాగేశ్వరరావు

పొన్నూరు, జూలై 10,ప్రభాతవార్త: ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమిష్టి కృషితోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవు తుందని ఎన్ఎన్‌టి స్కూల్ డైరెక్టర్ కొలిపర్తి పదోతరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింద న్నారు. సెల్‌ఫోన్, టీవీ తదితరాలకు విద్యార్థులను దూరంగా ఉంచాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఇచ్చే వర్క్ పిల్లలు ఏ మేరకు




శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక సాయినగర్‌లోని పాఠశా లలో గురువారం తల్లిదండ్రులు, పాధ్యా యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శివనాగేశ్వరరావు మాట్లాడు తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు తమవంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని సక్రమమైన విధానంలో వెళ్ళే విధంగా చూడాలన్నారు. తాము కృషి చేస్తుండడం వల్లే సామాన్య మైన విద్యార్థులతో అసామాన్యమైన ఫలితాలను సాధిస్తున్నా మన్నారు. చేస్తున్నారోనన్న విషయాన్ని తల్లిదండ్రులు కూడా గమనిం చాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు విద్యార్థులను పంపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నా రు. అందరంకలిసి సమన్వయంతో సత్ఫలితాలను సాధించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుమన్నారు. సమావేశంలో పాఠశాల ఇన్‌చార్జి వెలనాటి రామదాసు, ఉపాధ్యాయులు నామా నాగేశ్వరరావు, మేఘవాణి, పేరెంట్ షేక్ జాఫర్, పూర్వ విద్యార్థి డాక్టర్ వీర్నపు నిస్సీ జోసఫ్ తదితరులు ప్రసంగించారు.

# కొల్లిపర వివేకా స్కూల్‌లో ఘనంగా "మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 2.0"


కొల్లిపర,జూలై 10 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత ్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన "మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 2.0" లో భాగంగా మండల కేంద్రం కొల్లిపర లోని వివేకా హైస్కూల్ నందు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ



సమావేశానికి స్కూలు ప్రిన్సిపాల్ టి.రాఘవరెడ్డి అధ్యక్షత వహించి స్కూలు రిపోర్టును సమర్పించి తదుపరి చేపట్టే కార్యక్రమాల గురించి తల్లిదండ్రులతో చర్చించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ పిల్లల పట్ల తల్లిదండ్రులు నిర్వహించవలసిన భాధ్యతలను వివరించారు.వాటితో పాటు క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్య యొక్క అవశ్యకత,విద్యార్థుల మనోవికాసానికి ఆటలు,కళలు కొరకు కొంత సమయాన్ని కేటాయించాలని దీనికి గాను తలిదండ్రులు సహకారం కావాలని తెలియజేసారు.తదనంతరం పలువురు తల్లితండ్రులు,ఉపాధ్యాయులు ప్రసంగించారు. కార్యక్రమాన్ని స్కూల్ ఇన్‌చార్జి అక్షయ్ పర్యవేక్షించారు. సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,గ్రామ పెద్దలు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,స్కూల్ ఉపాధ్యాయినీ..ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# మృతుడు కుటుంబానికి చెక్కు అందజేత

కొల్లిపర,జూలై 10 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలో కొద్ది రోజుల క్రితం పోకూరి జోజిబాబు క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు.జోజిబాబుకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఖాతా ఉండటంతో పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా ఉండటంతో గురువారం కొల్లిపర స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా మేనేజర్ అన్నవరపురెడ్డి రమేష్ రూ.2 లక్షల చెక్కును కుటుంబసభ్యులకు అందజేసారు.



# యురాలజీలో ఎక్సలెన్స్‌లో కీలక మైలురాయిగా సుజికాన్ 2025

విజయవాడ, జులై 10, ప్రభాతవార్త : విజయవాడ ప్రశాంత్ హాస్పటల్ కేంద్రంగా, మంగళగిరి సికె కన్వెన్షన్‌లో ఈనెల 11 నుండి 13 వరకు సుజికాన్ 2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని సుజికాన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా ధీరజ్ కాసరనేని తెలిపారు. గురువారం విజయవాడలోని ప్రశాంత్ హాస్పటల్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ 1000 మంది యురాలజిస్టులు, ప్రతినితులు పాల్గొని ఎండోస్కోపి నుండి పూర్తిస్థాయి రోబోటిక్ పునర్‌నిర్మాణ శస్త్రచికిత్సల వరకు యురాలజీలో వివిధ విభాగాలపై




అధ్యయనం, విజా ్ఞనంతో పాటు, లెగసీ టన్నెల్, పుణ్యక్షేత్ర దర్శనం, ఏకోపార్క్ ట్రెక్, బిపిహెచ్ అవేర్‌నెస్ వాకథాన్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ వంటి అంశాలను ప్రస్తావిస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ చైర్మన్ డా సివి సతీష్‌కుమార్, సైంటిఫిక్ కమిటీ ఇన్చార్జ్ డా పి శ్రీమన్నారాయణ, వాగస్ ఏపి తెలంగాణ కార్యదర్శి డా జి శ్రీనివాసరావు, వాగస్ అధ్యక్షుడు డా జి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగుకు ప్రజల నుండి విశేష స్పందన

**మంగళగిరి, జూలై 10, ప్రభాతవార్త :** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు.మంగళగిరి పట్టణ 14 వార్డులో జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన



కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ,ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని చాలా బాగా పనిచేస్తుందని తల్లికి వందనం అందిందని చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అదేవిధంగా పింఛన్లు ఒకటో తారీఖున అందించడం , వికలాంగుల పింఛను పింఛన్లు అందజేయడం పట్ల స్థానికలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ , గుంటూరు జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి, .రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు వాకా మాధవరావు గౌడ్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శేషయ్య, రాష్ట్ర మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయమూరు ఆశాలాల, వార్డు అధ్యక్షులు కొల్లి వేణుబాబు , ప్రధాన కార్యదర్శి వెనిగళ్ళ భద్రయ్య, బూత్ ఇంచార్జి ఆకురాతి లక్ష్మణ్, కమిటీ సభ్యులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి విద్యార్థి చదువుకు చేరువ చేయడమే లక్ష్యంగా

## తల్లికి వందనం

### -మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్

**మంగళగిరి, జూలై 10, ప్రభాతవార్త:** కుటుంబం లో ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే దృఢ నిశ్చయంతో నారా లోకేష్ తల్లికి వందనం పథకాన్ని అందరికీ అమలు పనిచేశారని మంగళగిరి



మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పేర్కొన్నారు.మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామం జడ్.పి.హెచ్.ఎస్ లో గురువారం జరిగిన మెగా పేరెంట్ టీచర్ సమావేశం లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పాల్గొని ప్రసంగించారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ బాధ్యతను నారా లోకేష్ ఏరికోరి తీసుకున్నారని,ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ ఈ పథకాన్ని అందించి నారా లోకేష్ ఆ కుటుంబాల్లో వెలుగులు నింపారని తెలిపారు.ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే లక్ష్యంతో తల్లికి వందనం పథకాన్ని నారా లోకేష్ అందరికీ వర్తింపచేశారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రైవేటు స్కూళ్ళ కు దీటుగా తీర్చిదిద్దడమే నారా లోకేష్ లక్ష్యమని తెలిపారు. మెగా పేరెంట్ టీచర్ సమావేశం సందర్భంగా నారా లోకేష్ విద్యార్థినీ విద్యార్థులకు నారా లోకేష్ పంపిన నోట్ బుక్స్ ను పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ మంగళగిరి కాన్స్టెన్సీ స్పెషల్ ఆఫీసర్ జీవిఎస్సార్ ప్రసాద్, మంగళగిరి ఎంపీడీవో సుగుణమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వర రావు, అన్నే చంద్రశేఖర్,యేమినేని సుధాకర్, బొర్రా శ్రీకాంత్, కొప్పాక ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

## 2029 నాటికి ఆ పార్టీలకు నూకలు చెల్లుతాయి

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి

**మాచర్ల, జులై 10 ప్రభాతవార్త:** 2029 నాటికి మురికి పార్టీలకు నూకలు చెల్లనున్నాయని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి యరమల రామ చంద్రారెడ్డి అన్నారు. కొవ్వూరులో జరిగిన మురికి పార్టీ సభలో ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వేరే పార్టీకి



చెందిన మహిళా ఎమ్మెల్యేపై చేసిన మురికి వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందన్నారు. ఇది సభ్యసమాజానికి చెడు సంప్రదాయాన్ని చూపిస్తుంది. విమర్శలు అభివృద్ధి మీద ఉండాలేగానీ వ్యక్తిగత జీవితంపై ఉండటం విచారకరం. ఇలాంటి భాషను ఇకనైనా ఆ పార్టీ నాయకులు మానుకోవాలని లేకుంటే 2029 ఎన్నికల్లో ఆ మురికి పార్టీలకు నూకలు చెల్లుతాయని పేర్కొన్నారు. రెంటపాళ్లలో చేసిన వ్యాఖ్యలు, చిన్న చిత్తూరు జిల్లాలో చేసిన వ్యాఖ్యలు, పదేపదే వాడుతున్న ఆ మురికి భాష ప్రతిఫలమే రాబోయే ఎన్నికల్లో నూకలు చెల్లడం ఖాయం. ప్రధాన పోటీ 2029లో కాంగ్రెస్ పార్టీ, టీడీపీ మధ్య ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో రెంటచింతల మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరావు, బీర్నీడి ఆదాము నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**మాచర్ల, జులై 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, 16వ వార్డు బూత్ ఇన్‌ఛార్జి సంభోజు వేణు, ఏఎన్‌యూ కమ్యూనికేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రాజెక్టు డైరెక్టర్ నండూరి వెంకటరమణ, ప్రిన్సిపల్ యనమదల వెంకట రామయ్యలు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా యాగంటి మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర గొప్పదని, కూటమి ప్రభుత్వం సమాజంలో స్త్రీకి గొప్ప ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కళాశాలలో తల్లికి వందనంలో భాగంగా తల్లిదండ్రుల పాదాలను కడిగి పూలను సమర్పించి వారి ఆశీర్వాదాలను తీసుకున్నారు. కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్స్ శ్రీనివాసరావు, సుబ్బారావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**వినుకొండ, జులై10, ప్రభాతవార్త:** గురుపౌర్ణమి పురస్కరించుకొని పట్టణంలోని నర్సరావుపేట రోడ్డులోని సాయిబాబా మందిరం, బోసుబొమ్మ సెంటర్ నందు గల సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీ.వీ సాయిబాబా మందిరాల్లో జరిగిన ప్రత్యేక పూజా



కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించారు. బాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వినుకొండ ప్రాంతం, రాష్ట్రం సుభిక్షింగా ఉండాలని కోరుకున్నారు.

## యోగ గురువు శ్రీనివాసరావుకు ఘన సత్కారం

**గుంటూరుతూర్పుజులై10, ప్రభాతవార్త:** సమాజంలో గురువుల స్థానం పదిలమని, ఆ గురువులను పూజించటం దేవునితో సమానమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువారం స్థానిక శాసన సభ్యుల వారి కార్యాలయంలో యోగా గురువు జుజ్జూరి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో జుజ్జూరి



శ్రీనివాసరావు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ ద్వారా యోగ ప్రాముఖ్యతను వివరించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వందల మంది అభ్యాసకులకు శిక్షణ ఇచ్చారు. గురు పౌర్ణమి సందర్భంగా జుజ్జూరి శ్రీనివాసరావును ఎమ్మెల్యే నసీర్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గురువల్లు పూజించుకోవడం అందరి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమా శంకర్, మద్దిరాల మ్యాని, కొత్తూరు వెంకట్, వాకా వీరారెడ్డి, గుడిపల్లి వాణి, వంగర ఏడుకొండలు, రాజశేఖర్, మొవ్వ శైలజ, లోకేష్, చల్లా ఆంజనేయ ప్రసాద్,గుడిపల్లి నవీన్, మధు, పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాం

### -భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ

**గుంటూరు విద్య, జూలై 10, ప్రభాతవార్త :** విద్యార్థి ని,విద్యార్థుల అభిరుచులకను గుణంగా సర్వతోముఖాభివృద్ధిని





సాధించడానికి తమవంతు కృషి చేస్తున్నామని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం మెయిన్ కాంపస్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0కార్యక్రమంలో ఆయన పాల్గొని... మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తూ నైపుణ్యాలను మెరుగు పరచుకునేలా తర్ఫీదు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, రెవెన్యూ సర్వేయర్ సునీల్‌కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు బంగారు భవిష్యత్ అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని దీనిలో భాగంగా విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సమావేశంలో ఉపాధ్యాయ సిబ్బంది,తల్లిదండ్రులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భాష్యం విద్యాసంస్థల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 2.0కార్యక్రమం జరిగింది.

## గాంధీనగర్ ప్రాథమికోన్నత పాఠశాల్లో తల్లికి పాదాభివందనం

**గుంటూరు విద్య, జూలై 10, ప్రభాతవార్త :** మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ ప్రాథమికోన్నత పాఠశాల గాంధీనగర్‌లో చాలా అద్భుతంగా జరిగినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నరసింహారావు తెలియజేశారు.తరగతి ఉపాధ్యాయుల కృషి మేరకు వందకు పైగా తల్లిదండ్రులు మెగా పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైనట్లు,ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులతో ఫోటో సెషన్‌లో భాగంగా ఫోటోలు దిగినట్లు,ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో తరగతి ఉపాధ్యాయులు సమావేశమై విద్యార్థుల సమగ్రాభివృద్ధి గురించి చర్చించి,విద్యార్థులచే తల్లులకు పుష్పాలు ఇచ్చి వారికి పిల్లలచే పాదాభివందనం చేయించినట్లు,తల్లులకు వారి పేరిట మొక్కలను పంచినట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.13000లు ఇచ్చినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.స్థానికవార్డు తెదేపా అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ కూటమి పాలనలో విద్యార్థిని,విద్యార్థులందరికీ ఉచిత యూనిఫామ్,ఉచిత పుస్తకాలతోపాటు నాణ్యమైన సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందజేస్తున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు వాణి,విద్యాకమిటి చైర్మన్ శ్రీలక్ష్మీ ౹,వైస్ చైర్మన్ శ్రావణి,విద్యాకమిటీ మెంబర్స్ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు స్థాని పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.అనంతరం తల్లిదం డ్రులు,విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులందరూ కలసి సహపంక్తి భోజనాలు చేశారు.

## జిసికెవిఎన్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

**గుంటూరు విద్య, జూలై 10, ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని గుంటూరు చలమయ్య కర్పూరపు వెంకట నారా యణ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.కార్యక్రమానికి డిగ్రీ కళాశాల కార్యదర్శి కర్పూరపు సూర్యనా



రాయణ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథులుగా బాపూజి కమిటి కార్యదర్శి కర్పూరపు రామకృష్ణప్రభు మరియు బాపూజి కమిటీ అధ్యక్షుడు సాదు శివశంకర్ రావులు విచ్చేశారు .ముందుగా కార్యదర్శి కర్పూరపు సూర్యనారాయణ మాట్లాడుతూ గురువులను ఉపాధ్యాయులను పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమిగా పిలుస్తారని,వేదాలను విభజించి మహాభారతం మరియు పురాణాలను రచించిన వ్యక్తిగా వేద వ్యాసుడ్ని కొలుస్తారని,వేదవ్యాసుని జన్మదినంగా కూడా ఈ దినాన్ని జరుపుకుంటారన్నారు .ఆషాడ మాసంలో వచ్చే పౌర్ణమి రోజును గురుపౌర్ణమిగా ఆచరిస్తారన్నారు. ముఖ్యఅతిథి,బాపూజి కమిటీ కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు మాట్లాడుతూ విద్యాబుద్ధులను నేర్పించే గురువులను గౌరవిస్తే జీవిం సన్మార్గంలో పయనిస్తుందని,కాబట్టి గురువుల ఎడల భక్తిశ్రద్ధలను కలగి ఉండాలన్నారు.గురు పౌర్ణమి హిందూమతంలో అత్యంత ముఖ్యమైనరోజని,ఈ దినం విద్యార్థులు బోధించే గురువులకు ప్రార్థించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారన్నారు.మరో ముఖ్యఅతిథి సాదు శివశంకర్‌రావు మాట్లాడుతూ వేదవ్యాసుడు హిందూ ధర్మం యొక్క ఆది గురువు,ఈయన వేదాలను వర్గీకరించి,18పురాణాలు మరియు మహాభారతాన్ని రాసిన మహా గొప్ప వ్యక్తిగా కొలుస్తారన్నారు.ఈ సందర్భంగా వ్యాసమహర్షి చిత్రపటానికి పూల మాలలతో అలంకరించి, నమస్కరించారు.మరియు కళాశాల అధ్యాపకులను సన్మానించడం జరిగింది.తొలుత కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళీ శ్రీనివాసరావు అతిథులను సభకు పరిచయం చేసి,కార్యక్రమాన్ని సజావుగా సాగునట్లు చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు 1 మరియు 2 ఎ.శ్రీధర్,వై,చంద్రశేఖర్లు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**బాపట్ల, జులై10, ప్రభాతవార్త:** విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.గురువారం సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమం



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని తాను బలంగా నమ్ముతానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ని చేసినటువంటి ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు.పిల్లల అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకి తెలియజేయడంతో పాటు తల్లితండ్రుల సలహాలు సూచనలు గ్రహించడం ద్వారా పాఠశాలలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి అనేటువంటి దృక్పథంతో దృఢ సంకల్పంతో ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనేటువంటి విధానం ద్వారా ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఇచ్చేటువంటి పుస్తకాలు బ్యాగులు షూస్, బెల్టులు వీటిపై ఏ రాజకీయ నాయకుడు ఫోటో లేకుండా గురువులందరికీ మార్గదర్శకుడు అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో కిట్లు అందించడం ద్వారా నేటి బాలలైనటువంటి రేపటి పౌరులలో ఒక సర్వేపల్లి రాధాకృష్ణ గూర్చి తెలియజేయడం జరుగుతోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చామన్నారు. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న లోకేష్

### -ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కుమార్

**మాచర్ల, జులై 10 ప్రభాతవార్త:** విద్యాశాఖ మంత్రినారా లోకేష్ నిర్ణయాల వల్ల ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ అన్నారు. మెగా పేరెంట్స్ డే 2.0లో భాగంగా మాచర్లలోని ఎంపీపీ



పాఠశాలలో పాల్గొని ఆయన మాట్లాడారు. సన్నబియ్యంతో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం అమలు, పుస్తకాలపై స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోలు ముద్రించడం వల్ల విద్యార్థులు ఆదర్శవంతంగా జీవిస్తారన్నారని లోకేష్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం ఇవ్వడం వల్ల తల్లిదండ్రులకు ఆర్థికభారం తగ్గి, విద్యార్థులు డ్రాప్ కాకుండా చదువుకుంటారన్నారు. జగన్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థలో ఎన్నో అవకతవకలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చల ద్వారా మెరుగైనా ఫలితాలు సాధిస్తారన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వంకాయలపాటి మహేష్, హనుమంతు, సంసోను, బాబు, ఉపాధ్యాయులు రమాదేవి, శ్రీలత, రహమాన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల నారాయణ స్కూల్‌లో మెగా పేరెంట్స్‌డే వేడుకలు

**మాచర్ల, జులై 10 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని నారాయణ స్కూల్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల పట్టణ ఎస్సై





సంధ్యారాణి, ప్రభుత్వ వైద్యశాల కంటి డాక్టర్ లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లలు బాగా చదువుకోవాలన్నారు. ఏ రాష్ట్రంలోఓ చేయని విధంగా మన రాష్ట్రంలో అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ, ఎయిడెడ్ మున్సిపల్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ మెగా కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందించాల్సిన విషయమన్నారు. ప్రిన్సిపల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ చదువుల పండుగ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 విద్యార్థుల భవిష్యత్ ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఏజీఎం లక్ష్మణ్‌రెడ్డి, కోఆర్డినేటర్స్ భద్రారెడ్డి, గౌసియా రిహానీ, స్కూల్ ఇన్‌ఛార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, రాజేశ్వరి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రవీంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జెడ్పి హై స్కూల్ నందు మెగా పీటిఎం ఆత్మీయ సమావేశం

**వినుకొండ, జులై10, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని ఎన్నెసీ ్ప కాలనీలోని జెడ్పి హై స్కూల్ నందు మెగా పీటిఎం ఆత్మీయ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు ఈ



కార్యక్రమంలో ఆనందంగా పాల్గొనడం జరిగిందని స్కూల్ హెచ్‌ఎం వీరప్పయ్య తెలిపారు. తెదేపా నాయకులు సీనియర్ కౌన్సిలర్ పి.వి సురేష్‌బాబు, డిసి ఛైర్మన్ గంగినేని రాఘవలు కార్యక్రమంలో పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే కాకతీయ సేవా సమితి అధ్యక్షులు గంగినేని రామయ్య, వార్డెన్ రేణుకమ్మ, ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## షిర్డి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు

**వత్సవాయి, జులై 10, ప్రభాతవార్త :** వత్సవాయి షిర్డీ సాయిబాబా మందిరంలో వేంచేసిన షిర్డీ సాయిబాబాకు గురుపౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా అభిషేక పూజాధిక్రతువులు నిర్వహించారు. ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు.

## తొలగించిన విగ్రహాలను మున్సిపాలిటీ తీర్మానం ప్రకారం పునఃప్రతిష్టించాలి

**బాపట్ల, జులై10, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో రహదారి విస్తరణలో భాగంగా బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో తొలగించిన స్వర్గీయ మాజీ గవర్నర్ కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని, మున్సిపల్ కార్యాలయం ఎదురు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను పునప్రతిష్టించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి డిమాండ్ చేశారు. గురువారం స్వర్గీయ కోన ప్రభాకర్ రావు జయంతి సందర్భంగా రథం బజార్లోని కోన ఛాంబర్స్ నుంచి పాత బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి విస్తరణలో భాగంగా బాపట్ల



పాత బస్టాండ్ లో తానే ముందుగా తన తండ్రి కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని తొలగించి రహదారి పనులు ప్రారంభించామన్నారు. నూతన డివైడర్ ఏర్పాటు చేసిన తర్వాత పాత బస్టాండ్ లో కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని, మున్సిపల్ కార్యాలయం ఎదురు తూర్పు ముఖంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయటానికి మున్సిపాలిటీలో తీర్మానం చేశామన్నారు. ఆ తీర్మానానికి అనుగుణంగా ఆ రెండు విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. దీనిపై తాము మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్‌కు అనేకసార్లు వినతి పత్రాలు అందించామని దీనిపై వాళ్లు దాటవేసే కార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. స్థానిక రాజకీయాలతో ముడిపెట్టి రెండు విగ్రహాలను పెట్టనీయకుండా అడ్డుకుంటున్నారని ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. బాపట్ల ప్రాంతానికి ఎంతో సేవ చేసి బాపట్ల ప్రాంతం నుంచి జాతీయస్థాయిలో రాజకీయ నాయకుడిగా నటుడిగా క్రీడాకారుడుగా ఎదిగిన కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసి భావితరాలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ప్రతి పేదవాడికి సొంతిల్లు అనేటువంటి కార్యక్రమాలతో పేదల గుండెల్లో పదిలంగా ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపాలిటీలో గతంలో తీర్మానం చేసిన ప్రకారం ఆ స్థానంలో ఏర్పాటు చేయాలన్నారు. ఇది బాపట్ల పట్టణ ప్రజల ఆకాంక్ష అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉద్యమం తీవ్రతరం దాల్చకముందే ఆ రెండు విగ్రహాలను పున ప్రతిష్ట చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట కోన అభిమానులు వైసీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## యం.వి. రాజ పాలెం జిల్లా ఉన్నత పాఠశాల ఘనంగా మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్

**కర్లపాలెం, జులై10, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలోని





యం.వి.రాజు పాలెం జిల్లా ఉన్నత పాఠశాల మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం జెడ్పిటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,పేరెంట్స్ కమిటీ చైర్మన్ పులుగు రాంబాబు రెడ్డి (అగ్గి రాముడు), ప్రధానోపాధ్యాయులు పిట్టు విజయ్ భాస్కర్ రెడ్డి, నాయకులు ఆట్ల బాల శంకర్ రెడ్డి,పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మొక్కలు మానవ మనుగడకు ఉనికి పట్టు

**కర్లపాలెం, జులై10, ప్రభాతవార్త:** మొక్కలు మానవ మనుగడకు ఆధారమని మండల అభివృద్ధి అధికారి అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలో ఎంపీపీ ఎస్ కర్లపాలెం లో జరిగిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా స్థానిక జడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి గారు, ఎంపీడీవో గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ క్రమశిక్షణ గల విద్య విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచన ఇచ్చారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు మొక్కలను పంపిణీ చేశారు, తల్లిదండ్రులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు. విమల్మ, లక్ష్మీ ప్రసన్న, బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలలో తనిఖీలు

**పిట్లవానిపాలెం, జులై10, ప్రభాతవార్త:** ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమం లో భాగంగా దుకాణాలలో తనిఖీలు నిర్వహించామని చందోలు ఎస్ ఐ ఎం వి శివకుమార్ అన్నారు.బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు గురువారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ కార్యక్రమంలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎంవి శివకుమార్ తమ పరిధిలో ఉన్న విద్యాసంస్థల సమీపంలోని దుకాణాలు, బడ్డీ కొట్లును విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిబంధనల ను



ఉల్లంఘించి పొగాకు ఉత్పత్తులు,పాన్, గుట్కా వంటి వాటిని విక్రయిస్తున్న వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తో పాటుగా సిబ్బంది కూడా పాల్గొన్నారు.

11-7pg10exJ.qxd:11-7pg10exJ.qxd 01/01/01 7:55 AM Page 1



### యూరప్ పర్యటనలో..
## భారత్ హాకీ జట్టు విక్టరీ
### ఐర్లాండ్‌పై 6-1 తేడాతో విజయం



**న్యూఢిల్లీ:** భారత పురుషుల హాకీ జట్టు హాకీ క్లబ్ ఆరంజేరూడ్‌లో ఐర్లాండ్‌పై 6-1 తేడాతో ఆధిపత్య విజయంతో తమ యూరప్ పర్యటనను ప్రారంభించింది. కనీసం ఒక్క అడుగు కూడా తప్పు చేయకుండా నాలుగు క్వార్టర్లలో భారత్ పూర్తి ప్రదర్శన కనబరిచింది. ఉత్తమ్ సింగ్ పురుషుల జట్టుకు గోల్ చేయడం ప్రారంభించగా, తరువాత అమన్‌దీప్ లక్రా జట్టు ఆధిక్యాన్ని పెంచాడు. దీని తర్వాత ఆదిత్య లాలేజ్ వరుసగా గోల్స్ చేయడంతో అద్భుతమైన బ్రేస్‌ను సాధించాడు. ఫార్వర్డ్ ఆటగాళ్లు సెల్వం కార్తీ మరియు బాబీ సింగ్ ధామి కూడా ఒక్కొక్క గోల్ చేసి స్కోరు షీట్‌లో చోటు సంపాదించారు. భారత్ తమ డిఫెండింగ్‌లో పటిష్టంగా ఉండటంతో ఐర్లాండ్ ఒక ఓదార్పు గోల్ మాత్రమే చేయగలిగింది. కాగా యూరప్ పర్యటనలో ఐర్లాండ్ తర్వాత భారత్ తదుపరి ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బెల్జియం మరియు ఆతిథ్య నెదర్లాండ్స్‌తో తదుపరి రెండు వారాల పాటు ఆడుతుంది. ఈ పర్యటనతో, హాకీ ఇండియా భారత పురుషుల జాతీయ జట్టు కోసం ప్రతిభ సమూహాన్ని బలోపేతం చేయడం మరియు తదుపరి తరం భారత హాకీ స్టార్లకు అంతర్జాతీయ మ్యాచ్ సమయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

### యుఎస్ స్మాష్ టేబుల్ టెన్నిస్‌లో..
## క్వార్టర్ ఫైనల్స్‌కు మానవ్-మనుష్
### సింగిల్స్‌లో శ్రీజ, సత్యన్ నిష్క్రమణ




**న్యూఢిల్లీ:** యుఎస్ స్మాష్ 2025 ప్రారంభ ఎడిషన్‌లో భారత నంబర్ 1 పురుషుల డబుల్స్ జోడీ మానవ్ ఠక్కర్ మరియు మనుష్ షా క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. అమెరికాలోని లాస్ వెగాస్‌లోని ఓర్లీన్స్ అరీనాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో క్రొయేషియాకు చెందిన టోమిస్లావ్ పుకార్ మరియు స్లోవేనియాకు చెందిన లుబోమిర్ పిస్తేజ్ మిక్స్‌డ్ జోడీపై భారత ద్వయం 4గేమ్‌ల (12-14, 11-9, 11-8, 11-7) తేడాతో విజయం సాధించింది. వారు ఇప్పుడు క్వార్టర్ ఫైనల్స్‌లో నాల్గవ సీడ్ దక్షిణ కొరియా జంట లిమ్ జోంగ్‌హూన్ మరియు అన్ జేహ్యూన్‌తో తలపడనున్నారు. కాగా డబ్ల్యూటీటీ గ్రాండ్ స్మాష్ ఈవెంట్‌లో తమ తొలి సెమీఫైనల్ ప్రదర్శనను భారత్ జోడీ లక్ష్యంగా పెట్టుకుంది. తదుపరి దియా చిటాలేతో జతకట్టిన మనుష్, ప్రపంచ పతక విజేత హాంకాంగ్ జంట వాంగ్ చన్ టింగ్-దూ హోయ్ కెమ్ చేతిలో తీవ్రంగా పోరాడిన ఐదు గేమ్‌ల (3-11, 7-11, 11-5, 11-4, 7-11) మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోయారు. రెండు ఆటలలో వెనుకబడిన భారత జంట అద్భుతమైన పునరాగమనం చేసి నిర్ణయాత్మక జట్టును నిలబెట్టింది. కానీ చివరికి, అనుభవజ్ఞులైన హాంకాంగ్ జంట చివరి ఆటలో వ్యూహాత్మక విజయంతో భారతీయులను అధిగమించింది. ఇక రెండో రౌండ్‌లో ముగిసిన భారత సింగిల్స్ ప్రచారం పురుషుల సింగిల్స్‌లో సత్యన్ జ్ఞానశేఖరన్ మరియు మహిళల సింగిల్స్‌లో శ్రీజ అకుల ఇద్దరూ తమ తమ మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో భారత సింగిల్స్ ప్రచారం రెండో రౌండ్‌లో ముగిసింది. సాథియాన్ తొలి గేమ్ గెలిచినప్పటికీ, నాలుగు గేమ్‌లలో చైనాకు చెందిన పెంగ్ జియాంగ్ చేతిలో ఓడిపోయింది, శ్రీజ తన వరుస గేమ్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌అప్‌లో జపాన్ ప్యాడ్లర్ హునోకా హాషిమోటో చేతిలో ఓడిపోయింది.

### మహిళల తొలి టి20లో..
## భారత్ సూపర్ విక్టరీ




### ఇంగ్లండ్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** తొలి టీ20 సిరీస్‌లో ఇంగ్లండ్‌పై భారత మహిళలువిజయాన్ని నమోదు చేశారు. మాంచెస్టర్‌లో జరిగిన ఐదు మ్యాచ్‌ల నాల్గవ టీ20 సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఇంగ్లండ్‌పై 3-1 తేడాతో భారత మహిళా క్రికెట్ జట్టు టీ20లో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది. ఈ సిరీస్‌లో ఇంకా ఒక ఆట మిగిలి ఉండగానే ఈ విజయం సాధించింది. దాదాపు రెండు దశాబ్దాల టీ20 క్రికెట్ ప్రయాణంలో ఈ విజయం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇక ఈ సిరీస్ అంతటా భారత స్పిన్నర్లు తమ ఆధిపత్యాన్ని కొనసాగించారు, ఇంగ్లాండ్‌ను 126 పరుగులకే పరిమితం చేశారు. ఆ తర్వాత భారత బ్యాటర్లు కేవలం 17 ఓవర్లలోనే 4 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించారు. ఆతిథ్య జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లీష్ ఓపెనర్ సోఫియా డంక్లీ ప్రారంభంలోనే రెండు బౌండరీలతో భారత్‌పై ఒత్తిడి పెంచడం ప్రారంభించింది. కానీ ఆరో ఓవర్‌లో స్టార్ ఇండియన్ బౌలర్ దీప్తి శర్మ ఆమె ఇన్నింగ్స్‌ను తగ్గించింది. రెండు వికెట్లు త్వరగా కోల్పోయిన తర్వాత, కెప్టెన్ టామీ బ్యూమాంట్ మరియు ఆలిస్ కాప్సే భాగస్వామ్యాన్ని నిర్మించడం మరియు ఆట వేగాన్ని నియంత్రించడం ప్రారంభించారు. అయితే, భారత స్పిన్నర్లు వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. 11వ ఓవర్లో వారి భాగస్వామ్యానికి చెక్ పెట్టి 17వ ఓవర్లో 7 వికెట్లకు 101 పరుగులకు అకస్మాత్తుగా పతనానికి కారణమయ్యారు. ఆల్ రౌండర్లు సోఫీ ఎక్లెస్టోన్ మరియు ఇస్సీ వాంగ్ ఏదో ఒకవిధంగా ఇంగ్లాండ్‌ను గౌరవప్రదమైన స్కోరుకు తీసుకెళ్లగలిగారు. ఇచ్చిన 20 ఓవర్లలో 126 పరుగులు చేశారు. 127 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత ఓపెనర్లు షఫాలీ వర్మ (31), స్మృతి మంధాన (32) 56 పరుగుల భాగస్వామ్యంతో బలమైన ఆరంభాన్ని అందించారు. తరువాతి 15 పరుగులలోపు ఇద్దరు ఓపెనర్లు వెనుదిరిగినప్పటికీ, వారు జెమిమా రోడ్రిగ్స్ మరియు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు గట్టి పునాది వేశారు, వారు రెండు వికెట్లు ఆలస్యంగా కోల్పోయినప్పటికీ భారతదేశాన్ని విజయపథంలో నడిపించారు. ఇక ఈ నెల 12న జరిగే టీ20 సిరీస్‌లోని చివరి మ్యాచ్ కోసం భారత జట్టు బర్మింగ్‌హామ్‌కు బయలుదేరింది.



### ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్స్‌కు
## భారత్ మహిళల జట్టు
### క్వార్టర్ ఫైనల్స్‌లో పురుషుల టీం ఔట్

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్-2025 టోర్నమెంట్‌లో భారత మహిళల కాంపౌండ్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అంటాల్యలో నిరాశపరిచిన ప్రపంచ కప్ తర్వాత భారత కాంపౌండ్ ఆర్చర్లు తిరిగి ఫామ్‌లోకి వచ్చారు, స్పెయిన్‌లో జరిగిన మాడ్రిడ్ ఆర్చరీ ప్రపంచ కప్‌లో మహిళల జట్టు బంగారు పతక మ్యాచ్‌కు చేరుకున్నారు. జ్యోతి సురేఖ వెన్నం, ప్రితికా ప్రదీప్, పర్నీత్ కౌర్‌లతో కూడిన భారత త్రయం సెమీఫైనల్లో ఇండోనేషియాను 230-226 తేడాతో ఓడించి, ప్రపంచ కప్ సర్క్యూట్‌లో ఈ సీజన్‌లో రెండవ ఫైనల్ ప్రవేశాన్ని నిర్ధారించుకుంది. అంతకుముందు, భారత్ ర్యాంకింగ్ రౌండ్‌లో అద్భుతమైన 2116 పాయింట్లను నమోదు చేసి చార్టులలో అగ్రస్థానంలో నిలిచింది. ఇక మొదటి రౌండ్ ఎలిమినేషన్లలో బైను పొందింది. ఆ తర్వాత, క్వార్టర్ ఫైనల్స్‌లో తమ ప్రచారాన్ని ప్రారంభించిన ఈ బృందం 235-226 విజయంతో ఎల్ సాల్వడార్‌పై ఆధిపత్యం చెలాయించారు. కాగా భారత పురుషుల కాంపౌండ్ జట్టు వరుసగా రెండోసారి ప్రపంచ కప్ పతకాన్ని కోల్పోయింది, క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ చేతిలో 233-234 స్కోరు చేసి ఒక్క పాయింట్ తేడాతో ఓడిపోయింది.

## వింబుల్డన్‌లో స్వియాటెక్ విజయం

**న్యూఢిల్లీ:** వింబుల్డన్-2025లో ఇగా స్వియాటెక్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. ప్రపంచ 8వ సీడ్ క్రీడాకారిణి లియుడ్మిలా సామ్సోనోవాను 6-2, 7-5 తేడాతో ఓడించి తన కెరీర్‌లో తొలిసారిగా వింబుల్డన్ సెమీఫైనల్లో తన స్థానాన్ని బుక్ చేసుకుంది. ఐదుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన సామ్సోనోవాపై కమాండింగ్ ప్రదర్శనను ప్రదర్శించింది. ఆమె తొలిసారి మేజర్ క్వార్టర్ ఫైనలిస్ట్ అయిన సామ్సోనోవాపై ఆడింది. 19వ సీడ్ రష్యన్ క్రీడాకారిణిపై వరుసగా ఐదవ విజయాన్ని నమోదు చేయడానికి





స్వియాటెక్ 1 గంటా 49 నిమిషాలు పట్టింది. డబ్ల్యూటీఏ ప్రకారం ఆమె అజేయమైన హెడ్ టు హెడ్ రికార్డును 50కి పెంచుకుంది. ప్రపంచ నంబర్ 1గా మొత్తం 125 వారాలు గడిపిన స్వియాటెక్, ఇప్పుడు నాలుగు గ్రాండ్ స్లామ్‌లలోనూ సెమీఫైనల్‌కు చేరుకున్న నాల్గవ క్రియాశీల క్రీడాకారిణిగా నిలిచింది. అరినా సబలెంకా, విక్టోరియా అజరెంకా, కరోలినా ప్లిస్కోవా తర్వాతి స్థానంలో నిలిచింది. అలాగే 23 ఏళ్ల పోల్ ఈ సంవత్సరం 8-1 తేడాతో ఫైనల్ చేరుకుంది. ఈ సంవత్సరం, ఆమె రెండు వారాల క్రితం బాడ్ హోంబర్గ్‌లో జరిగిన తన మొట్టమొదటి గ్రాస్‌కోర్ట్ ఫైనల్‌కు చేరుకుంది. జెస్సికా పెగులాతో రన్నరప్‌గా నిలిచింది. తొలి గేమ్‌లో బ్రేక్ పాయింట్‌ను సేవ్ చేసుకుని, మొదటి సెట్‌ను ఆధిపత్యం చేయడంతో పాటు స్వియాటెక్ బలంగా ప్రారంభమైంది. ఆమె తన ఫస్ట్‌సర్వ్ పాయింట్లన్నింటినీ గెలుచుకుంది. రెండుసార్లు సామ్సోనోవాను బ్రేక్ చేసి 6-2తో కైవసం చేసుకుంది. రెండవ సెట్‌లో, స్వియాటెక్ 6-2, 4-2, 40-0తో ఆధిక్యంలో ఉంది, కానీ సామ్సోనోవా ఆలస్యంగా పునరాగమనం చేసి 5-5తో సమం చేసింది. కానీ స్వియాటెక్ తిరిగి 5-5తో సర్వ్ చేస్తూ, ఆమె 0-30తో వెనుకబడినప్పటి నుండి దృఢంగా నిలిచింది, తర్వాత తదుపరి గేమ్‌లో సామ్సోనోవాను ఓడించి విజయాన్ని సాధించింది. ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా జర్మనీకి చెందిన లారా సీజ్‌మండ్ నుండి బలమైన సవాలును ఎదుర్కొని మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో చోటు దక్కించుకుంది. మరో మ్యాచ్‌లో, క్వార్టర్ ఫైనల్ పోరులో అనస్తాసియా పావ్లియుచెంకోవాను 6-1, 7-6(9) తేడాతో ఓడించి చివరినాలుగు దశలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.

# సెకండాఫ్‌లో ఐపిఒల సందడి..

## వాణిజ్యం

## టాటా కన్సల్టెన్సీ నికర లాభం రూ.12,760కోట్లు

**ముంబై, జులై 10:** ఐటీ దిగ్గజం టిసిఎస్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం ఫలితాలను గురువారం ప్రకటించింది. ఏకీకృత నికర లాభంలో 6 శాతం పెరిగి కంపెనీ నికర లాభం 12,760 కోట్లుగా నమోదైంది. గతేడాదితో పోలిస్తే, ఏకీకృత నికర లాభం 4.4 శాతం పెరిగింది. కార్యకలాపాల నుండి ఏకీకృత ఆదాయం వార్షిక ప్రాతిపదికన (సంవత్సరానికి) 1.3 శాతం స్వల్పంగా పెరిగి 63,437 కోట్లకు చేరింది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, 64,479 కోట్ల నుండి 1.6 శాతం తగ్గింది. మార్కెట్ నిపుణులు రూ.64,342.93 కోట్లుగా అంచనా వేశారు. ఒక రూపాయి ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు 11 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. చెల్లింపుకు అర్హత కలిగిన వాటాదారులను నిర్ణయించడానికి కంపెనీ జూలై 16, 2025ని రికార్డు తేదీగా నిర్ణయించింది. విభాగాల వారీగా, ఇంధనం, వనరులు మరియు యుటిలిటీలు




స్థిరమైన కరెన్సీలో 2.8 శాతంతో సంవత్సరానికి అత్యధిక వృద్ధిని నమోదు చేశాయి, తరువాత సాంకేతికత మరియు సేవలు 1.8 శాతం వృద్ధిని నమోదు చేశాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగం 1.0 శాతం స్వల్ప పెరుగుదలతో స్థిరంగా ఉంది. దీనికి విరుద్ధంగా, లైఫ్ సైన్సెస్ మరియు హెల్త్‌కేర్ మరియు కమ్యూనికేషన్ మరియు మీడియా రెండూ ఒక్కొక్కటి 9.6 శాతం పదునైన క్షీణతను చవిచూశాయి.

**ముంబై, జులై 10:** ప్రైమరీ మార్కెట్‌లో ఈ యేడాది ఇప్పటి వరకు ఐపిఒల సందడి పెద్దగా లేదనే చెప్పాలి. మార్కెట్ ఒడుదుడుకుల కారణంగా ఈ కేలండర్ ఇయర్‌లో తొలి అర్ధ భాగంలో పరిమిత సంఖ్యలోనే కంపెనీలు పబ్లిక్‌ఇష్యూకు వచ్చాయి. అందులోనూ హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుకు చెందిన హెచ్‌డిబి ఫైనాన్షియల్ రూ.12,599కోట్ల ఐపిఒ మినహా చెప్పుకోదగ్గవి ఏవీ మార్కెట్లోకి రాలేదు. ఈ యేడాది ద్వితీయార్థంలో మాత్రం పెద్ద పెద్ద కంపెనీలు ఎంట్రీ ఇవ్వనున్నాయి. మొత్తంగా 50కిపైగా కంపెనీలు సుమారు రూ.1.50 లక్షల కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనున్నాయని జెఫ్రీస్ ఫైనాన్షియల్ గ్రూప్ అంచనా వేస్తోంది. సెకండాఫ్‌లో రానున్న ఐపిఒల జాబితాలో టాటా కేపిటల్ లిమిటెడ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా, మీషో, గ్రో ఇన్వెస్ట్‌మెంట్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఈ యేడాది తొలి అర్ధభాగంలో కేవలం




24 ఐపిఒలు మాత్రమే ఐపిఒకు వచ్చాయి. అంతకు ముందు యేడాది ఇదే సమయంలో 91 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు రావడం విశేషం. విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, ఆర్‌బిఐ వడ్డీరేట్ల తగ్గింపు వంటివి మార్కెట్‌లో కొత్త ఉత్సాహానికి కారణమని జెఫ్రీస్ పేర్కొంది. టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కేపిటల్ ఈ యేడాది చివరికి ఐపిఒకు రావొచ్చు. మార్కెట్ నుంచి దాదాపు రూ.17,200 కోట్లు సమీకరించనుందని అంచనా. దక్షిణ కొరియాకు చెందిన ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా కూడా రూ.15వేల కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. ప్రమోటర్లు తమ వాటాలను విక్రయించనున్నారు. కళ్లజోళ్ల తయారీ సంస్థ లెన్స్‌కార్ట్ కూడా సుమారు రూ.8,600 కోట్లు మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఇవికాకుండా హీరో ఫిన్‌కార్ప్ రూ.3,408 కోట్లు, జెఎస్‌డబ్ల్యూ సిమెంట్ రూ.4వేల కోట్లు, ఎన్ఎస్‌డిఎల్ రూ.3,421 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వచ్చేందుకు సన్నద్ధమవుతున్నాయి.

## మరోసారి ఎల్‌ఐసిలో వాటాల విక్రయం




**న్యూఢిల్లీ, జులై 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాటాను విక్రయించనుంది. పెట్టుబడుల ఉపసంహరణ విభాగం దీనిపై పనిచేస్తోందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఎల్‌ఐసిలో కేంద్రానికి ప్రస్తుతం 96.5శాతం వాటా ఉంది. 2022 మే నెలలో ఐపిఒలో భాగంగా 3.5శాతం వాటాను కేంద్రం విక్రయించింది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.902-949గా పేర్కొంది. తద్వారా రూ.21వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ఈ నేపథ్యంలో ఎల్‌ఐసిలో ఆఫర్ ఫర్ సేల్ రూపంలో తదుపరి వాటా విక్రయానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కూడా పేర్కొన్నాయి. ప్రస్తుతానికి ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని తెలిసింది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటా విక్రయ ప్రక్రియను పెట్టుబడుల ఉపసంహరణ విభాగం పూర్తి చేయనుంది. 2027 మార్చి 16 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10శాతం ఉండాలన్న నిబంధనను చేరుకోవడంలో భాగంగా మరో 6.5శాతం వాటాను కేంద్రం విక్రయించాల్సి ఉంటుంది. అయితే ఎంత మేర వాటా విక్రయిస్తారు? ఎంత ధరకు విక్రయిస్తారు? ఎప్పుడు విక్రయిస్తారు? అనేవివరాలు కూడా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఎల్‌ఐసి మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లుగా ఉంది.


## వందేళ్లయినా ఎఐ ఈ పని చేయలేదు: బిల్‌గేట్స్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 10:** కృత్రిమ మేధతో ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతూనే ఉంది. అయితే వాటివల్ల కొత్త ఉపాధి అవకాశాలు లేకపోలేదనేది నిపుణుల మాట. ఈ అంశంపై తాజాగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే 100 యేళ్లయినా ప్రోగ్రామర్లను ఎఐ భర్తీ చేయలేదని అన్నారు. ఇక కోడింగ్‌కు కూడా మానవ మేధ అవసరమని అభిప్రాయపడ్డారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రోగ్రామింగ్ రంగంలో ఎఐ మనకు అసిస్టెంట్‌గా వ్యవహరిస్తుంది. డీబగ్గింగ్ లాంటి బోరింగ్ అంశాల్లో సాయం చేస్తుంది. అంతేగానీ, పూర్తిగా ప్రత్యామ్నాయంగా మారదు. ప్రోగ్రామింగ్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది ఏంటంటే, క్లిష్టమైన సమస్యను సృజనాత్మకంగా పరిష్కరించడం. దాన్ని మెషిన్స్ చేయలేవు. ప్రోగ్రామింగ్‌కు జడ్జిమెంట్, ఊహాత్మక ఆలోచనా ధోరణి, పరిస్థితులకు అనుకూలంగా సర్దుబాటు అవసరం. ఈ లక్షణాలు ఎఐలో లోపించాయి అని బిల్‌గేట్స్ అన్నారు. ఇక కోడింగ్ రాయడమంటే కేవలం టైపింగ్ చేయడం కాదు. చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. మానవ మేధకు ఉండే సృజనాత్మకతకు ఏ అల్గారిథమ్ సరిపోదు అని అభిప్రాయపడ్డారు. గతంలోనూ బిల్‌గేట్స్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు. సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, సృజనాత్మకత, పరిస్థితులకు తగ్గట్టుఆ సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే లక్షణాన్ని ఎఐ ఇంకా సొంతం చేసుకోలేకపోవడమే ఇందుకు కారణమని నాడు చెప్పారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలను ఎఐ భర్తీ చేసే అవకాశం ఉందని ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనా వేసింది. అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాల సృష్టి జరగొచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది. దీనిపైనా గేట్స్ స్పందిస్తూ, ఎఐ వల్ల పొంచి ఉన్న ముప్పు గురించి తానూ ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు.



## నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, జులై 10:** దేశీయ స్టాక్‌మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. భారత్-అమెరికా ట్రేడ్ డీల్‌పై సందిగ్ధత, మొదటి త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించారు. భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో సూచీలు వరుసగా రెండోరోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయం 83,658.20 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ ఇంట్రాడేలో 83,134.97 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి 345.80 పాయింట్లు నష్టపోయి 83,190.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 120.85 పాయింట్లు క్షీణించి 25,355.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.67గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, బిఇఎల్, టెక్ మహీంద్రా షేర్లు అమ్మకాలతో నష్టాల్లో ముగిసాయి.



మారుతి సుజుకీ, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ట్రెంట్ షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 69.44 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,331 డాలర్ల వద్ద కొనసాగింది.

## 'మెటా'లో పనిచేయడం.. కేన్సర్ కంటే ప్రమాదం..

**వాషింగ్టన్, జులై 10:** ప్రముఖ టెక్ కంపెనీ మెటా సూపర్ ఇంటలిజెన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు ముమ్మరంగా ముందుకు సాగుతున్న తరుణంలో కంపెనీ మాజీ ఉద్యోగి చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారుతున్నాయి. కంపెనీలో ఉద్యోగం మానేసి బయటకు వస్తున్న సమయంలో అంతర్గతంగా ఆ ఉద్యోగి ఇ-మెయిల్ పంపించాడు. దీనిలో కంపెనీ కృత్రిమమేధ విభాగం గురించి తీవ్రమైన ఆందోళనలు లేవనెత్తారు. ది ఇన్ఫర్మేషన్‌లో టిజ్మెన్ బ్లాంకెవర్ట్ రాసిన కథనంలో మెటాలోని సంస్కృతిని సంస్థ అంతటా వ్యాపిస్తున్న 'మెటాస్టాటిక్ కేన్సర్'తో పోల్చాడు. మెటా ఎల్‌ఎల్‌ఎంఎ మోడళ్లపై పనిచేసే బృందంళక్ష బ్లాంకెవర్ట్ కూడా కొంత కాలం పనిచేశాడు. ఉద్యోగం నుంచి నిష్క్రమించే ముందు అతడు మెటా నాయకత్వాన్ని, అక్కడి పని విధానాన్ని విమర్శిస్తూ ఒక సుదీర్ఘ లేఖ రాశాడు. 'మెటాలో పని చేస్తున్నన్ని




రోజులు చాలా మంది ఉద్యోగులు ఎంతో నష్టపోయారు. అక్కడ భయంతో కూడిన సంస్కృతి ఉంది. తరచుగా పనితీరు సమీక్షలు, తొలగింపులు ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని, సృజనాత్మకతను దెబ్బతీశాయి. ప్రస్తుతం 2వేల మందికి పైగా బలంగా ఉన్న ఎఐ విభాగానికి దిశా నిర్దేశం కొరవడింది. చాలా మందికి మెటాలో పని చేయడం ఇష్టం లేదు. తమ మిషన్ ఏమిటో కూడా వారికి తెలియదు. పదే పదే అంతర్గత విభేదాలు, అస్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిస్తారు. ఇది జట్టు నూతన ఆవిష్కరణల సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. దీంతో పనిచేయక పోవడం మాత్రమే కాదు, మెటాస్టాటిక్ కేన్సర్‌లా ఇది సంస్థను ప్రభావితం చేస్తుంది' అని ఆయన అన్నారు. ఓపెన్ ఎఐ, గూగుల్ డీప్‌మైండ్ వంటి ప్రత్యర్థులను ఎదుర్కొనేందుకు మెటా తన ఎఐ కార్యకలాపాలను దూకుడుగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఆయన విమర్శలు గుప్పించారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) నిర్మాణంపై దృష్టిసారించే సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ అనే కొత్త విభాగాన్ని కంపెనీ ఇటీవల సృష్టించింది. మెటా పరిశ్రమ అంతటా అగ్రశ్రేణి ప్రతిభావంతులను నియమించుకుంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14